ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 24 నవంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 239 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## వయనాడ్‌లో ప్రియాంకకు పట్టం

అన్న రాహుల్ గాంధీ రికార్డును దాటి 4.1 లక్షల ఓట్ల మెజారిటీతో విజయం




# ప్రజాపాలన' విజయోత్సవాలు అదరాలి

### సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్(అక్షరం న్యూస్)**
ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా డిసెంబర్ 1 నుంచి 9వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం వెల్లివిరిసేలా ప్రజా పాలన విజయోత్సవాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. విజయోత్సవ వేడుకలను అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. తొలి ఏడాదిలో ప్రభుత్వం సాధించిన విజయాలతో పాటు భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాల ప్రణాళికను ప్రజలకు వివరించాలని సూచించారు.ప్రజా పాలన %-% విజయోత్సవాల నిర్వహణ, ఏర్పాట్లపై ముఖ్యమంత్రి సచివాలయంలో మంత్రులు, ఉన్నతాధికారుల సమావేశంలో సమీక్షించారు. ఈ నెల 30వ తేదీన మహబూబ్?నగర్‌లో రైతులకు అవగాహన కల్పించే రీతిలో రైతు సదస్సుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.
డిసెంబరు 1వ తేదీ నుంచి శాఖల వారీగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఈ వారంలో జరిగేలా ప్రణాళిక రూపొందించాలన్నారు.
డిసెంబర్ 4న పెద్దపల్లి జిల్లాలో



## అక్కడ ఫార్మా సిటీ కాదు.. ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తాం




**హైదరాబాద్(అక్షరం న్యూస్)**
కొడంగల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేయబోయేది ఫార్మా సిటీ కాదని, ఇండస్ట్రియల్ కారిడార్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని యువత, మహిళలకు ఉపాధి కల్పించడమే పారిశ్రామిక కారిడార్ ప్రధాన లక్ష్యమన్నారు. పారిశ్రామిక కారిడార్‌లో కాలుష్య రహిత పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలను పెంచుతామన్నారు.కాగా, కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల ఘటనపై సిపిఐ, సిపిఎం, ఎంసిపిఐ(యు), ఆర్ఎస్‌పి, సిపిఐ (ఎంఎల్-లిబరేషన్) తదితర పార్టీల నాయకుల బృందం

# చిన్న కాళేశ్వరానికి రూ.571 కోట్లు కేటాయింపు

**హైదరాబాద్(అక్షరం న్యూస్)**
మంథని శాసనసభ నియోగవర్గం పరిధిలోని 63 గ్రామాలను సస్యశ్యామలం చేయగల చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో మిగిలిపోయిన పనులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 2007లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు పనులు ఇప్పటిదాకా 75శాతం పూర్తయ్యాయి.
ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ఎత్తిపోతల పథకాన్ని తక్షణం పూర్తి చేయాలసిన ప్రాజెక్టుల జాబితాలో చేర్చింది. శనివారం నాడు ఎర్రమంజిల్ జలసౌధలో నీటి పారుదల, పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబుల సమక్షంలో ఉన్నతాధికారులతో సమీక్ష జరిగింది.

చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర్) ఎత్తిపోతల పథకం పనులకు రూ.571.57 కోట్ల పరిపాలన అనుమతి లభించినట్టు సమీక్ష అనంతరం మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. మొత్తం 45 వేల ఎకరాలకు సాగునీరు, అర టీఎంసీ నీటిని మంచి నీటి సరఫరా కోసం వినియోగించనున్నట్టు ఆయన తెలిపారు.



# ఆస్పత్రుల్లో ఫైర్ సేఫ్టీపై నివేదిక ఇవ్వాలి

### ఆస్పత్రుల తనిఖీల కోసం పది బృందాలు మంత్రి దామోదర ఆదేశాలు

**హైదరాబాద్(అక్షరం న్యూస్)**
తెలంగాణలో ఆసుపత్రుల్లో తనిఖీల కోసం పది బృందాలను ఏర్పాటు చేయాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు. శనివారం ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్స్‌లో ఫైర్ సేఫ్టీ మెజర్స్ పై మంత్రి దామోదర ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇటీవల ఉత్తర ప్రదేశ్‌లోని ఓ దవాఖానలో ఫైర్ యాక్సిడెంట్ జరిగి పిల్లలు చనిపోయిన ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.
రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్స్ ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ దవాఖాన్లలో ఫైర్ సేఫ్టీపై తనిఖీలు చేసి, నివేదిక తయారు చేయాలని సూచించారు. ఆసుపత్రుల్లో తనిఖీల కోసం వెంటనే పది బృందాలను ఏర్పాటు చేయాలని, ఈ బృందాలు తొలుత గాంధీ, ఉస్మానియా, నీలోఫర్, ఎంజీఎం వంటి పెద్ద హాస్పిటళ్లలో తనిఖీలు చేసి నివేదిక ఇవ్వాలన్నారు.



## హైదరాబాద్ సిటీ తాగునీటికి 20 టీఎంసీల గోదావరి జలాలు

### సీఎం రేవంత్ రెడ్డి జలమండలి, ఇరిగేషన్ ఉన్నతాధికారులతో సమీక్ష



**హైదరాబాద్(అక్షరం న్యూస్)**
హైదరాబాద్ నగరానికి 20 టీఎంసీల గోదావరి జలాలు అవసరమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇందుకు సంబంధించి సమగ్ర నివేదిక తయారు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. శనివారం జూబ్లీహిల్స్ నివాసంలో జలమండలి, ఇరిగేషన్ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. సమీక్షలో మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ సెక్రటరీ ప్రశాంత్ జె. పాటిల్ తదితరులు పాల్గొన్నారు.
వచ్చే నెల ఒకటో లోగా టెండర్లు
సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కొండపోచమ్మ ,

## త్వరలో రైతుల ఖాతాలో రుణమాఫీ నిధులు

### .. మంత్రి శ్రీధర్ బాబు

పెద్దపల్లి, అక్షరం న్యూస్ :
ప్రభుత్వం రైతులకు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, సన్నాలకు బోనస్ ఎంత పడిందో ప్రజలకు తెలియజేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలుపై ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, పెద్దపల్లి



## దేవేంద్రుడికే సింహాసనం!


### కూటమిలో బీజేపీకి భారీ మెజారిటీ.. డిప్యూటీలుగా శిందే, అజిత్ పవార్?

న్యూఢిల్లీ, నవంబరు 23:
దేశంలో అత్యంత కీలక రాష్ట్రమైన మహారాష్ట్రలో ఎన్నికల కీలక ఘట్టం ముగిసింది. ఇక తేలాల్సింది ముఖ్యమంత్రి ఎవరు? అనేదే..! అయితే, మహాయుతిలోని పార్టీలలో సీఎం పదవి పంచాయితీ తలెత్తకుండా.. ప్రజలు స్పష్టమైన తీర్పు చెప్పారు. బీజేపీ, శివసేన (శిందే),



## ఈ-సమన్లు.. ఈ-వారెంట్లు!

నేర న్యాయ ప్రక్రియలో 'ఎన్‌స్టెప' ఆన్‌లైన్ వ్యవస్థ
తెలంగాణలో ప్రారంభించిన సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ గవాయ్
నిందితులు/కోర్టు కానిస్టేబుళ్లకు నేరుగా సమన్లు
నేర న్యాయ ప్రక్రియ సులభతరం, పారదర్శకమని వ్యాఖ్య



# ప్రజాపాలన' విజయోత్సవాలు అదరాలి

నిరుద్యోగ యువతతో విజయోత్సవ సభ నిర్వహించాలని%ా% ఆ వేదికపై గ్రూప్ 4తో పాటు వివిధ రిక్రూట్మెంట్ల ద్వారా ఎంపికైన 9వేల మందికి నియామక పత్రాలు అందించాలన్నారు.

ఇక డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొనేలా ప్రజా పాలన విజయోత్సవ ఉత్సవాలు నిర్వహించాలని రేవంత్ అన్నారు. ఈ మూడు రోజుల్లో హైదరాబాద్‌లోని సచివాలయం, ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్డు పరిసరాల్లో తెలంగాణ వైభవాన్ని చాటిచెప్పేలా ఉత్సవాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మూడు రోజుల పాటు తెలంగాణ సంస్కృతి, కళారూపాలతో పాటు మ్యూజికల్ షోలు, ఎయిర్ షో, కన్నుల పండువగా డ్రోన్ షోలు నిర్వహించాలన్నారు.

రాష్ట్రమంతటా అన్ని పాఠశాలలు, హాస్టళ్లు, కాలేజీల్లోనూ ప్రజా పాలన విజయోత్సవ వేడుకలు జరిగేలా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఉత్సవ వాతావరణం ఉట్టిపడాలని చెప్పారు. డిసెంబర్ 9వ తేదీన సెక్రెటేరియట్ ముఖద్వారం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఆ రోజు సాయంత్రం జరిగే ఈ వేడుకలకు తెలంగాణ ఉద్యమకారులను, మేధావులను, విద్యావంతులను, వివిధ రంగాల్లో ప్రతిభ సాధించిన వారందరినీ ఆహ్వానించాలని ముఖ్యమంత్రి సూచించారు.

# దేవేంద్రుడికే సింహాసనం!

## కూటమిలో బీజేపీకి భారీ మెజారిటీ.. డిప్యూటీలుగా శిందే, అజిత్ పవార్?

న్యూఢిల్లీ, నవంబరు 23:

దేశంలో అత్యంత కీలక రాష్ట్రమైన మహారాష్ట్రలో ఎన్నికల కీలక ఘట్టం ముగిసింది. ఇక తేలాల్సింది ముఖ్యమంత్రి ఎవరు? అనేదే..! అయితే, మహాయుతిలోని పార్టీలలో సీఎం పదవి పంచాయితీ తలెత్తకుండా.. ప్రజలు స్పష్టమైన తీర్పు చెప్పారు. బీజేపీ, శివసేన (శిందే), ఎన్సీపీ (అజిత్ పవార్)తో కూడిన ఈ కూటమిలో బీజేపీ అత్యధిక సంఖ్యలో 133 సీట్లు గెలిచింది. 288 స్థానాలున్న అసెంబ్లీలో సాధారణ మెజారిటీకి ఇది 12 సీట్లే తక్కువ. శివసేన 57, ఎన్సీపీ 40 సీట్లు సాధించాయి. బీజేపీ 80 శాతంపైగా స్ట్రయిక్ రేట్‌తో అత్యధిక స్థానాలు సాధించడంతో సీఎం ఏ పార్టీ నుంచో తేలిపోయింది. ప్రస్తుత డిప్యూటీ సీఎం, 2014–19 మధ్యన సీఎంగా పని చేసిన దేవేంద్ర ఫడణవీస్ పేరు గట్టిగా వినిపిస్తోంది. సీఎం ఏక్‌నాథ్ శిందే మరోసారి ఆశలు పెట్టుకున్నప్పటికీ నెరవేరే అవకాశం కనిపించడం లేదు. పార్టీకి వీర విధేయుడు, ఎన్నికల్లోనూ విజయపథాన నడిపించడంతో ఫడణవీస్ వైపే బీజేపీ అధిష్ఠానం మొగ్గుచూపుతున్నట్లు పేర్కొంటున్నారు. ఇక కేంద్ర హోం మంత్రి, బీజేపీ కీలక నాయకుడు అమిత్ షా ఎన్నికల ఫలితాలు వెల్లడవుతున్న సమయంలోనే దేవేంద్రకు ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. దీంతో ఫడణవీసనే సీఎం చేస్తారనే ఊహాగానాలకు బలం చేకూరుతోంది. షా.. శిందేకు సైతం ఫోన్ చేసి అభినందించారు. కాగా, సోమవారం బీజేపీ శాసనసభా పక్ష సమావేశం జరగనుంది. అదే రోజు మహాయుతి కూటమి సమావేశం నిర్వహించనున్నారు. ఈ నెల 26న కొత్త సీఎం ప్రమాణం చేయనున్నట్లు తెలుస్తోంది. శిందే శివసేనకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు తమ నాయకుడి ప్రజాదరణతోనే కూటమికి ఇంతటి విజయం దక్కిందని, ఆయనకే సీఎం పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాయి. శివసేన నాయకుడు నరేష్ మాస్కే మాట్లాడుతూ.. మహాయుతిపై ప్రజలు విశ్వాసం ఉంచారని, శిందేను బాల్ థాక్రే అసలైన వారసుడిగా తేల్చారని ప్రకటించారు. మరోవైపు, ఏడాదిన్నర కిందట నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ)ని చీల్చి, శిందే సారథ్యంలోని ప్రభుత్వంలో చేరిన అజిత్ పవార్ మరోసారి డిప్యూటీ సీఎం పదవితోనే సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి కనిస్తోంది. 'ఎప్పుడూ ఉప ముఖ్యమంత్రిగానే ఉండిపోవాలా?' అంటూ గతంలో నిట్టూర్చిన అజిత్.. ఈ ఎన్నికల్లో 40 సీట్లు సాధించారు. బీజేపీ గణనీయ స్థానాలు నెగ్గడంతో ఆయనకు మారు మాట్లాడే అవకాశం లేకుండా పోయింది.నాడు శివసేన పరిస్థితే నేడు శిందే సేనకు

ఐదేళ్ల కిందట జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి శివసేనకు ఎదురైన పరిస్థితే నేడు శిందే సారథ్యంలోని శివసేనకు ఎదురవడం గమనార్హం. 2019లో బీజేపీ 105, ఉమ్మడి శివసేన 56 సీట్లు నెగ్గాయి. వంతులవారీగా సీఎం పదవి చేపట్టడంపై బీజేపీ విముఖత వ్యక్తం చేయడంతో ఉద్ధవ్ థాక్రే కాంగ్రెసతో జట్టు కట్టారు. ఈ ప్రభుత్వాన్ని కూల్చిన శిందే.. బీజేపీతో కలిసి సర్కారు ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. తర్వాత ఎన్సీపీని చీల్చిన అజిత్ పవార్ కూడా వచ్చి చేరారు.

విద్యార్థి దశలోనే ఆర్ఎసఎసలోకి..

విద్యార్థి దశలోనే ఆర్ఎసఎసలోకి.. 27 ఏళ్లకే నాగపూర్ వంటి పెద్ద నగరానికి మేయర్.. 44 ఏళ్ల వయసుకే సీఎం.. ఇదీ ఫడణవీస్ ప్రస్థానం. ప్రస్తుతం 54 ఏళ్లున్న ఆయన.. మహారాష్ట్రకు మూడోసారి సీఎం కాబోతున్నారు. 1970లో పుట్టిన ఫడణవీస్.. 1997లో నాగపూర్ మేయర్‌గా పనిచేశారు. 1999 నుంచి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. 2014లో బీజేపీ తరపున తొలిసారి మహారాష్ట్ర సీఎంగా బాధ్యతలు నిర్వర్తించారు. 2019లో సీఎం పదవిని రెండోసారి చేపట్టినప్పటికీ మెజారిటీ లేకపోవడంతో ఐదు రోజుల్లోనే దిగిపోయారు.

కూటమి నిర్ణయిస్తుంది: ఫడణవీస్

కాబోయే సీఎం ఎవరనేది మహాయుతి కూటమి నిర్ణయిస్తుందని, ఈ విషయంలో వివాదం ఏమీలేదని ఫడణవీస్ స్పష్టం చేశారు. ఒక్కటిగా ఉంటే భద్రంగా ఉంటాం' అనే తమ నినాదానికి మద్దతు లభించిందన్నారు. బీజేపీతో గతంలో విభేదించి వెళ్లిపోయిన ఉద్ధవ్ థాక్రే సారథ్యంలోని శివసేనను ఉద్దేశిస్తూ.. అసలైన శివసేన ఏదో ప్రజలు తేల్చారని అన్నారు.

## అక్కడ ఫార్మా సిటీ కాదు.. ఇండస్ట్రియల్

# కారిడార్ ఏర్పాటు చేస్తాం

సీఎం రేవంత్ కు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ%ా% కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి చేపట్టాల్సిన ప్రణాళికలను వివరించారు. కొడంగల్ లో ఏర్పాటు చేయబోయేది ఫార్మా సిటీ కాదని గుర్తు చేశారు. తన సొంత నియోజకవర్గ ప్రజలకు మేలు చేయడం తప్ప ఎవరికీ నష్టం కలిగించడం లేదన్నారు. కొడంగల్ ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధి తన బాధ్యత అని, నియోజకవర్గ ప్రజలకు మేలు చేయాలన్నదే తన సంకల్పమన్నారు. భూసేకరణ విషయంలో పరిహారం పెంచే అంశాన్ని పరిశీలిస్తామని చెప్పారు.

సిపిఐ శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు, సిపిఎం రాష్ట్ర నాయకులు తమ్మినేని వీరభద్రం, జూలకంటి రంగారెడ్డి తదితర నాయకులు సిఎంను కలిసిన వారిలో ఉన్నారు

# వయనాడ్‌లో ప్రియాంకకు పట్టం

న్యూఢిల్లీ, నవంబరు 23: అన్న రాహుల్ గాంధీని వరుసగా రెండుసార్లు గెలిపించిన వయనాడ్ ప్రజలు.. ఇప్పుడు ఉప ఎన్నికలో చెల్లెలు ప్రియాంకా గాంధీకి భారీ విజయం చేకూర్చారు. రాహుల్ రికార్డును దాటి 4.1 లక్షల ఓట్ల మెజారిటీతో ఆమెకు పట్టం కట్టారు. రెండు దశాబ్దాల క్రితం గాంధీ–నెహ్రూ కుటుంబం వారసురాలిగా రాజకీయాలకు పరిచయమైన ప్రియాంక.. ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయడం ఇదే తొలిసారి. తల్లి సోనియాగాంధీ రాజ్యసభ సభ్యురాలు. రాహుల్ వయనాడ్, రాయ్‌బరేలీ నుంచి గెలిచి.. వయనాడ్ స్థానానికి రాజీనామా చేశారు. అక్కడ నుంచి ప్రియాంక గెలుపుతో ఒకే కుటుంబం నుంచి ముగ్గురు ఎంపీలు ఎన్నికైనట్లు అయింది. ప్రేమాభిమానాలు కురిపించి.. తనకు విజయం అందించిన వయనాడ్ ప్రజలకు ప్రియాంక కృతజ్ఞతలు తెలిపారు. సరిగ్గా రెండు దశాబ్దాల క్రితం 2004లో ప్రియాంక తొలిసారి రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. 2019 జనవరిలో ఆమె ఉత్తరప్రదేశ్ తూర్పు విభాగానికి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఆ మరుసటి ఏడాది మొత్తం యూపీకి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. 2022లో ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ప్రచార బాధ్యతలను తీసుకుని.. రాష్ట్రమంతటా పర్యటించి ప్రజల దృష్టిని ఆకర్షించారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి చెందినా ప్రియాంక ప్రచారం మాత్రం మెప్పించింది. తర్వాత 2022 చివర్లో జరిగిన హిమాచల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె కీలక పాత్ర పోషించి.. గెలుపునందించారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు సోనియా ప్రత్యక్ష ఎన్నికల నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. దీంతో రాయ్‌బరేలీ నుంచి ప్రియాంక పోటీ చేస్తారని ప్రచారం జరిగింది. 'స్టార్ క్యాంపెయినర్'గా విస్తృత ప్రచారం చేసేందుకే అప్పట్లో ఆమె పోటీకి దూరంగా ఉండిపోయారు

## చిన్న కాళేశ్వరానికి

# రూ.571 కోట్లు కేటాయింపు

గోదావరి నుంచి అప్రోచ్ కెనాల్ ద్వారా నీటిని తరలించి కన్నెపల్లి వద్ద ఒకటో పంప్ హౌజ్ ద్వారా 4.2 టిఎంసీల నీరు దిగువన రెండో పంప్ హౌజ్ కు నీరు సరఫరా అవుతుంది. మొదటి పంపు హౌజ్ సెకనుకు 600 క్యూబిక్ ఫీట్ల నీటిని ఎత్తిపోస్తుంది. అక్కడి నుంచి మందిరం చెరువు, ఎర్ర చెరువుకు నీటి సరఫరా జరుగుంది.

మిగిలిన నీరు రెండో పంపు హౌజ్ కు చేరుతుంది. కాటారంలో ఏర్పాటు చేసే రెండో పంపు హౌజ్ ద్వారా గారెపల్లి, పోలారం, తాండ్ర, యెల్లాపూర్, కొత్తపల్లి, రుద్రారం, ధన్వాడ, ఆదివారం పేట, గుమ్మలపల్లి, వీరాపూర్, గూడూర్ చెరువులకు గోదావరి జలాలు చేరతాయి.

%ఈ పథకంలో భాగంగా ఎర్ర చెరువు సామర్థ్యాన్ని పెంచుతారు. వరదకు తెగిపోయిన రుద్రారం చెర్వు గండిని పూడ్చి బలోపేతం చేసే పనులు కూడా పూర్తి కావచ్చాయి. రానున్న రెండేళ్లలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసి చెరువుల ద్వారా సాగునీరు అందించాలని నీటి పారుదల శాఖ లక్ష్యంగా పెట్టుకుంది.

శ్రీరాంసాగర్ నీటితో 28 వేల ఎకరాల ఆయకట్టు

ప్రస్తుతం మంథని నియోజకవర్గంలో శ్రీరాంసాగర్ జలాలతో 28,800 ఎకరాలకు సాగునీరు అందుతోంది. డి–83 డిస్ట్రిబ్యూటరీ కెనాల్ ద్వారా గుండారం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లోకి గోదావరి జలాలు చేరుకుంటాయి. అక్కడి నుంచి 24 మైనర్ కాల్వల ద్వారా మొత్తం 28.800 ఎకరాలకు సాగునీరు అందేది.

కాలక్రమేణా మైనర్లలో పూడిక చేరడం లాంటి పలుకారణాల వల్ల నిర్దేశిత ఆయకట్టుకు నీరు అందడం లేదు. గుండారం చెరువు నుంచి మైనర్ల చివరి వరకు మరమ్మతులు జరిపి నీటి సామర్థ్యాన్ని పెంచాలని మంత్రి శ్రీధర్ బాబు శ్రీరాంసాగర్ ఇంజనీర్లను ఆదేశించారు.

# ఈ–సమన్లు.. ఈ–వారెంట్లు!

హైదరాబాద్(అక్షరం న్యూస్)

నేర న్యాయ వ్యవస్థలో 'నేషనల్ సర్వీస్ అండ్ ట్రాకింగ్ ఆఫ్ ఎలక్ట్రానిక్ ప్రాసెసెస్ (ఎన్‌స్టెప)' అమలుతో పారదర్శకత మరింత పెరుగుతుందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. ఎన్‌స్టెపతో నేర న్యాయ వ్యవస్థ మరింత సామర్థ్యం, పారదర్శకతతో పనిచేస్తుందని చెప్పారు. సివిల్ విభాగంలో ఎన్‌స్టెప అమలు చేసిన తొలి రాష్ట్రంగా నిలిచిన తెలంగాణ.. ఇప్పుడు క్రిమినల్ కేసుల విభాగంలో ఈ వ్యవస్థను అమలు చేసిన మూడో రాష్ట్రంగా నిలిచిందని తెలిపారు. శనివారం సికింద్రాబాద్‌లోని జ్యుడీషియల్ అకాడమీలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, డీజీపీ జితేందర్‌తో కలిసి జస్టిస్ గవాయ్ 'ఎన్‌స్టెప'ను ప్రారంభించారు. ఈ ఆన్‌లైన్ వ్యవస్థ ద్వారా నేర న్యాయ ప్రక్రియ మరింత సులభతరం అవుతుందన్నారు. ఎన్‌స్టెప ద్వారా నిందితులకు/కోర్టు కానిస్టేబుళ్లకు నేరుగా సమన్లు, వారెంట్లు అందుతాయని తెలిపారు. 'మనందరి ఉమ్మడి కృషితో తెలంగాణ హైకోర్టు ఆధ్వర్యంలో ఎన్‌స్టెపను ప్రారంభించుకుంటున్నాం.

%ూదీచీ% ఛానల్ ఫాలో అవ్వండి

దీనివల్ల జ్యుడీషియల్ ప్రక్రియలో మరింత సామర్థ్యం, పారదర్శకత పెరుగుతుంది. నేరన్యాయ వ్యవస్థలో విపరీతమైన ఆలస్యం వల్ల నిందితులు అనవసరంగా జైళ్లలో మగ్గాల్సి వస్తుంది. ఇది వారి ప్రాథమిక హక్కుల ఉల్లంఘన కిందకే వస్తుంది. పీఎంఎల్ఏ చట్టం కింద అయినా సరే నిందితులను సుదీర్ఘంగా ఎలాంటి విచారణ లేకుండా జైల్లో ఉంచడం చెల్లదని, ఆర్టికల్ 21 కింద పౌరులకు ఉన్న హక్కులే అత్యున్నతమని ఇటీవలే నేను తీర్పు ఇచ్చా. న్యాయం చేయడంలో ఆలస్యం చేస్తే అన్యాయం చేసినట్లేనని మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ చెప్పారు. స్వేచ్ఛాయుతమైన, పారదర్శకమైన విచారణతోపాటు తగిన సమయానికి న్యాయం చేయ డం కూడా ముఖ్యమే. ఎలక్ట్రానిక్ పద్ధతిలో మొబైల్ యాప్, కేంద్రీకృత సాఫ్ట్‌వేర్ ద్వారా పనిచేసే ఎన్‌స్టెప్ వల్ల రియల్ టైంలో సమన్లు అందజేయవచ్చు. న్యాయవ్యవస్థను టెక్నాలజీతో అనుసంధానం చేయడం, డిజిటల్ సొల్యూషన్స్, డిజిటలైజేషన్ చేయాలన్న సుప్రీంకోర్టు లక్ష్యాల్లో భాగంగా ఈ ఆన్‌లైన్ వ్యవస్థ రూపుదిద్దుకుంది' అని చెప్పారు.

తెలంగాణ హైకోర్టులో అత్యధిక మహిళా జడ్జిలు..

తెలంగాణ హైకోర్టులో అత్యధిక మహిళా జడ్జిల ప్రాతిని?ధ్యం ఉండడం అభినందనీయమని జస్టిస్ గవాయ్ అన్నారు. పార్లమెంట్, అసెంబ్లీ చట్టం చేయకముందే తెలంగాణ హైకోర్టు 33 శాతం మహిళా ప్రాతినిధ్యం అనే లక్ష్యాన్ని సాధించిందని పేర్కొన్నారు. సమావేశానికి హాజరైన జ్యుడీషియల్ అధికారుల్లోనూ అత్యధికంగా మహిళలే కనిపిస్తున్నారన్నారు. చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే మాట్లాడుతూ.. సివిల్ విభాగంలో ఎన్‌స్టెప ప్రారంభించిన తొలి రాష్ట్రంగా.. క్రిమినల్ విభాగంలో మూడో రాష్ట్రంగా నిలవడం గర్వకారణమని తెలిపారు.

ఇందిరమ్మ కమిటీల జీవో సబబే: హైకోర్టు

హైదరాబాద్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేయడంలో భాగంగా గ్రామపంచాయతీ, మునిసిపల్ వార్డు స్థాయిలో ఇందిరమ్మ కమిటీల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన జీవో 33 చట్టవిరుద్ధం కాదని హైకోర్టు పేర్కొంది. అక్టోబరు 11న ఆర్అండ్‌బీ శాఖ జారీ చేసిన ఇందిరమ్మ కమిటీల జీవోను కొట్టేయాలంటూ బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి, ఇతరులు దాఖలు చేసిన పిటిషన్లను జస్టిస్ భీమపాక నగేశ్ ధర్మాసనం కొట్టేసింది. సంక్షేమ పథకాలను అమలు చేయడమనేది ప్రభుత్వ విచక్షణ అని.. ప్రభుత్వం తీసుకునే విధాన నిర్ణయాల్లో జోక్యం చేసుకోలేమని పేర్కొంది. అయితే పథకం ఉద్దేశానికి భిన్నంగా అమలు చేస్తున్నట్లయితే పిటిషనర్లు మళ్లీ కోర్టుకు రావచ్చని తెలిపింది.

## హైదరాబాద్ సిటీ తాగునీటికి 20 టీఎంసీల

# గోదావరి జలాలు

మల్లన్న సాగర్ ప్రాజెక్టు ల నుంచి నీటి తరలింపు పైన సమగ్ర నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఏ ప్రాజెక్టు నుంచి నీటి తరలింపునకు ఎంత వ్యయం అవుతుంది, నీటి లభ్యత పైన పూర్తి అధ్యయనం చేయాలని సూచించారు. వచ్చే నెల ఒకటో తేదీ వరకు టెండర్లకు వెళ్లేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు.

## త్వరలో రైతుల ఖాతాలో

# రుణమాఫీ నిధులు

ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, అదనపు కలెక్టర్ వేణులతో కలిసి సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ%ా% పెద్దపల్లి రైతుల జిల్లా అని, ఇక్కడ పరిస్థితులు చాలా సున్నితంగా ఉంటాయన్నారు. ఇక్కడ ఎటువంటి ఇబ్బందులు రావద్దన్నారు. ధాన్యం కొనుగోలు అంశంలో ప్రభుత్వం చేస్తున్న పని క్షేత్రస్థాయిలో రైతులను కనెక్ట్ అయ్యేలా చూడాలన్నారు. సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటించడంతో రైతులకు అధికంగా లాభం చేకూరుతుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాల ద్వారా ప్రతి రైతు ఎంత లబ్ధి పొందుతున్నాడనే వివరాలతో గ్రామాల్లో బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. రైతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రాధాన్యతను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని, 2 లక్షల రుణమాఫీ, సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ పథకాలతో లబ్ధి పొందుతున్న రైతులతో వీడియోలు చేసి ప్రచారం చేయాలన్నారు.

రైస్ మిల్లర్లకు సంబంధం లేకుండా ట్రక్ షీట్ జనరేట్ అయ్యేవిధంగా చూడాలని, రైతులకు ఎక్కడా కోతలు విధించడానికి వీలు లేదని మంత్రి తెలిపారు. రైతులను ఎట్టి పరిస్థితుల్లో దోపిడీకి గురి చేయడానికి ఆస్కారం ఇవ్వవద్దని, స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు చేసిన ధాన్యంలో దాదాపు ఇప్పటివరకు 80శాతం మేరకు దాన్యం నగదు చెల్లించడాన్ని అభినందించారు. జిల్లాలో 51 వేల 827 రైతులకు 372 కోట్ల 59 లక్షల రూపాయలు రుణమాఫీ పూర్తి చేశామన్నారు. ఫ్యామిలీ గ్రూపింగ్, రేషన్ కార్డ్ వంటి సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కానీ రైతులకు కూడా త్వరలో రుణమాఫీ అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈవీ'లపై రాయితీలు ప్రజలకు తెలియాలి

## వాహన షోరూమ్‌ల వద్ద బోర్డులు పెట్టించండి: పొన్నం

హైదరాబాద్, నవంబరు 23 కాలుష్యాన్ని తగ్గించడంలో భాగంగా ఈవీ(ఎలక్ట్రిక్ వాహనాలు)ల రిజిస్ట్రేషన్‌లో ప్రభుత్వం రాయితీలు ఇస్తున్న విషయం ప్రజలకు చేరువవ్వాలని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించింది. ఈ రాయితీలపై వాహన షోరూమ్‌ల వద్ద ఆయా సంస్థలు బోర్డులు పెట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు రవాణా శాఖ అధికారులతో శనివారం సమీక్ష నిర్వహించిన ఆయన కీలక సూచనలు చేశారు. అలాగే, 'మహాలక్ష్మీ' పథకం అమలుతో ఆర్టీసీ లాభాల బాట పట్టిందని టీజీఆర్టీసీ అధికారులతో నిర్వహించిన మరో సమీక్షలో మంత్రి పేర్కొన్నారు.

# రాష్ట్ర డీజీపీ చేతుల మీదుగా రివార్డులను అందుకున్న జిల్లా అధికారులు

## గంజాయి అక్రమ రవాణా కేసుల్లో నేరస్తులకు శిక్ష పడేవిధంగా కృషి చేసిన అధికారులను ప్రశంసించిన రాష్ట్ర డీజిపి డా. జితేందర్

భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 23

భద్రాచలం పోలీస్ స్టేషన్ లో గంజాయి అక్రమ రవాణా కేసుల్లోని నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన సీఐ నాగరాజు రెడ్డి,ఎస్సై శ్రీకాంత్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ సుధీర్ లకు శనివారం రాష్ట్ర డీజిపి డా.జితేందర్ తమ కార్యాలయంలో రివార్డులను అందజేశారు. ఈ సందర్భంగా డిజిపి చేతుల మీదుగా అరువార్డులను అందుకున్న అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఒక ప్రకటనలో వెల్లడించారు. 2023 సంవత్సరంలో ప్రభుత్వం నిషేధిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడిన నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేవిధంగా కృషి చేసిన అప్పటి ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి, ఎస్సై శ్రీకాంత్ కోర్టు డ్యూటీ ఆఫీసర్ సుదీర్ లు శనివారం డీజీపీ కార్యాలయంలో రివార్డులను అందుకున్నారు. క్రైమ్ నెం.169/2023, భద్రాచలం పోలీస్ స్టేషన్ లో 480 కిలోల నిషేధిత గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడిన ఇద్దరు ముద్దాయిలకు పది సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు ఒక్కొక్కరికి లక్ష రూపాయల జరిమానా మరియు క్రైమ్ నెం.198/2023, భద్రాచలం పోలీస్ స్టేషన్ లో 484 కిలోల నిషేధిత గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడిన ఇద్దరు ముద్దాయిలకు 12 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, ఒక్కొక్కరికి లక్ష రూపాయలు జరిమానా పడేవిధంగా కోర్టు వారికి సాక్షాధారాలను సమర్పించి సమర్థవంతంగా పనిచేసినందుకు గాను వీరి ప్రతిభను గుర్తించి ఇట్టి రివార్డులను అందజేశారు. వీరి ముగ్గురితో పాటు నేరస్తులకు శిక్ష పడేవిధంగా కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ విజయకుమార్ ని కూడా జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.






# రైతు శ్రేయస్సే ప్రధాన ధ్యేయంగా సహకార సంఘాలు

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి





వరంగల్ జిల్లా /పరకాల నియోజకవర్గం /అక్షరం న్యూస్ :ప్రతీ రైతు కుటుంబం ఆనందంగా ఉండాలని, రైతు శ్రేయస్సే ప్రధాన ధ్యేయంగా సహకార సంఘాలు పనిచేయాలని పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి కోరాడు.పరకాల పరిధిలోని సంగెం, ఊకల్, కాపుల కనపర్తి రైతు సహకార సంఘాల పాలక వర్గాల సభ్యులతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి హన్మకొండ జిల్లా భీందేవరపల్లి మండలంలోని ముల్కనూరు గ్రామంలో ఉన్న ముల్కనూర్ సహకార గ్రామీణబ్యాంక్ ను సందర్శించి పరిశీలించాడు.అనంతరం ముల్కనూర్ సహకార గ్రామీణబ్యాంక్ సమావేశం మందిరంలో ముల్కనూరు సొసైటీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే ఏ ప్రవీణ్ రెడ్డి బ్యాంకు అభివృద్ధి చెందిన తీరును ప్రొజెక్టర్ ద్వారా వివరించాడు.ప్రతీ రైతు సహకార సంఘం పాలక మండలి సభ్యులు నిబద్ధతతో పని చేసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా పని చేసి రైతుల సంక్షేమానికి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని కోరాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ..రైతుల కోసం రైతులు ఏర్పాటు చేసుకున్న వ్యవస్థే రైతు సహకార వ్యవస్థ అని రైతు శ్రేయస్సు కోసం విశ్వనాథరెడ్డి గారు మల్కనూర్ సొసైటీ ఏర్పాటు చేశారని అన్నాడు.ముల్కనూర్ సొసైటీ1956 లో 379 మంది సభ్యులతో ఏర్పడ్డ సొసైటీ ఈ రోజు 7641మంది సభ్యులు సుమారు 18కోట్ల మూలధనంతో అభివృద్ధి చెందినదని అన్నాడు.వ్యవసాయం పట్ల నిబద్ధత, రైతుల అవసరాలకు అనుగుణంగా రుణాల మంజూరు.వ్యవసాయ పరికరాలు, విత్తనాలు, ఎరువుల సరఫరా చేయడం రైతుల పంటలను తగిన ధరలకు విక్రయించే అవకాశం కల్పించడం జరుగుతుందని అన్నడు.రైతుల మధ్య సహకార భావనను పెంచడం,సమర్థమైన నిర్వహణ విధానాలు రైతుల జీవితాల్లో ఆర్థిక స్థిరత్వాన్ని కల్పించడంపై దృష్టి. ముల్కనూర్ సొసైటీ విజయానికి కారణాలుగా కనిపిస్తున్నాయని అన్నాడు.సమిష్టిగా కష్టపడితే ఏదైనా సాధించవచ్చని చెప్పడానికి నిదర్శనం ముల్కనూర్ సహకార గ్రామీణ బ్యాంక్ అని వారి స్ఫూర్తితో ప్రతి రైతు సహకార సంఘం పనిచేసెలా ఆయా పాలకవర్గాలు కృషి చేయాలని అన్నాడు1956లో సహకార సంఘాలను నాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఏర్పాటు చేశారని గుర్తు చేశాడు.రైతులు పెట్టుబడి కోసం ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించి అప్పులపాలు కాకుండా రుణాలు అందించి, వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే సహకార సంఘాల ముఖ్య ఉద్దేశమని వివరించాడు.మల్కనూరు సహకార సంఘం స్ఫూర్తి రైతు సహకార సంఘాల స్ఫూర్తి కొనసాగించాలని కోరాడు.రాజకీయ ప్రక్రియకు దూరంగా, క్షేత్ర స్థాయిలో అందరినీ కలుపుకుపోయి కొన్ని కార్యక్రమాలను అమలుచేయాల్సిన బాధ్యత పాలకవర్గంపై ఉందని అన్నాడు.రైతు సహకార సంఘాలు ఆలోచనా ధోరణిని, కార్యక్షేత్రాన్ని మరింత క్రియాశీలంగా మార్చుకోవాల్సిన అవసరం ఉందని అన్నాడు.గ్రామ స్థాయిలో సహకార సంఘాలను రాజకీయ పార్టీలకు అతీతంగా తమ సభ్యుల ప్రాథమిక హక్కులపై పని చేసే స్వభావాన్ని తప్పకుండా పెంచుకోవాల్సిన అవసరం ఉందని అన్నాడు.సహకార సంఘాల సమష్టితత్వానికి, బలానికి ఉండే ప్రయోజనమేమిటి? రైతు సహకార సంఘాలు తమ సభ్యుల నిత్య జీవిత, వృత్తిపరమైన సమస్యలపై మాట్లాడనంత కాలం వారి సమస్యలు పరిష్కారం కావన్నాడు.రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు ఈ సహకార సంఘాల స్ఫూర్తిని కాపాడడానికి విచక్షణను ప్రదర్శించాలని అన్నాడు.సమిష్టిగా కష్టపడితే ఏదైనా సాధించవచ్చని చెప్పడానికి నిదర్శనం ముల్కనూర్ సహకార గ్రామీణ బ్యాంక్ అని వారి స్ఫూర్తితో ప్రతి రైతు సహకార సంఘం పనిచేయాలన్నాడు.సహకార సంఘాలు రైతు సంక్షేమానికి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని, రైతుల కోసం ఏర్పాటు చేసుకున్న వ్యవస్థ సహకార సంఘాలు అని దురదృష్టవశాత్తు రైతుల రక్షణకు కృషి చేయాల్సిన రైతు సహకార సంఘాలు రైతు భక్షకులుగా మారాయని అన్నాడు. సొసైటీ లు రాజకీయాలకు నిలయంగా మారి వాటిని నిర్వీర్యం చేస్తున్నారని రాబోయే రోజుల్లో రాజకీయాలకతీతంగా పాలక వర్గం ఏర్పాటు చేయాలనే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆలోచనలో ఉందని అన్నాడు.అనంతరం ముల్కనూరు సొసైటీ నిర్వహణలో ఉన్న కాటన్ గోదాం, జిన్నింగ్ మిల్, ముల్కనూర్ డైరీ నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రెడిమిక్స్ ప్లాంట్లను తొలగించాలని స్థానికుల నిరసన

### – నిరసనకు మద్దతకు తెలిపిన కార్తీక్‌రెడ్డి, తోకల శ్రీనివాస్‌రెడ్డి






రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 23 /అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మణికొండ, నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మై హోమ్ అవతార్, హాల్‌మార్క్ విసినియా అపార్ట్మెంట్ లలో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని యువ నాయకుడు కార్తీక్ రెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. ఈ మేరకు ఎన్ని ఫిర్యాదులు చేసినా పట్టించుకున్న పాపన పోలేదని మండిపడ్డారు. ఈ మేరకు శనివారం స్థానికులు నిర్వహించిన నిరసన కార్యక్రమానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత మూడు సంవత్సరాలుగా ఆర్ఎంసీ ప్లాంట్ కారణంగా విపరీతమైన దుమ్ము, శబ్ద కాలుష్యం సమస్యలతో అష్ట కష్టాలు పడుతున్నారన్నారు. పొల్యూషన్ బోర్డు అధికారులకు అనేక సార్లు వ్రాత పూర్వక ఫిర్యాదులు ఇచ్చారని, ప్లాంట్‌కు సంబంధించిన లారీలు రద్దీగా తిరగడం వల్ల మైహోమ్ జంక్షన్ నుంచి హనుమాన్ ఆలయం వరకు మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని రహదారి పూర్తిగా ధ్వంసమైందని అన్నారు. రాత్రి సమయంలో భరించలేని బ్లాస్టింగ్ చప్పుళ్ల మోతకు నిద్రకు కరువు అవుతున్న నేపథ్యంలో, ప్రమాదకర ప్రాంతంగా మారిందనీ పోలీసు అధికారులకు ఫిర్యాదులు ఇవ్వడమే కానీ సమస్యకు పరిష్కారం దొరకడం లేదన్నారు. దీంతో శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.ఇప్పటికైనా వెంటనే ఆర్ఎంసీ ప్లాంట్ ను తరలించాలని లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు గౌతం, శ్రీకాంత్, జైపాల్ రెడ్డి, గోపాల్ రావు, సుబ్బారెడ్డి, అశోక్, ప్రభాకర్ రెడ్డి, కవిత, రాధిక, మైత్రి, దీపిక, కౌన్సిలర్లు పద్మారావు, నవీన్, మణికొండ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధనరాజ్, మహిళా విభాగం అధ్యక్షురాలు రూపరెడ్డి, ఉపేంద్రనాథ్ రెడ్డి, డాక్టర్ కీర్తీ లతా గౌడ్, అందె లక్ష్మణ్ రావు, గుట్టమీధి నరేందర్, సంగం శ్రీకాంత్, ఏర్పుల శ్రీకాంత్, యాలాల కిరణ్, రాజేంద్ర ప్రసాద్, విజయ లక్ష్మి, రేఖ, షేక్ ఆరిఫ్, బబ్లూ, మాల్యాద్రి నాయుడు, బొడ్డు శ్రీధర్, భాను, భాస్కర్, శ్రీనివాస్ చారి, రవి సాగర్, సుమ, బిందు తదితరులు పాల్గొన్నారు.

## జార్ఖండ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపును హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు..

### టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు..



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 23 (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జార?ండ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపును హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలుటపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు కార్యకర్తలుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి మాజీ మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, రాంపూడి రోశయ్య, మిట్టపల్లి నాగి, బోళ్ల గంగారావు , కన్నెగంటి నాగేశ్వరరావు, బీడీకే రత్నం ,పనితి సైదులు, కొల్లి రమేష్, ధర్నా శేఖర్, ఎస్.కె అన్వర్, బండారు నాగరాజు, పోటు మధు, శీలం చంద్రశేఖర్ రెడ్డి, వాడపల్లి రామారావు, బత్తుల శ్రీను, మల్లు రామకృష్ణ,ఇమ్మడి రామారావు,కనుగంటి హుస్సేన్,అడుసుమల్లి గణేష్, వన్నా పరుపు ఏడుకొండలు, ప్రసాదు చింతనిపు ప్రసాద్, తెల్లూరి వీరయ్య, ఉయ్యూరు నాగేశ్వరరావు, పెదపోలు లక్ష్మయ్య, నారపోగు రవి,వేల్పుల భరత్, బండారు తిరుపతిరావు, నరవనేని అశోక్,మూడుముంతల సైదులు, వేముల కుమార్, బత్తుల హనుమంతరావు, ముత్యాల కోటేశ్వరరావు, తోటకూర నాగరాజు,చిలక సైదులు మూడుముంతల ఉదయ్, మూడముంతల అనిల్,తోటకూర వీరబాబు, ఎస్.కె ఖాసీం మోదుగు శ్రీహరి మోదుగు వెంకటి, కాకాటి ఏసు, కారుమంచి ప్రభాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యుల హనుమాన్ చాలీసా పారాయణం



**చొప్పదండి/ కరీంనగర్,నవంబర్ 23 (అక్షరం న్యూస్ )**

జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్య లు దండే రమాదేవి ఆధ్వర్యంలో ఉదయము తీగల గుట్టపల్లి కోదండ రామాలయం నందు హనుమాన్ చాలీసా పారాయణం చేసినారు. మధ్యాహ్నము కరీంనగర్ లో పూసాల భూమేష్ -వసంత ల స్వగృహం నందు హనుమాన్ చాలీసా పారాయణము 11 సార్లు చేశారు.సాయంత్రం వెంకట్రావుపల్లి నందు సీతారామచంద్రమూర్తి ప్రతిష్టాపన పురస్కరించుకొని హనుమాన్ చాలీసా పారాయణం వైభవ్వేతంగా చేసినారు.

శ్రీ హనుమాన్ భజన మండలి ఆధ్వర్యంలో అఖండ భజన కార్యక్రమము చేసినారు. ఆలయ కమిటీ మెంబర్స్ సేవాదళ్ సభ్యులను,భజన భక్తులను అభినందించి అందరికీ ఘన సన్మానము చేశారు.

ఈ కార్యక్రమంలో దండే రమాదేవి,గుర్రం జయప్రద,విజయలక్ష్మి, మంగ, రమ,పద్మ,సరళ, విజయ, కవిత,అరుణ,సుదిష్ట, తిరుమల, భారతి,సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు. భజన భక్తులు చీకట్ల లచ్చయ్య, డోలక్ రాజు, భత్తుల రవి,తుకారాం పాల్గొన్నారు.

## సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే, చైర్మన్



సంగారెడ్డి / జహీరాబాద్ / ఝురాసంగం / నవంబర్ 23 /అక్షరం న్యూస్

ఝురాసంగం మండల కక్కర్ వాడ గ్రామా మాజీ సర్పంచ్ గొల్ల జగదీష్ గారి అన్న,విఠల్ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న జహీరాబాద్ శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, వారి నివాసానికి చేరుకొని నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వారితో పాటుగా మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీపీ బొగ్గుల సంగమేశ్వర్, మాజీ ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్,భోజి రెడ్డి , ఝరసంఘం పట్టణ అధ్యక్షులు ఎజాస బాబా, నాగన్న, సయ్యిద్, హన్మనంత్ రెడ్డి,బిఅర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు

## ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నవంబర్ 25కు వాయిదా... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం /తల్లాడ) నవంబర్ 23 (అక్షరంన్యూస్)**

మధిర లో నవంబర్ 24న జరుపతలపెట్టిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నవంబర్ 25 (సోమవారం) కు వాయిదా పడినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా నవంబర్ 25న మధిర లో జయ జయహే ప్రజా పాలన కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ సంగీత, నాటక అకాడమీ చైర్ పర్సన్ ప్రొ. ఆలేఖ్య పుంజాలా చే సాంస్కృతిక కార్యక్రమాలు సాయంత్రం 6 గంటల నుండి నిర్వహించనున్నట్లు, ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు హాజరవుతారని, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుక



**చొప్పదండి/ కరీంనగర్, నవంబర్ 23 (అక్షరం న్యూస్ )**

చొప్పదండిలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.స్వేరోస్ ఫిట్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో పలువురు వక్తలు పాల్గొని మాట్లాడారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకుల విద్యా విధానంలో పెను మార్పులను తీసుకువచ్చారని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించారని పేర్కొన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదినాన్ని ప్రతిజ్ఞ దినంగా జరుపుకుంటామని వారు చెప్పారు. ఉద్యోగంలో, రాజకీయాల్లో ఆర్.ఎస్.పి తనదైన ముద్ర వేస్తూ ముందుకు సాగుతున్నారని అన్నారు. ఆయన పోలీస్ పదవి కాలంలోనే అత్యున్నత సేవలకు రాష్ట్రపతి పోలీస్ మెడల్ ని అందుకున్నారని చెప్పారు.

ఈ కార్యక్రమంలో స్వేరోస్ అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధానకార్యదర్శి కళ్లేపల్లి అరవింద్, స్వేరోస్ పట్టణ అధ్యక్షులు కొత్తూరి శ్రవణ్, ఇరుగురాళ్ళ రమేష్, మాచర్ల రోహిత్, తడగొండ ప్రవీణ్ కుమార్, కనకం శ్రీను, తాండ్ర లూక, కళ్లేపల్లి రిషి, స్వేరోస్ ఫిట్ ఇండియా సభ్యులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు కన్వెక్స్ మిర్రర్‌ల ఏర్పాటు

### – కౌన్సిలర్ ఉషారాణి సొంత ఖర్చులతో రెండు కన్వెక్స్ మిర్రర్ల కొనుగోలు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 23 /అక్షరం న్యూస్ :**

నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని 17 వ వార్డులోని ప్రమాదకర మూలమలుపు వద్ద ప్రమాదాల నివారణకు కౌన్సిలర్ ఉషారాణి నడుం భిగించారు. ఈ మేరకు కౌన్సిలర్ ఉషారాణి సొంతఖర్చులతో రెండు కాన్వెక్స్ మిర్రర్ లను కొనుగోలు చేసి బ్లైండ్ కార్నర్, రోడ్ టర్నింగ్స్ బాగా కనిపించేలా ట్రాఫిక్ పోలీసుస్టేషన్, దర్గా వద్ద ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఉషారాణి మాట్లాడుతూ.. కన్వెక్స్ మిర్రర్‌ల వల్ల సులభమైన, సురక్షితమైన ప్రయాణాన్ని అందించడానికి దోహదపడుతుందన్నారు. వాహనదారులు జాగ్రత్తగా జంక్షన్లు, టర్నింగ్‌ల వద్ద కన్వెక్స్ మిర్రర్స్‌లో చూసి సురక్షితంగా ప్రయాణించాలన్నారు. వార్డు ప్రజలు ఈ అద్భుతమైన ఆలోచనను అభినందిస్తున్నారని తెలిపారు. సమీప సమయంలో మరిన్ని క్లిష్టమైన జంక్షన్లలో వాహనదారుల అభ్యర్థన మేరకు తాను ఇలాంటి అద్దాలను ఏర్పాటు చేస్తానని వివరించారు. మంచి ప్రయోజనం కోసం తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, స్థానికులకు సురక్షితమైన జీవన పరిస్థితులను అందించడానికి ప్రయత్నిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమానికి అల్ కాలనీస్ ఫెడరేషన్ ఆఫ్ బండ్లగూడ జాగీర్ ప్రధాన కార్యదర్శి నరేందర్ బాబు, మహమ్మద్ సలీం, మహమ్మద్ ఖలీల్, మహమ్మద్ మసూద్, మహమ్మద్ కరీం, గణేష్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్యానికి ప్రత్యేక చర్యలు



### – బీజేఎంసీ కమిషనర్ శరత్ చంద్ర

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 23 /అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్యానికి ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నట్లు కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లో భాగంగా కమిషనర్ బీ.శరత్ చంద్ర కార్పొరేషన్ పరిధిలోని 2 వ డివిజన్ గంధంగూడలోని ప్రాథమిక పాఠశాల, 14 వ డివిజన్లలో ఇందిర రెడ్డి నగర్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో, 16 వ డివిజన్లలో లక్ష్మి నగర్ కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిసరాల పరిశుభ్రత, నిల్వ ఉన్న స్టాగ్నెట్ వాటర్, మంచినీటి సరఫరా ఏర్పాట్లు, రిపేర్లు, పిచ్చిమొక్కల తొలగింపు, ఇతర పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు. ఈసందర్భంగా కమిషనర్ శరత్ చంద్ర మాట్లాడుతూ.. కార్పొరేషన్లోని ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామన్నారు. ఈ మేరకు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు సైతం సహకరించాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రైతు ముంగిట్లో పశు వైద్య సేవలు - పశు వైద్యులు



**సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / నవంబర్ 23 / అక్షరం న్యూస్**
సంగారెడ్డి జిల్లా ఝరసంగం మండల పరిధిలోని బార్థిపూర్ గ్రామంలో పశుగణాభివృద్ధి సంస్థ , పశు సంవర్ధక శాఖ , డి డి.స్ . కృషి విజ్ఞాన కేంద్రం వారి ఆధ్వర్యం లో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలోఝరసంగం పశు వైద్య అధికారి డాక్టర్.హర్ష వర్ధన్ రెడ్డి మాట్లాడుతు పశువులు రోగాల బారిన పడకుండా ముందు జాగ్రత్తగా టీకాలు చేసుకోవాలని పాడి రైతులు గోపాల మిత్రా సేవలు వాడుకొని కృత్రిమ గర్భధారణ చేస్కోవాలి పాడి పరిశ్రమ అభ్భిద్ధికి అన్ని విధాల సేవలు అందిస్తాం అని అన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం పశు సంవర్తక శాస్త్రవేత్త డాక్టర్ కైలాష్ మాట్లాడుతూ పాల ఉత్పత్తి పెంచుకోవాలని మీ పాడి పశువులు అభివృద్ధి చెందాలి అందుకోసం పోషకాలు గల మేత దానా , మినరల్ మిక్చర్ పశువులకు అందించాలి అని అన్నారు ఈ శిబిరం లో గర్భకోశ చికిత్సలు సాధారణ చికిత్సలు కృత్తిమ గర్భధారణ, దూడలకు నట్టాల నివారణ చేసారు పాడి రైతులకు మినరల్ మిక్సర్ పంపిణీ చేసినారు ఈ కార్యక్రమంలో సిబ్బంది గోపాలమిత్ర సూపర్వైజర్ అర్జునయ్య మరియు ఓఎస్ శంకర్ గోపాలమిత్ర లు అశోక్ శ్రీకాంత్ మరియు పాడి రైతులు , గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సోమవారం కార్తిక లక్ష దీపాలు



**సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / నవంబర్ 23 /అక్షరం న్యూస్**
శ్రీశ్రీశ్రీ 108 వీరేశ్వర శివాచార్య ధనసిరి స్వామీ ఆశ్రమం ఝరసంగం లో సోమవారం నాడు కార్తీక మాసం సందర్భంగా లక్ష దీపారాధన మరియు రేణుకా చార్యులు స్వామివారికి రుద్రాభిషేకం గణపతి హెూమం సాయంత్రం 5.30 గంటలకు గురువు గారి పాదపూజ లక్ష దీపారాధన కార్యక్రమం నిర్వహించబడుతుంది కావున భక్తులు ఈ యొక్క కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి యొక్క తీర్థప్రసాదాలు స్వీకరించుకోగలరని వారు ఒక ప్రకటన లో తెలియజేశారు.

## విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు పాల్గొన్న విద్యార్థులు




**సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / నవంబర్ 23 / అక్షరం న్యూస్**
సంగారెడ్డి లో జరుగుతున్న జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల - ఎల్గోయి విద్యార్థులు శశికాంత్,చరణ్ తేజ, శిరీష, మహేశ్వరి లు తాము చేసిన ప్రయోగాలను ప్రదర్శించారు.అదేవిధంగా శనివారము జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా పాఠశాల విద్యార్థులు లావణ్య,నిఖిత తదితరులు తమ ఆట, పాటలతో అలరించారు.సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించిన జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ. వెంకటేశ్వర్లు చక్కటి ప్రతిభ కనబర్చిన ఎల్గోయి పాఠశాల విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు .కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు శ్రీ.పి.నాగేశ్వర్,కోహీర్ మండల విద్యాధికారి జాకీర్ హుస్సేన్,ఉపాధ్యాయులు అశోక్, రామకృష్ణ, మల్లేశం పాల్గొన్నారు.

## హలో మాల... చలో హైదరాబాద్

### మాలల గర్జన పోస్టర్ ఆవిష్కరణ




**సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 23 / అక్షరం న్యూస్: -**
కోహిర్ మండలంలో గల అంబేద్కర్ స్టాచ్యు దగ్గర మాలల సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరించడం జరుగింది. కార్యక్రమంలో మాల మహానడు జహీరాబాద్ డివిజన్ అధ్యక్షుడు దిలీప్ కుమార్ మాట్లాడుతూ... డిసెంబర్ ఒకటో తేదీన కోహిర్ మండలంలో గల గ్రామాల నుండి ప్రతి మాల సోదరుడు సోదరీమణులు ప్రతి ఒక్కరూ డిసెంబర్ ఒకటో తేదీన సింహ గర్జన ప్రోగ్రాంకు బయలుదేరాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు కరణం రవికుమార్, ఆకాష్, ధనరాజ్, తుల్జారాం, శ్రీకాంత్, కిరణ్ కుమార్, శ్రీధర్, శ్రీనివాస్, కృష్ణ, అశోక్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## మణికొండ మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ పాఠశాలల పరిశుభ్రతకు సానిటేషన్ డ్రైవ్

### - పాల్గొన్న కమిషనర్ శరత్ చంద్ర

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 23 /అక్షరం న్యూస్ : రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మణికొండ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వాహణకు చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ ప్రదీప్ కుమార్ వెల్లడించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు స్పెషల్ సానిటేషన్ డ్రైవింగ్ లో భాగంగా శనివారం మణికొండ ప్రైమరీ స్కూల్, మణికొండ హై స్కూల్, నెక్నాంపూర్ అంగన్ వాడీ స్కూల్, హై స్కూల్, మణికొండ క్వాటర్స్ లోని ప్రైమరీ స్కూల్ లో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు నిల్వ ఉన్న స్టాగ్నెట్ వాటర్ ను తొలగించడం, అక్కడక్కడ లీకేజ్ మరమ్మత్తులో ఉంటే రిపేర్ చేయడం, స్కూల్ పరిసర ప్రాంతాలలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమాన్ని పాఠశాలల్లో పకడ్బందీగా నిర్వహిస్తామని వివరించారు. ఈ మేరకు సిబ్బంది సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్ స్పెక్టర్ మహేందర్, శానిటేషన్ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఈవీఎంలపై మాకు డౌటే.

### మహారాష్ట్ర ఎన్నికలు ప్రజా తీర్పు కాదు.
### ఈవీఎం లు ట్యాంపరింగ్ చేశారు.
### ప్రముఖ న్యాయవాది జలసూత్రం శివరాం ప్రసాద్.
### ఈవీఎంలపై మాకు డౌటే.

మహారాష్ట్ర శాసన సభ ఎన్నికలలో యన్ డి ఏ గెలుపు ఖచ్చితంగా ఈ వీ యం ల టాంపరింగ్ ఫలితమే. గడచిన అంధ్రా, హర్యానా ఎన్నికలలో కూడా ఈ వీ యం లను హ్యాకింగ్ చేసి యన్ డి ఏ గెలిచింది. ఈ వీ యం మెషిన్ల చార్జింగ్ ఓటింగ్ జరిగిన నెల రోజుల తర్వాత కూడా తగ్గక పోవటం, పోలయిన ఓట్లకు లెక్కించిన ఓట్లకు తేడాలు ఉండటం అనుమానస్పదమే. ఎన్నికల కమిషన్ ఆరోపణలపై స్పందించకపోవటం హర్యానా ఎన్నికలపై కాంగ్రెస్ ఇచ్చిన ఫిర్యాదులపై ఎన్నికల కమిషన్ రాజకీయ పరమైన కామెంట్లు చేస్తూ ప్రతిపక్షాల ఫిర్యాదులను ఎటువంటి విచారణ జరుపకుండా వివరణ ఇవ్వకుండా తోసి పుచ్చటం ఏ విధంగా భావించాలి. లోక్ సభ ఎన్నికలలో కూడా బిజెపి ఇదే విధంగా ఈ వీ యం లను టాంపరింగ్ చేసి 400 సీట్లు గెలిచేది కదా అని కొందరు వాదిస్తున్నారు. కానీ లోక్ సభ ఎన్నికల నాటికి బిజెపి అతి విశ్వాసంతో వున్న విషయం గుర్తించాలి. కాబట్టే ఆ ప్రయత్నం చేయలేదు. కానీ అంధ్రా శాసన సభ ఎన్నికలలో ఆ విధంగానే గెలిచారనే ఆరోపణ వున్న విషయం విస్మరించకూడదు.దేశంలో కాంగ్రెస్ తిరిగి కోలుకుని గట్టి పోటీదారుగా మారుతున్న విషయం గమనించి బిజెపి తరువాత జరిగిన ఎన్నికలలో గెలిచి మోడీ ప్రాభవం తగ్గలేదని చూపటానికి హర్యానా ఎన్నికలలో ఎట్టి పరిస్థితులలోనూ గెలవాలని ఈ వీ యం ల హ్యాకింగ్ చేసి గెలిచింది. ఆలా కాకపోతే ఎన్నికల కమిషన్ ద్వారా సరైన వివరణ ఇచ్చేవారు. ఇప్పుడు కూడా ఆరు నెలల క్రితం మహారాష్ట్ర లో లోక్ సభ ఎన్నికలలో ఘన విజయం సాధించిన మహా వికాస్ ఆగాధి ఈ శాసన సభ ఎన్నికలలో ఇంత ఘోరంగా ఓటమి పాలవటం ఆశ్చర్యకరంగా ఉంది. 60% శాతం ముస్లిం ఓటర్లు వున్న నియోజకవర్గాలలో కూడా బిజెపి విజయం సాధించటం అన్నీ ఫలితాల పట్ల అనుమానస్పదంగా వున్నాయి. ఝూర?ండ్ లో విపక్షాలు గెలిచాయి గదా బిజెపి తలచుకుంటే అక్కడ కూడా గెలిచేది కదా అని వాదించే వాళ్ళు గుర్తించాల్సిన విషయం ఒకటుంది. బిజెపి రెండు చోట్ల ఎన్నికలు జరిగినప్పుడు చిన్న రాష్ట్రన్ని వదిలేసి పెద్ద రాష్ట్రం కీలకమైన మహారాష్ట్ర లో తన ప్రయోగం చేసి గెలిచింది. చూసేవాళ్లకి ఎటువంటి అనుమానం రాకుండా ఈ రకమైన కుట్రలు చేయటంలో బిజెపి దిట్ట. ఏదేమైనా దేశంలోని ప్రతిపక్షాలు అన్నీ ఏక త్రాటిపైకి వచ్చి ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి పోరాటం చేయాల్సిన అవసరం ఉంది. లేకపోతే దేశం నియంతృత్వం వైపు దారి తీస్తుంది. ప్రజల మనోభీష్టాన్ని తన కుట్రల ద్వారా ఎన్నికల కమిషన్ ను తన చెప్పు చేతల్లో పెట్టుకుని మోడీ టాంపరింగ్ చేస్తున్నారు. దానిని ఖచ్చితంగా ఎదుర్కోవాలి. లేదంటే ప్రజలకు ప్రజాస్వామ్యానికి ప్రమాదం.



## సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ ప్లాంట్‌ను సందర్శించిన పలువురు అధికారులు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 23 /అక్షరం న్యూస్ : కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల నేపథ్యంలో శనివారం మణికొండ మున్సిపల్ పరిధిలోని వట్టినాగులపల్లి డంపింగ్ యార్డులోని సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ ప్లాంట్ ను జాయింట్ డైరెక్టర్ సంధ్య, సీడో హేమలత, పీఎంయూ టీం ఫణి, మణికొండ, శంషాబాద్, షాద్‌నగర్, శంకర్ పల్లి, ఆమన్‌గల్, బడంగ్‌పేట్, ఇబ్రహీంపట్నం, తుర్కయంజాల్, పెద్ద అంబర్‌పేట్ కమిషనర్లు సందర్శించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ శివ సాయి, ఏఈఈ సంజయ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సంపత్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## శాసన మండలి సభ్యులు ఆమెర్ అలీ ఖాన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ముల్తానీ బృందం



**సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 23 / అక్షరం న్యూస్**
జహీరాబాద్ లో శనివారం నాడు మధ్యాహ్నం తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యులు ఆమెర్ అలీ ఖాన్ ని హైదరాబాద్ లోని వారి స్వగృహానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి బోకెతో సత్కరించిన సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎండి ముల్తానీ. అనంతరం ఎమ్మెల్సీ ఆమెర్ అలీ సంగారెడ్డి డిసిసి ఉపాధ్యక్షుడు ముల్తానీ యోగ క్షేమలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎండి ముల్తానీ రాష్ట్ర శాసన మండలి సభ్యులు ఆమెర్ అలీ ఖాన్ తో పలు కీలకమైన విషయాలను ఆయన దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేయడంతో వారు సానుకూలంగా స్పందించారు. త్వరలో జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రమైన పట్టణంలో సియసత్ దినపత్రిక తరపున ఒక కార్యక్రమంలో హాజరవుతానని అన్నారు. కార్యక్రమంలో ఎండి ముల్తానీ, మొహమ్మద్ ఎక్బాల్, మొయిజుద్దీన్, ఎండి అన్వర్, ఎండి రఫియోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ పై విస్తృత ప్రచారం చేయండి

### మండల లీగల్ సర్వీసెస్ కమిటీ




**సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 23 / అక్షరం న్యూస్**
జహీరాబాద్ వారి ఆధ్వర్యంలో డిసెంబర్ 14న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను పునస్కరించుకొని సీనియర్ సివిల్ జడ్జి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ శ్రీ.కె.సూరి కృష్ణ న్యాయవాదులతో, పోలీస్ ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. లోక్ అదాలత్ వల్ల కలిగే ప్రయోజనాలను బాధితులకు, కక్షిదారులకు తెలియజెప్పి రాజిమార్గం ద్వారా కేసులు సత్వర పరిష్కారం చేసుకునేలా చూడాలని తెలిపారు. లోక్ అదాలత్ పై విస్తృత ప్రచారం చేయాలని న్యాయవాదులకు, పోలీసులకు సూచించారు. రాజీ మార్గం ద్వారా కేసులు సత్వర పరిష్కారం అయ్యేలా చూడాలని అన్నారు. కక్షి దారులకు, బాధితులకు క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, లోక్ అదాలత్ పై ఎవరికైనా న్యాయ పరమైన ఏ సందేహాలున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ, జహీరాబాద్ కార్యాలయంను గాని, న్యాయవాదులకు గాని సంప్రదించవచ్చని సూచించారు. సమావేశంలో బార్ ప్రెసిడెంట్ గోపాల్ , వైస్ ప్రెసిడెంట్ మానెన్న, న్యాయవాదులు, పోలీస్ ఉన్నతధికారులు లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## మంచి వ్యక్తిత్వం ఉన్న మనిషిని కోల్పోవడం బాధాకరం టిజిఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్

సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / నవంబర్ 23 / అక్షరం న్యూస్
జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం మండల్ కాకేర్వాడ గ్రామ మాజీ సర్పంచ్ జగదీశ్వర్ గారి అన్నగారు మృతి చెందిన విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులము ప్రగాఢ సానుభూతి తెలిపిన టిజిఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ వారితో పాటు ఝరాసంగం మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమంతరావు మాజీ సర్పంచ్ బాబు మియా గోపాల్ రెడ్డి సంజు కుమార్ శ్రీకాంత్ ఉన్నారు.




## శ్రీ చైతన్య పాఠశాల ఆధ్వర్యంలో "సేఫ్ ఇండియా" కార్యక్రమం



**సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 23 / అక్షరం న్యూస్**
జహీరాబాద్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల ఆధ్వర్యంలో సేఫ్ ఇండియా కార్యక్రమాన్ని శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం పల్లె శ్రీ వెంకట్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీ వెంకటయ్య,సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కాశీనాథ్ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ నాగేంద్ర శర్మ జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రయాణ రహదారుల్లో పాటించవలసిన భద్రతా నియమాల గురించి బాల్య దశలోనే విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఇట్టి మహత్తర కార్యక్రమాన్ని శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం నిర్వహించింది.ఈ కార్యక్రమంలో వక్తలు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీ వెంకటయ్య,సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కాశీనాథ్ మాట్లాడుతూ భారత ప్రభుత్వ గణాంకాల ప్రకారం,భారతదేశంలో ఎక్కువ మరణాలు రోడ్డు ప్రమాదాల కారణంగానే సంభవిస్తున్నాయని తెలియజేశారు.ఈ యొక్క ప్రమాదాలకు ప్రధాన కారణాలు రోడ్డు భద్రతా నియమాలను పాటించకపోవడమేనని అన్నారు. ఈ యొక్క ప్రమాదాల నివారణకై తీసుకోవలసిన జాగ్రత్తలను వారు తెలియజేశారు.ట్రాఫిక్ నియమాలు, వాహనాలు నడిపేటప్పుడు శిరస్రాణం హెల్మెట్,సీటు బెల్టు ధరించడం,పాదచారులు నడవాల్సిన దారి,రోడ్డు దాటేటప్పుడు పాటించవలసిన నియమాలు, మద్యపానం సేవించి వాహనాలు నడపరాదు లాంటి వివిధ అంశాలను ఎంతో చక్కగా వివరించారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ చైతన్య వికారాబాద్ జోన్ అకాడమీ కోఆర్డినేటర్ శ్రీ స్వామి,పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ నాగేంద్ర శర్మ ,డీన్ శ్రీ వెంకట్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ఆద్యంతం జ్ఞానప్రదంగా జరిగింది.

## తహసిల్దార్ కార్యాలయం ఆకస్మిక తనికి చేసిన జిల్లా అదనపు కలెక్టర్ మాధవి



**సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / నవంబర్ 23 / అక్షరం న్యూస్**
ఝరాసంగం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ ఆర్. డి. మాధురి ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. నిమ్జ్ భూ సేకరణ గ్రామాల గురించి తహసిల్దార్ ను అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు ఝరా సంగం కేతకి సంగమేశ్వర స్వామి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వారికి ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేసి సన్మానించారు. వారి వెంట తాసిల్దార్ తిరుమలరావు నాయబ్ తహసిల్దార్ యాసిన్,ఆర్ ఐ రామారావు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## నిర్వాసిత గ్రామాల అభివృద్ధి పట్ల ఎన్టిపిసి నిర్లక్ష్యం

### 29 న జరిపే ప్రజా అభిప్రాయ సేకరణలో నిరసన తెలుపుతాం... అడ్డుకుంటాం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎన్టిపిసి తెలంగాణ ప్రాజెక్ట్ రెండవ దశ నిర్మాణం కోసం ఈనెల 29న నిర్వహించే పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ లో ఎన్టీపీసీ నిర్వాసిత గ్రామాలకు చెందిన ప్రజలచే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపడతామని నిర్వాసిత గ్రామాల పరిధిలోని కార్పొరేటర్లు తెలిపారు ,ఈ మేరకు శనివారం ఉదయం ఎన్టిపిసిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు ఎన్ వి రమణారెడ్డి, కుమ్మరి శ్రీనివాస్, కృష్ణవేణి బాదే అంజలి మాట్లాడుతూ ఎన్ టి పి సి నిర్మాణం కోసం భూములు త్యాగం చేసిన గ్రామాలను రైతులను పట్టించుకోవడంలో విఫలమైందని అన్నారు , నిర్వాసిత కాలనీలు గ్రామాలపై ఎన్టిపిసి పొగ దుమ్ము పడటం వల్ల అనేకమంది అనారోగ్యాల పాలు అవుతున్నారని అన్నారు, సి ఎస్ ఆర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామాల్లో అభివృద్ధి జరపాల్సి ఉండగా ఇక్కడ నిధులను ఇతర ప్రాంతాలకు తరలించి స్థానికులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు, ఎన్టిపిసి తెలంగాణ ప్రాజెక్ట్ 2 వ దశ లో 2400 మెగావట్ల విద్యుత్ ఉత్పత్తిని జరిపే 3 కొత్త యూనిట్ల నిర్మాణం కోసం ఈ నెల 29న జరపతలపెట్టిన పర్యావరణ ప్రజా అభిప్రాయ సేకరణకు స్థానిక మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిర్వాసిత గ్రామాలను తరలించి నిరసన కార్యక్రమం చేపడతామని అన్నారు, తెలంగాణ ప్రాజెక్టులో స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని, గతంలో భూ నిర్వాసితులతో కుదిరిన ఒప్పందాన్ని పూర్తిగా అమలు చేయాలని, దుమ్ము ధూళి వల్ల స్థానికులకు చర్మ వ్యాధులు, క్యాన్సర్ లాంటి అనేక జబ్బులు సోకుతున్నాయని వీటిని అరికట్టేందుకు ప్రత్యేక హాస్పిటల్లో ఏర్పాటు చేసి అందించాలని అన్నారు, అదేవిధంగా స్థానిక కాంట్రాక్ట్ కార్మికుల పిల్లలతో పాటు నిర్వాసిత గ్రామాలకు చెందిన పిల్లల కోసం కేజీ టు పీజీ కార్పొరేట్ స్థాయి ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేశారు నిర్వాసిత కాలనీలు గ్రామాలకు రోడ్లు తాగునీరు మరుగుదొడ్లు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు శంకర్ గౌడ్ , కె. వి చంద్ ఓల్లాల మల్లేశం, తో పాటు పలువురు పాల్గొన్నారు



# రైతు సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలి



### .... రాష్ట్ర ఐటీ , పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు
### త్వరలో మిగిలిన రైతులకు రుణమాఫీ నిధుల జమ
### ప్రతి రైతుకు ప్రభుత్వం ద్వారా అందే సహాయాన్ని వివరిస్తూ గ్రామాలలో బోర్డులు ఏర్పాటు
### ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి శ్రీధర్ బాబు

**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -23 అక్షరం న్యూస్!**

ప్రభుత్వం రైతులకు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, సన్నాలకు బోనస్ ఎంత పడిందో ప్రజలకు తెలియజేయాలని రాష్ట్ర ఐటీ , పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం రాత్రి మంత్రి శ్రీధర్ బాబు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలు పై ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, అదనపు కలెక్టర్ డి.వేణు లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిమంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,లి పెద్దపల్లి రైతుల జిల్లా అని , ఇక్కడ పరిస్థితులు చాలా సున్నితంగా ఉంటాయని, ఇక్కడ ఎటువంటి ఇబ్బందులు రావద్దని అన్నారు. ధాన్యం కొనుగోలు అశంలో ప్రభుత్వం చేస్తున్న పని క్షేత్రస్థాయిలో రైతులను కనెక్ట్ అయ్యేలా చూడాలని మంత్రి ఆదేశించారు. సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటించడంతో రైతులకు అధికంగా లాభం చేకూరుతుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాల ద్వారా ప్రతి రైతు ఎంత లబ్ధి పొందుతున్నాడు వివరాలతో గ్రామాలలో బోర్డులను ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. రైతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రాధాన్యతను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని, 2 లక్షల రుణమాఫీ, సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ పథకాల లబ్ధి పొందుతున్న రైతులతో వీడియోలు చేసి ప్రచారం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సన్న రకం వడ్లకు బోనస్ పడుతుంది అనే అంశం రైతులకు తెలిసేలా చేయాలని, ప్రతి రోజు సన్న రకం వడ్ల బోనస్ ఎంత వస్తుందో ప్రచారం కల్పించాలని అన్నారు. మనం చేసే కష్టం క్షేత్రస్థాయిలో అందరికీ తెలియజేయాలని మంత్రి పేర్కొన్నారు. రైస్ మిల్లర్లకు సంబంధం లేకుండా ట్రక్ షీట్ జనరేట్ అయ్యే విధంగా చూడాలని, రైతులకు ఎక్కడ కోతలు విధించడానికి వీలు లేదని మంత్రి తెలిపారు. రైతులను ఎట్టి పరిస్థితులలో దోపిడీకి గురి చేయడానికి ఆస్కారం ఇవ్వవద్దని మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు చేసిన ధాన్యంలో దాదాపు ఇప్పటివరకు 80 శాతం మేరకు దాన్యం నగదు చెల్లించడాన్ని మంత్రి శ్రీధర్ బాబు అభినందించారు. జిల్లాలో 51 వేల 827 రైతులకు 372 కోట్ల 59 లక్షల రూపాయలు రుణమాఫీ పూర్తి చేశామని అన్నారు. ఫ్యామిలీ గ్రూపింగ్, రేషన్ కార్డ్ వంటి సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కానీ రైతులకు కూడా త్వరలో రుణమాఫీ అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రస్తుత వానాకాలం 82 శాతం మేర సన్న రకం వడ్ల పంట వస్తుందని అన్నారు. రైతులకు సన్న రకం వడ్ల బోనస్ వల్ల అధికంగా లబ్ధి చేకూరుతుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో తేమ శాతం వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి 24 గంటల వ్యవధిలో రైస్ మిల్లులకు తరలించి ఓపిఎంఎస్ వెబ్ సైట్ లలో నమోదు చేస్తున్నామని , ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు త్వరితగతిన చెల్లింపులు జరిగేలా చూస్తున్నామని అన్నారు. యూనియన్ బ్యాంకు లో 3 వేల రైతులకు సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కాలేదని, ఈ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి ,జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్ , జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 27న కరీంనగర్ నుండి వేములవాడ వరకు ఉద్యమకారుల పాదయాత్ర

**పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన ఉద్యమకారులు**

**కాంగ్రెస్ ప్రభుత్వం పైన తెలంగాణ ఉద్యమకారుల ఆశలు**

**పెద్దపల్లి టౌన్ నవంబర్ 23 అక్షరం న్యూస్**



పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం దగ్గర విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ మరియు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 27న జరిగే తెలంగాణ ఉద్యమకారుల విజయ సంకల్ప మహా పాదయాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారులను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ కరీంనగర్ పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద నుండి ర్యాలీ ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు అనంతరం వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి మొక్కులు సమర్పించడం జరుగుతుందని తెలిపారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ వారి నేతృతంలో ఉద్యమకారుల సంక్షేమాన్ని సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు ఉద్యమ నాయకుడు రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఇటీవలే ముఖ్యమంత్రికి లేఖ రాసారని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న పొన్నం ప్రభాకర్ కి ఉద్యమకారుల తరపున కృతజ్ఞతలు తెలిపారు కావున ఈ యొక్క పాదయాత్రలో ప్రతి తెలంగాణ తొలి మాలి దశ ఉద్యమకారులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో దబ్బెడ చంద్రకళ పోతు జోతి రెడ్డి పిడుగు కృష్ణ తడూరి శ్రీమాన్ కందుల సదాశివ బింగి రాజు లలిత ఠాగూర్ కర్నాటి సీతక్క అక్క పాక లక్ష్మి కళావతి హరిత బూర్ల ధనంజయ్ మారం మల్లేశం మద్దెల సంజీవ్ మూల మల్లేశం గట్టు సమ్మయ్య పెంచల మల్లయ్య భాస్కర్ శ్రీనివాస్ తిరుపతి వీరేశం రౌతు సందీప్ తదితరులు పాల్గొన్నారు

## 8 కోట్ల 46 లక్షల రూపాయల సన్న రకం వడ్ల బోనస్ సోమ్ము రైతుల ఖాతాలలో జమ

**..... అదనపు కలెక్టర్ డి.వేణు**

**48 గంటల వ్యవధిలో రైతులకు ధాన్యం డబ్బులు అందిస్తున్నాం**

**ధాన్యం కొనుగోలు పై పత్రికా సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -23 అక్షరం న్యూస్**



పెద్దపల్లి జిల్లాలో సన్న రకం వడ్ల కు బోనస్ కింద ఇప్పటి వరకు 8 కోట్ల 46 లక్షల రూపాయలు చెల్లించడం జరిగిందని అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారు.

శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలు పై పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,లి పెద్దపల్లి జిల్లాలో 329 ధాన్యం కొనుగోలు ప్రతిపాదించి, 320 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, ఇప్పటివరకు 268 కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రారంభమైందని అన్నారు. రామగుండం, మంథని మొదలగు ప్రాంతాలలో కోతలు ఆలస్యంగా జరుగుతాయని, అక్కడ మినహా ప్రతి చోట దాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు జిల్లాలో ఇప్పటి వరకు 12 వేల 829 మంది రైతుల నుంచి 189 కోట్ల 15 లక్షల రూపాయల విలువ గల 81 వేల 537.94 మెట్రిక్ టన్నుల (దొడ్డు రకం 31 వేల 701, సన్న రకం 49 వేల 836) కొనుగోలు చేసి ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేశామని, రైతులకు 80 శాతం మేర అనగా 151 కోట్ల 20 లక్షల రూపాయల ధాన్యం డబ్బులు వారి ఖాతాలలో జమ చేశామని తెలిపారు. సన్న రకం ధాన్యం క్వింటాలు ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ప్రకటించిందని, జిల్లాలో ఇప్పటి వరకు 4051 మంది రైతులకు 15 కోట్ల 34 లక్షల రూపాయలు బోనస్ ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసామని, ఇప్పటి వరకు 8ోట్ల 46 లక్షల బోనస్ రైతులకు చెల్లించిందని అన్నారు. ప్రతి మండలానికి 2 ప్రత్యేక అధికారులను నియమించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పర్యవేక్షిస్తున్నామని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా ధాన్యం కొనుగోలు చేపట్టామని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 33 రకాల సన్న రకం ధాన్యాన్ని వ్యవసాయ అధికారులు సర్టిఫై చేస్తున్నారని అన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ప్యాడ్ క్లీనర్, తేమ యంత్రాలు, 334 హజ్ క్లీనర్, అవసరమైన గన్ని సంచులు అందుబాటులో పెట్టామని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద త్రాగు నీరు విద్యుత్ సౌకర్యం కల్పించామని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటయ్య కుటుంబాన్ని పరామర్శించిన సమ్మయ్య గౌడ్.

**కల్లుగీత కార్మిక కుటుంబాలకు సమ్మయ్య గౌడ్ సేవలు అభినందనీయం.**



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 23.**

కల్లుగీత కార్మికుడు వెంకటయ్య కుటుంబాన్ని గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మయ్య గౌడ్ పరామర్శించారు. కేసముద్రం మండలం అప్పణపల్లి గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు కందాల వెంకటయ్య భార్య కందాల ఉపేంద్ర ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఉపేంద్ర భర్త వెంకటయ్యను కుమారులు రమేష్ శ్రీకాంత్ కుమార్తెలు సుభద్ర సుగుణ రజితలను ఆయన పరామర్శించి ఉపేంద్ర పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం వారి కుటుంబానికి 75 కేజీల బియ్యం నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను అందజేసి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు. ఈ సందర్భంగా కేజీ కేఎస్ రాష్ట్ర సభ్యులు కేసముద్రం మండల కేజీ కేఎస్ అధ్యక్షులు డబ్బులు ఉప్పలయ్య మాట్లాడుతూ ఏ గ్రామం లోనైనా సరే గౌడ కుటుంబాలు ఆపదలో ఉంటే విషయం తెలిసిన వెంటనే సమ్మయ్య గౌడ్ సహాయం అందించడం, ప్రతి కుటుంబం లో ఒక సభ్యుడిగా ఉంటూ వారికి చేదోడు వాదోడుగా ఉంటున్న సమ్మయ్య గౌడ్ మంచితనాన్ని, ఔన్నత్యాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. వారు వెంట ఎర్రం శెట్టి అశోక్,కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్ గౌడ్, మోడం రాజు,గంధసిరి బుచ్చి రాములు,మాజీ సర్పంచ్ గంధసిరి వెంకన్న,సారయ్య వెంకటమల్లు వెంకన్న సాంబయ్య శ్రీను వెంకటాద్రి యాదగిరి వెంకన్న ప్రభాకర్ సుధాకర్ విజేందర్ అశోక్ హరీష్ ఎస్కే జానీ ఎస్ కే సైదులు ఉన్నారు.

## తురకలమద్దికుంటలో అక్రమ మట్టిని తరలిస్తున్న టిప్పర్, జేసీబీ సీజ్

**పెద్దపల్లి మైనింగ్ ఏడి శ్రీనివాస్**



**పెద్దపల్లి రూరల్ నవంబర్ 23 నవంబర్ అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం తురకల మద్దికుంటలో శుక్రవారం రాత్రి అక్రమ మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్ ను జేసిబి సీజ్ చేసినట్టు పెద్దపల్లి మైనింగ్ ఏడి శ్రీనివాస్ తెలిపారు. పెద్దపల్లి మండలంలోని తురుకల మద్దికుంటలో రాత్రిపూట అక్రమంగా జెసిబితో తోడి టిప్పర్ లో మట్టి తరలిస్తున్నారని సమాచారం మేరకు జిల్లా మైనింగ్ ఏడి శ్రీనివాస్ తన సిబ్బందితో కలిసి గ్రామానికి వెళ్లి మాటు వేసి అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్ ను జెసిబిని పట్టుకొని సీజ్ చేసి పెద్దపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రిపూట ఇసుక, మట్టిని తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఏడి శ్రీనివాస్ హెచ్చరించారు. ఆయన వెంట ఆర్ఐ వెంకటగిరి, ఎస్ఆర్ఓలు షబ్బీర్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు

## నేడు ఆర్యవైశ్య మహాసభ ప్రమాణ స్వీకారోత్సవం జయప్రదం చేయండి...!

**వేములవాడలో ఈరోజున ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాటు..**

**హాజరుకానున్న ఆర్యవైశ్య ప్రముఖులు...**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బుస్స దశరథం.**



**రాజన్న సిరిసిల్ల/ వేములవాడ,నవంబర్ - 23 (అక్షరం న్యూస్):**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి వేములవాడ పట్టణంలోని శ్రీ వాసవి కళ్యాణ మండపంలో ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా అధ్యక్షులు బుస్సా దశరథం ఒక ప్రకటన లో తెలిపారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆర్యవైశ్య ప్రముఖులు, జిల్లా ఆర్యవైశ్య ప్రముఖులు,రాజకీయ ప్రముఖులు హాజరు కానున్నారని, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తేది :24.11.2024 ఆదివారం రోజున మధ్యాహ్నం 12:00 గంటలకు "రాజన్న సిరిసిల్ల జిల్లా "నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి "సంఘ శ్రేయోభిలాషులు, సమాజ శ్రేయోభిలాషులు అయిన ప్రతి ఒక్కరిని ప్రత్యేకించి ఆహ్వానిస్తున్నామని అన్నారు. సంవత్సరాల చరిత్ర కలిగిన తెలంగాణ రాష్ట్ర అర్యవైశ్య మహాసభ, జిల్లా ఆర్యవైశ్య మహాసభ లు చేసే కార్యక్రమాలు మన మంతా కలిసి ఐక మత్యంగా జరుపుకుందామని అన్నారు. ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారంల విషయంలో,వ్యాపార అభివృద్ధి విషయంలో,రాజకీయ అభివృద్ధి విషయంలో, విద్యా వైద్యం ఉపాధి సహాయం చేసే విషయంలో,సేవా కార్యక్రమాల విషయంలో, ఇంకా సంఘ అభివృద్ధిలో తమ వంతు భాద్యత వహిస్తూ, భాద్యత తీసుకున్న వారికి అండగా ఉండి, 10 మంది కి ప్రయోజనాలు కలిగించే కార్యక్రమాలు అందరం కలిసి చేస్తూ ముందుకు సాగుదామని అన్నారు. అలాగే ప్రతి ఒక్కరు ఆర్యవైశ్య మహాసభ సంఘ అభివృద్ధికి కృషి చేద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్య వైశ్య సోదర సోదరిమనులు, రాష్ట్ర ఆర్యవైశ్య ప్రముఖులు, జిల్లా ఆర్యవైశ్య ప్రముఖులు, రాజకీయ ప్రముఖులు, మిత్రులకు శ్రేయోభిలాషులకు ఇదే మా ప్రత్యేక ఆహ్వానం అని, ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని అయన ఆకాంక్షించారు.

## ఆర్యవైశ్య మహాసభ జిల్లా కార్యవర్గం ఎన్నిక...!

**ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కొల్లూరి శ్రీనివాస్, దెబ్బేటి ప్రవీణ్, బూర్ల సందీప్**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 23 (అక్షరం న్యూస్):**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కొల్లూరి శ్రీనివాస్, దెబ్బేటి ప్రవీణ్, బూర్ల సందీప్ లను నియమిస్తూ శనివారం జిల్లా అధ్యక్షులు బుస్సా దశరథం నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బుస్సా దశరథం మాట్లాడుతూ ఆదివారం నిర్వహించనున్న ఆర్యవైశ్య మహాసభ కార్యక్రమంలో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలిపారు. ఆర్గనైజింగ్ సెక్రటరీగా తమ నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు బుస్సా దశరథంకు, సభ్యులకు కొల్లూరి శ్రీనివాస్, దెబ్బేటి ప్రవీణ్, బూర్ల సందీప్ లు కృతజ్ఞతలు తెలిపారు.

## మహారాష్ట్రలో బిజెపి గెలుపుతో జెండా వద్ద నాయకుల సంబరాలు



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 23 అక్షరం న్యూస్**

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి కూటమి అఖండ మెజార్టీతో గెలిచిన శుభా సందర్భంగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు పెద్దపల్లి పట్టణ మరియు మండల శాఖ కావేట్ రాజగోపాల్ మరియు మేకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జెండా చౌరస్తాలో పటాకలు కాల్చి సీట్లు పంపిణీ చేసి విజయోత్సవ వేడుకలు చేసుకోవడం జరుగింది ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ మహారాష్ట్ర లో బిజెపి 141 సీట్లలో పోటీ చేస్తే 130 ఇట్లలో బిజెపి గెలిసి విజయ దంకా మోగించడం జరిగిందని అన్నారు కానీ కాంగ్రెస్ రెండు వందల పైచిలుకు అసెంబ్లీ స్థానంలో పోటీ చేస్తే కేవలం 16 స్థానాలతోటి సరిపెట్టుకోవడం జరిగింది ప్రస్తుతం చూసినట్లయితే పార్లమెంట్ ఎన్నికలలో కొంచెం అటు ఇటు అయినా కానీ ప్రస్తుతం మరల మోడీ హవ భారత దేశంలో కొనసాగుతుందని అనడానికి ఇది నిదర్శనం అని తెలిపారు కాంగ్రెస్ ఈ అసెంబ్లీ ఎన్నికలలో కేవలం ఒక వర్గానికి మాత్రమే కొమ్ముకాస్తూ మేనిఫెస్టో తయారుచేయడం జరిగిందని కానీ భారతీయ జనతా పార్టీ ఆదివాసీలకు వెనుకబడ్డ తరగతిలకు మధ్యతరగతి కుటుంబాలకు మేలు జరిగేల మేనిఫెస్టో తయారు చేయడమే బిజెపి గెలుపుకు కారణమైందని అన్నారు కుల విభజన పై కాంగ్రెస్ పార్టీ రాద్ధాంతం చేస్తే, దానికి దీటుగా మోడీ కుల విభజన చేస్తే ఆదివాసీలు మరియు బీసీలు మధ్యలో ఉంటాయని ఆదివాసీలకు మరియు వెనుకబడ్డ తరగతులకు మరియు ఓబీసీలు కలిసికట్టుగా ఉండాలంటే కుల విభజన చేయకూడదని కాంగ్రెస్ చేసినటువంటి అసత్య ప్రచారను తిప్పికొట్టడం జరిగిందని అజయ్ మహారాష్ట్రలో ప్రతి మహిళకు 2100 ఇవ్వడం జరుగుతున్నది ఇలాంటి అనేక సంక్షేమ పథకాలే నేడు మహారాష్ట్ర ప్రజలు మోడీ నాయకత్వానికి పట్టం కట్టడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్ తంగేడ రాజేశ్వరరావు పోల్సాని సంపత్ రావు ఒల్లే తిరుపతి వేల్పుల రమేష్ పింజర్ల రాకేష్ ఉప్పు కిరణ్ సోడా బాబు ముంజ రాజేందర్ పడాల శ్రీనివాస్ గుడ్ల సతీష్ శ్రీనివాసు యాదవ్ పలువురు పాల్గొన్నారు.

## ములుకనూరు సహకార సంఘాన్ని సందర్శించిన పరకాల ఎమ్మెల్యే



**హనుమకొండ/భీమదేవరపల్లి/23(అక్షరం న్యూస్):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు సహకార పరపతి సంఘాన్ని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి శనివారం సందర్శించారు. పరకాల నియోజకవర్గంలోని ఊకల్, కాపుల కనపర్తి, సంగెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యేతో ఉన్నారు. సంఘ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి సంఘ కార్యకలాపాలు వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా సహకార అధికారి యం. నీరజ, ఊకల్ సొసైటి అధ్యక్షులు బొమ్మెర రమేష్, కాపుల కనపర్తి సొసైటి అధ్యక్షులు దొమ్మాటి సంపత్, సంగెం సొసైటి అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి, భీమదేవరపల్లి మండల సహకార నోడల్ అధికారి రవీంద్ర, సంఘ జనరల్ మేనేజర్ యం. రాం రెడ్డి పాల్గొన్నారు.

## కలెక్టర్ ను కలిసిన జిల్లా గ్రంథాలయ చైర్మన్



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )నవంబరు 23:**
జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు శనివారం కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషతో పాటు అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ను కలిసి శాలువాలు కప్పి, పుష్ప గుచ్చాలు అందించి సన్మానించారు. అనంతరం ఈ నెల 28న జనగామ పట్టణంలో జరిగే తన ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వానించారు. కార్య క్రమంలో మాలమహానాడు రాష్ట్ర నాయకుడు తాటి కుమార్, శివ, లోనే శ్రావణ్, వడ్లకొండ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## డీజీపీ చేతులమిదిగా రివార్డ్స్ అందుకున్న జిల్లా పోలీస్ అధికారులు -అత్యధిక కన్విక్షన్ రేట్ గా జిల్లా -గంజాయి కేసు లో 11 కన్విక్షన్స్, 39 మందికి జైలు శిక్ష.



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 23.**
డిజిపి చేతుల మీదుగా జిల్లా పోలీసు అధికారులు రివార్డులు అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన రివార్డ్ మేళా లో రాష్ట్రావ్యాప్తంగా గంజాయి కేసులలో ఎక్కువ కన్విక్షన్స్ జిల్లా కు వచ్చినందుకు గాను తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ చేతులమిదిగా రివార్డ్స్ జిల్లా పోలీసు అధికారులు రివార్డులు అందుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారి సుధీర్ రాంనాథ్ కేకన్ మాట్లాడుతూ. జిల్లా లో గంజాయి కేసులకు సంబంధించి ఎక్కువ కన్విక్షన్స్ రావడం అభినందనీయం అని అన్నారు.ఒక కేసులో దొషికి శిక్ష పడాలి అంటే కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ నుండి స్టేషన్ అధికారుల వరకు సాక్షులను ప్రవేశపెట్టడంలో, దర్యాప్తు చేయడంలో ఎంతో శ్రమపడాల్సి ఉంటుంది అన్నారు. గంజాయి కేసులలో కన్విక్షన్స్ రావడంలో ప్రతిభ కనపరిచిన సిబ్బంది అధికారులకు ఎస్పీ అభినందనలు తెలిపారు.మహబూబాబాద్ రూరల్ సీఐ సరవయ్య, మరిపెడ ఎస్.ఐ సతీష్, బయ్యారం ఎస్.ఐ తిరుపతి తెలంగాణ రాష్ట్ర డీజీపీ చేతులమిదిగా రివార్డ్స్ అందుకున్నారు.

## తన మాట వినలేదని భర్తను హతమార్చిన భార్య. కేసు నమోదు- సీఐ కనకయ్య.




**నాగర్ కర్నూల్ /తెలకపల్లి/నవంబర్ 23(అక్షరం న్యూస్).**
తన మాట వినలేదనే నేపంతో కట్టుకున్న భర్తను అతి కిరాతకంగా హత్య చేసిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది నాగర్ కర్నూల్ సీఐ కనకయ్య అందించిన వివరాల ప్రకారం తెల్కపల్లి మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన మూడిండ్ల ఈశ్వరయ్య(56)ను భార్య ఎల్లమ్మ బామ్మర్ది బాలస్వామి, పెద్ద కూతురు స్వాతి, అల్లుడు మల్లేష్, మరదలు ఆశమ్మ లు కలిసి శుక్రవారం అర్ధరాత్రి విచక్షణారహితంగా ఈశ్వరయ్యను గొడ్డళ్లతో నరికి అతి దారుణంగా హత్య చేసినట్లు సీఐ తెలిపారు. గ్రామంలో సర్వే నెంబర్ 300 లో మృతునికి 2 ఎకరాల 14 గుంటల పొలం ఉండడంతో ఆ పొలాన్ని అమ్మి ఇల్లు కట్టుకునేందుకు తన ముగ్గురి కూతుళ్లకు పెళ్లి చేసేందుకు మృతుడు ప్రయత్నించగా మృతుని భార్య, బామ్మర్ది పెద్దకూతురు అల్లుడు ఒప్పుకోక ఈశ్వరయ్య పై కోపం పెంచుకొని హత్యకు. పాల్పడినట్లు సిఐ కనకయ్య తెలిపారు మృతుని చెల్లెలు నిర్మల ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కనకయ్య తెలిపారు. వ్యక్తి దారుణ హత్యతో గ్రామంలో విషాదఛయాలు అలముకున్నాయి.ఫోటో రైట్ అప్. భార్య బామ్మర్ది పెద్ద కూతురు అల్లుడు చేతిలో దారుణ హత్యకు గురైన ఈశ్వరయ్య.

# మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతికి తరలి రండి...

## మా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బొడ్డుపల్లి ఉపేంద్రం.

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 23.**
మా అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావుపూలే 134వ వర్ధంతి వేడుకలు నేడు జిల్లా కేంద్రంలో జరగనుందని దీనికి అందరూ తరలిరావాలని మా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బొడ్డుపల్లి ఉపేంద్రం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్ధంతి వేధిక మహాత్మా పూలే జంక్షన్. జిల్లా కేంద్రంలోని ఇల్లందు బైపాస్ రోడ్. ఉదయం 7 గంటలకు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులం పేరుతో తరతరాలుగా అణచివేతకు గురవుతున్న బడుగు బలహీనవర్గాల ప్రజలకు తాను అండగా నిలిచాడు. అందరికీ చదువు ఎంతో అవసరమని పాఠశాలలను రూపొందించారు.అందరికీ చదువు ఎంతో అవసరమని పాఠశాలలను రూపొందించారు. స్త్రీలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడు. భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడాడు. అతను ఎవరో కాదు జ్యోతిరావుపూలే.. ఈ మహాత్ముడు శారీరకంగా అందరికీ దూరమై నేటికి 134ఏళ్లు. ఈ సందర్భంగా ఆయన జీవిత చరిత్రను గురించి ఇప్పుడు తెలుసుకుందాం.సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడైన జ్యోతీరావ్ గోవిందరావ్ ఫులే మహారాష్ట్ర లోని సతారా జిల్లాలోని వ్యవసాయ కుటుంబంలో 1827 ఏప్రిల్ 11న జన్మించాడు. ఈ?యన ఏడాదిలోపే పూలే తల్లి మరణించింది.ఆయన తండ్రి గోవిందరావు కూరగాయలు అమ్మి వారి కుటుంబాన్ని పోషించేవాడు. కాలక్రమేణా భారతదేశంలో పీష్వా పరిపాలన ప్రారంభం అయింది. దీంతో ఆ కాలంలో కూరగాయల వ్యాపారం మానేసి పూల వ్యాపారం మొదలు పెట్టాడు పూలే తండ్రి. అలా పూల వ్యాపారం చేస్తూ ఉండడం వలన వారి ఇంటి పేరు పూలే గా మారింది. 7 సంవత్సరాల వయస్సులో ఫూలే ఒక మరాఠీ పాఠశాలలో చేరి తన ప్రాథమిక విద్యనభ్యాసాన్ని ప్రారంభించాడు. కొన్ని రోజులకు చదువును మానేసి తన తండ్రికి వ్యవసాయంలో సాయం చూస్తూ ఉండేవాడు. పనులు ముగించుకుని రాత్రి పూట లాంతరు ముందు కూర్చుని చదువుకునేవారు పూలే. అది గమనించిన ఒక ముస్లిం టీచర్, మరో క్రైస్తవ పెద్ద మనిషి పూలే తండ్రితో మాట్లాడి తన చదువును తిరిగి కొనసాగించేలా ఒప్పించారు. 1841లో స్కాటిష్ మిషన్ పూణేలో నడుపుతున్న పాఠశాలలో చేర్పించాడు.తన చదువును కొనసాగిస్తున్న సమయంలోనే అంటే పూలే 13వ ఏట 9ఏళ్ల సావిత్రి బాయితో వివాహం జరిపించారు. తన చదువులు పూర్తి చేసుకున్న అనంతరం పూల వ్యాపారం చేస్తూ తన కుటుంబాన్ని పోషించుకునేవారు. 1848లో జరిగిన ఒక సంఘటన పూలేని గాయపర్చింది. దీంతో పూలే అప్పటి నుంచి వివక్షపై పోరాడాలని నిశ్చయించుకున్నాడు. దాంతోపాటు సమాజంలో స్త్రీలు విద్యావంతులు కావాలనే నిర్ణయానికొచ్చాడు. తన భార్య సావిత్రిబాయి పూలేని పాఠశాలకు పంపించాడు. 1948లో మొట్టమొదటి బాలికల పాఠశాలను స్థాపించాడు. ఆయన స్థాపించిన పాఠశాలలో అన్ని కులాల వారికి ప్రవేశం కల్పించాడు. అతను తక్కువ కులానికి చెందినవారు కావడంతో ఆ పాఠశాలలో విద్యను బోధించడానికి ఎవరూ ముందుకు రాలేదు. దాంతో తన భార్య సావిత్రి బాయి పూలేని ఆ పాఠశాలకు మొదటి మహిళా ఉపాధాయురాలిగా నియమించాడు. పాఠశాలను నడిపించడానికి ఎన్ని ఇబ్బందులు వచ్చినా కాస్తకూడా వెనక్కి తగ్గకుండా పాఠశాలను నడిపించాడు. క్రమంగా పాఠశాలకు ఆదరణ పెరగడంతో 1851–52లో మరో రెండు పాఠశాలలను ప్రారంభించారు.ఆనాడు సమాజంలో బాల్య వివాహాలు ఎక్కువగా జరిగేవి. చిన్న పిల్లలని ముసలివారికిచ్చి పెళ్ళి చేయడం వల్ల చిన్నతనంలోనే మహిళలు వితంతువులయ్యేవారు. దీంతో వితంతు వివాహాలను చేయాలని ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చాడు.1853లో వితంతు మహిళల అనాథ శిశువుల కోసం సేవాసదనం ప్రారంభించాడు. అంతేకాక వింతంతువుగా మారిన గర్భిణీ స్త్రీల కోసం 1864లో "బాలహత్య ప్రధిబంధక్ గృహ" స్థాపించాడు. 1872లో ఈ కేంద్రంలో జన్మించిన ఒక బ్రాహ్మణ వితంతువు కుమారుణ్ణి పూలే దత్తత తీసుకున్నాడు. 1873 సెప్టెంబరు 24న సత్య శోధక సమాజాన్ని పూలే స్థాపించాడు. 1871 సత్యశోధక సమాజం తరపున 'దీనబంధు' వార పత్రిక ప్రారంభించాడు. 1880లో భారత ట్రేడ్ యూనియన్ ఉద్యమ పితామహుడు లోఖాండేతో కలసి రైతులను, కార్మికులను సంఘటితం చేసేందుకు ప్రయత్నించాడు. సమాజానికి ఇన్ని మంచి మంచిపనులను చేసిన ఆయన దీర్ఘకాల జబ్బుతో బాధపడుతూ 1890 నవంబరు 28న తన తుది శ్వాస విడిచాడు.ఆ మహనీయుల స్ఫూర్తితో వారిని స్మరించుకుంటూ ముందుకు సాగుదాం అని పిలుపునిచ్చారు.




# లప్రభుత్వ పథకాల అమలుపై కళాజాతా ద్వారా ప్రజలకు అవగాహన



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)నవంబరు 23:**
ప్రజా పాలన విజయోత్సవాలను పురస్కరించుకుని కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు శనివారం మండలంలోని గోవర్ధనగిరి, కోమల్ల, కంచనపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ప్రజలకు కళాజాతా ద్వారా అవగాహన కల్పించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ, మహిళలకు వడ్డీలేని రుణాలు, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన తదితర ప్రభుత్వ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు కళాజాతా ద్వారా ఆటపాటలతో ప్రజలకు అవగాహన కల్పించడానికి నిర్వహిం చిన కార్యక్రమాలు ప్రజలను అలరించాయి. కార్యక్రమంలో కళాకారులు జనగామ శంకర్, పినమల సాంబయ్య, గడిపె బాలయ్య, భావండ్లపల్లి చిరంజీవి, తిప్పర్తి శ్రీనివాసులు, ఎడవెల్లి విజయ, ముక్కెర సంపత్ కుమార్, బొమ్మెర రవి తదితరులు

## జిల్లా స్థాయి క్రీడాకారిణి అభినందించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ -23 అక్షరం న్యూస్‌బీ**
జిల్లా స్థాయి క్రీడాకారిణి తుమ్మల మనోజ్ఞ ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు.ధర్మారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల 9వ తరగతి చదువుతున్న తుమ్మల మనోజ్ఞ అనే విద్యార్థి ఎస్.జి.ఎఫ్ అండర్ 17 జాతీయస్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని, జాతీయ స్థాయి పోటీలు డిసెంబర్ 6 నుంచి 10వ తేదీ వరకు జమ్మూ కాశ్మీర్ లోని జమ్మూలో తెలంగాణ రాష్ట్ర తరఫున మనోజ్ఞ పాల్గొంటుంది. ఈ సందర్భంగా శనివారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష విద్యార్థిని శాలువాతో సత్కరించి అభినందించారు . ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి విద్యార్థికి అవసరమైన స్పోర్ట్స్ కిట్ అందిస్తామని తెలిపారు. విద్యార్థిని అభినందిస్తూ జాతీయస్థాయిలో తెలంగాణ రాష్ట్రానికి పథకం తీసుకురావాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఈరవేని రాజ్ కుమార్ ,వ్యాయామ ఉపాధ్యాయులు బైకని కొమురయ్య, మేకల సంజీవరావు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే వేగవంతం చేయాలి,

## వరి కొనుగోళ్లను పర్యవేక్షించాలి. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ నవంబర్ 23 (అక్షరం న్యూస్ )**
గ్రామాల్లో మున్సిపాలిటీలలో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను వేగవంతం చేయాలని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో శనివారం సాయంత్రం కలెక్టర్ బాదావత్ సంతోష్ వరి ధాన్యం, పత్తి కొనుగోళ్లు, సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేపై ఆర్డీవోలు, తాహసిల్దార్లు, ఎంపీడీవోలతో గూగుల్ మీట్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...నాగర్ కర్నూల్ జిల్లాలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటిదాకా ఎన్ని క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశారని సివిల్ సప్లై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రాలలో అవసరమైనన్ని టార్పాలిను, ప్యాడి క్లీనర్స్ ,డిజిటల్ మెకో మీటరు, తదితర అవసరాలపై చర్చించారు.మండల స్థాయిలో తాహసిల్దార్లు, ఎంపీడీవోలు తప్పనిసరిగా కొనుగోలు కేంద్రాలను సందర్శించి, వరి కొనుగోళ్లను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా జిల్లాలో కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. జిల్లాలోని గ్రామస్థాయిలో మండలాల వారీగా సామాజిక సర్వే ప్రక్రియ ఎంతవరకు వచ్చిందని ప్రశ్నించారు. సర్వే సమగ్ర వివరాల డాటా ఎంట్రీనీ ఆపరేటర్ల తో డాటా ఎంట్రీ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని సూచించారు.డేటా ఎంట్రీ కోసం అవసరమైనన్ని కంప్యూటర్లు ఉన్నాయా,డాటా ఎంట్రీ ఏన్యూమరేటర్ సమక్షంలో ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తగా జరగాలని, తెలియజేశారు.సర్వే పూర్తి వివరాలపై డీపీఓ నివేదికను కోరారు. సర్వే పూర్తిచేసిన ఫారాల భద్రత స్టోరేజ్ పై ఎంపీడీవో, కమిషనర్ లు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ కే సీతారామారావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు...!

### డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడిన 05 గురికి జైలు శిక్ష,19 మందికి జరిగిన.
### వేములవాడ పట్టణ సి.ఐ వీరప్రసాద్.




**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ – 23 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 24 మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు శనివారం కోర్టులో ప్రవేశపెట్టగా 24 మందిలో ముగ్గురికి ఒక రోజు జైలు శిక్ష,1000 రూపాయల జరిమాన,ఇద్దరికి రెండు రోజుల జైలు శిక్ష,1500 రూపాయల జరిమాన,19 మందికి ఒక్కక్కరికి 1500 రూపాయల జరిమాన విధిస్తు వేములవాడ మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి శనివారం రోజున తీర్పు వెల్లడించినట్లు టౌన్ సి.ఐ శనివారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు.వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ సి.ఐ ,ట్రాఫిక్ ఎస్.ఐ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ...ప్రతి రోజు పట్టణ ప్పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నాణ్యమైన ఆహారాన్ని మాత్రమే పిల్లలకు అందించాలి
## ...... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### హాస్టల్స్ టైమింగ్స్ కట్టుదిట్టంగా అనుసరించాలి
### పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి
### రెసిడెన్షియల్ హాస్టిల్స్ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ –23 అక్షరం న్యూస్**



జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ హాస్టల్స్ లో చదువుతున్న పిల్లలకు నాణ్యమైన ఆహారం మాత్రమే అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రెసిడెన్షియల్ హాస్టిల్స్ పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రస్తుతం రెసిడెన్షియల్ హాస్టల్స్ పై అందరి దృష్టి ఉందని, అక్కడ చిన్న సమస్య వచ్చినా పెద్దగా చూపించే ప్రయత్నాలు జరుగుతాయి కాబట్టి అధికారులు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. మంథని లో జరిగిన ఫుడ్ పాయిజినింగ్ వంటి సంఘటనలు మరో సారి పునరావృతం కాకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. పిల్లలకు అందించే ఆహారం పట్ల పూర్తి జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ప్రతి పూట వేడి వేడి ఆహారం మాత్రమే అందించాలని, నిల్వ చేసిన ఆహారం అందించవద్దని అన్నారు. వాతావరణం మారుతున్న నేపథ్యంలో పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. నారాయణపేట జిల్లాలో జరిగిన ఫుడ్ పాయిజన్ కేసుల వల్ల జిల్లా విద్యాశాఖ అధికారి కూడా సస్పెండ్ అయ్యారని, ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని పని చేయాలని కలెక్టర్ తెలిపారు. స్థానికంగా ఉన్న అధికారులతో పిల్లల ఆరోగ్యం ఎప్పటికప్పుడు పరీక్షిస్తూ ఉండాలని కలెక్టర్ సూచించారు. ముత్తారం లో డంపింగ్ యార్డ్ చెత్త కాల బెట్టడం వల్ల పాఠశాల విద్యార్థులకు అస్వస్థతకు గురయ్యారని, ఇటువంటి పరిస్థితులు వేరే ఏదైనా పాఠశాల దగ్గర ఉన్నాయో గమనించి నివారణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. హాస్టల్స్ టైమింగ్ కట్టుదిట్టంగా అనుసరించాలని కలెక్టర్ తెలిపారు. హాస్టల్స్ లో ఏదైనా మరమ్మత్తులు చేయాల్సి ఉంటే ప్రతిపాదనలు అందించాలని అన్నారు. హాస్టల్స్ లో పిల్లలకు అందించే ఆహారం నాణ్యతను ఒకటికి రెండుసార్లు పరిశీలించి అందజేయాలని, ఎక్కడ కూడా నాణ్యత అంశంలో రాజీ పడవద్దని కలెక్టర్ తెలిపారు. నాణ్యమైన ఆహార పదార్థాలు సరఫరా చేయని పక్షంలో వెంటనే వాటిని రిజెక్ట్ చేస్తూ సదరు కాంట్రాక్టర్ కు లేఖ రాయాలని కలెక్టర్ తెలిపారు. హాస్టల్స్ కు సరఫరా చేసే గుడ్డు యొక్క సైజ్ , నాణ్యత పరిశీలించి తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత బీసీ వెల్ఫేర్ అధికారి రంగా రెడ్డి,జిల్లాలోని అందరూ హాస్టల్ వార్డెన్స్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సంఘంలో అవినీతి..
## సభ్యుల సొమ్ము స్వాహా

### విచారణ చేపట్టిన జిల్లా అధికారులు
### మండల ఐకెపి అధికారుల పర్యవేక్షణ లోపం




**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 23(అక్షరం న్యూస్):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలో ఐకెపి సింధు గ్రామైక్యలోని భవాని సంఘంలో భారీ అవినీతి బయట పడింది.సభ్యులు తీసుకున్న అప్పు బ్యాంకులో జమ చేస్తానని చెప్పి తీసుకున్న సంఘం లీడర్ మౌటం దేవకి పది నెలలుగా జమ చేయకుండా సొంతానికి వాడుకున్నారు. ఈ మొత్తం సుమారు రూ. 5 లక్షల పైగా ఉంటుందని తెలుస్తుంది. ఆలస్యంగా గ్రహించిన సభ్యులు నిలదీయడంతో గొడవ జరిగింది. ఈ గొడవలో ఓ మహిళ సభ్యురాలు చెవుకి తీవ్ర గాయమైంది. భవాని మహిళా సంఘం సభ్యులు కలిసి సంఘంలో జరిగిన అవినీతిపై మండల ఐకెపి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. విచారణ చేపట్టిన అధికారులు సుమారు రూ. 5లక్షలకు పైగా అవినీతి జరిగిందని గుర్తించారు. సభ్యుల సొమ్ము రికవరికి ఆదేశించి బ్యాంకులో జమ చేయాలని లీడర్ కు చెప్పారు. ఆమె వినకపోవడంతో మరోసారి సీబీవో ఆడిటర్ రమాతార, బ్యాంకు లింకేజీ డీపీఎం దాసు విచారణ చేసి అవినీతి చోటుచేసుకుందని తేల్చారు. అవినీతికి పాల్పడ్డ వారి నుండి సభ్యుల సొమ్ము తిరిగి రాబట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారు. కాగా బ్యాంకులో డబ్బులు జమ చేస్తున్నారా? లేదా అని చూడకుండా బ్యాంకులో జమ చేసినట్లు వివోఏ రికార్డులలో నమోదు చేసుకోవడంపై ఐకెపి సిబ్బంది అలసత్వానికి నిదర్శనం. ఈ పరిస్థితి చాలా గ్రామాల్లో ఐకెపి మహిళ సంఘాల్లో నెలకొని ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి గ్రామైక్య సంఘ సభ్యుల సొమ్ముకు భద్రత కల్పించాలని పలువురు కోరుతున్నారు. కాగా జరిగిన గొడవపై గాయపడ్డ మహిళా సభ్యురాలు సంఘం లీడర్ పై స్థానిక ముల్కనూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

భవాని సంఘం అక్రమాలపై విచారణ చేపట్టాం కమ్యూనిటీ కోఆర్డినేటర్ బాల సుందర్
భవాని మహిళా సంఘం గ్రూప్ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి విచారణ చేపట్టాం. సంఘం లీడర్ డబ్బులు బ్యాంకులో జమ చేయకుండా సొంతానికి వాడుకుంది నిజమే.సంఘానికి సంబంధించిన లెక్కల్లో

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం సిద్ధం

### –సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి చొరవ... ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి.

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 22.**
జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్నట్లు ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి
తెలంగాణ ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని టీఎస్ జేయు రాష్ట్ర నేతలతో కలసిన మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చిర్రగోని ఉదయ్ ధీర్ శనివారం హైదరాబాదులో వారిని కలిశారు.జర్నలిస్టులందరికీ సంక్షేమ పథకాలను అంద చేయాలని,జర్నలిస్ట్ సంక్షేమ పథకాలకు, అక్రిడేషన్ కార్డులకు లింకు పెట్టవద్దని,ప్రభుత్వ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. అన్ని జర్నలిస్ట్ యూనియన్లకు అక్రిడేషన్ కమిటీలో భాగస్వామ్యం కల్పించాలని వారు కోరారు. నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (ఇండియా) ఎన్ యుజె(ఐ) జాతీయ ఉపాధ్యక్షులు నారగౌని పురుషోత్తం, టీఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, కోశాధికారి పాపని నాగరాజు, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చిర్రగోని ఉదయ్ ధీర్ లు ఆయనను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇల్లు ఇల్లా స్థలాల సమస్యలను సైతం పరిష్కరిస్తామని చెప్పారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకుంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా టీఎస్ జేయు నేతలు మాట్లాడుతూ తెలంగాణలో జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని కోరారు. జర్నలిస్టుల వృత్తి భద్రత, హక్కులను కాపాడడం ప్రభుత్వ బాధ్యతని వారు అన్నారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, బెదిరింపులు వంటి అనేక సమస్యలను నివారించాలని వారు కోరారు. ముఖ్యంగా జర్నలిస్టుల సంక్షేమ పథకాలకు అక్రిడిటేషన్ లింకును తీసివేయాలని, ప్రస్తుత పరిస్థితుల్లో అక్రిడిటేషన్ కార్డులు పొందని అనేక మంది జర్నలిస్టులు తమ వృత్తి సేవలను కొనసాగించడంలో తీవ్రమైన ఆర్థిక వృత్తిపరమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. జర్నలిస్టుల సంక్షేమ పథకాలు ప్రతి జర్నలిస్టుకు అదే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా జర్నలిస్టులపై దాడుల నివారణ కోసం కమిటీలను నియమించాలని, బాధితులకు న్యాయం అందించడానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, రాష్ట్ర స్థాయిలో కమిటీలను పునరుద్ధరించాలని వారు కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల, స్థలాలు కేటాయించడంలో ప్రస్తుత యూనియన్ల ఆధ్వర్యంలో నిర్వహించే సంఘాలకు మాత్రమే కాకుండా ప్రభుత్వం స్వయంగా జర్నలిస్టుల నుంచి దరఖాస్తులు



స్వీకరించి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. అనేక సంవత్సరాలుగా చిన్న పత్రికలకు ఎంప్యానల్ మెంట్ జరగకపోవడం వల్ల చిన్న పత్రికల యజమానులు (వీరంతా జర్నలిస్టులే) తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే చిన్న పత్రికలకు ఎంప్యానల్ మెంట్ చేయాలని వారు కోరారు. తెలంగాణ ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, చిన్న పత్రికలు, మీడియాకు ఆర్థిక సాయం అందించడానికి ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని కోరారు. జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక ఆరోగ్య బీమా పథకం రూపొందించాలని వారు కోరారు. గత ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టామని చెబుతున్నది ఈ నేపథ్యంలో జర్నలిస్టుల సంక్షేమానికి గత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై సమగ్ర నివేదికతో శ్వేత పత్రం విడుదల చేయాలని వారు కోరారు. జర్నలిస్టుల వృత్తి నిర్వహణలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నారని, వార్తల సేకరణలో ప్రమాదకర పరిస్థితులు, ఆరోగ్య ప్రమాదాలు, వృత్తి సంబంధిత బెదిరింపులకు గురవుతున్నారని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కాపాడడానికి ప్రత్యేక ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలన్నారు. ఈ పథకం ద్వారా జర్నలిస్టుల ఆసుపత్రి చికిత్సలు, ప్రమాద బీమా, ఆరోగ్య సంబంధిత సహాయాలు పొంద గలగాలని, జర్నలిస్టుల సురక్షిత భవిష్యత్తు కోసం ఈ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. ఈ డిమాండ్లను కమిటీ దృష్టికి తీసుకువెళ్లి అమలు చేసేందుకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారని వారు తెలిపారు.

# జిల్లాని రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంచేందుకు కృషి చేయాలి.

### -విద్యార్థులకు అద్భుతమైన బోధనలు అందించాలి.



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 23.**
పదవ తరగతి పరీక్షల్లో జిల్లాని రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ దిశా నిర్దేశం చేశారు.శనివారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రవీందర్ రెడ్డి,తో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని విద్యాసంస్థలలో అత్యుత్తమమైన బోధనలు అందించడానికి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి సబ్జెక్టుల వారిగా అర్థమయ్యే రీతిలో బోధించాలని, విద్యార్థి యొక్క చదువు, వ్యక్తిగత విషయాలపై దృష్టి పెట్టాలని, వారి హాజరు శాతాన్ని 100% వచ్చే వరకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని ,వారి యొక్క మేధస్సును వెలికి తీసేందుకు నూతన ఆవిష్కరణలకు వారిని ప్రేరేపించాలని, ప్రతి సబ్జెక్టులో పిల్లలు పట్టు సాధించేందుకు పక్కా ప్రణాళికతో ప్రధానోపాధ్యాయులు ముందుకు సాగాలన్నారు, విద్యతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత, మానసిక స్థితిగతులపై ప్రత్యేక తరగతులు %ఐవీడిఎూ% వారి సహకారంతో నిర్వహించాలని, సూచించారు , పిల్లలు పాఠశాలలకు క్రమం తప్పకుండా హాజరయ్యేందుకు కృషి చేయాలని షెడ్యూలు ప్రకారం పేరెంట్స్ మీటింగ్స్ ఏర్పాటు చేయాలన్నారు, మధ్యాహ్న భోజన సమయంలో రుచికరమైన భోజనం అందించేందుకు చర్యలు తీసుకోవాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా వంట సిబ్బంది భోజనాలు సిద్ధం చేయాలని,స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని, మరుగుదొడ్లు పరిశు భ్రంగా ఉంచుకోవాలని, నిరంతరం విద్యుత్తు సదుపాయం ఉండేలా చూసుకోవాలని, వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, ఆర్ బి ఎస్ కే క్యాంపులు నిర్వహించాలని, సూచించారు,సమాజానికి భావి భారత పౌరులను అందించే మహోన్నతమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అన్నారు,మండలాల ప్రత్యేక అధికారులను అన్ని పాఠశాలలు,వసతి గృహాలలో అందిస్తున్న సేవలపై నిత్యం సమీక్షలు, తనిఖీలు చేయడం జరుగుతుందని అన్నారు,ఈ సమావేశంలో ఎంఈఓ లు ప్రోగ్రాం ఆఫీసర్స్ అప్పారావు, చంద్రశేఖర్ ఆజాద్, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలి

### రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు.



**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 23 అక్షరం న్యూస్బీ**
ఫైబర్ ఎయిర్టెల్ నెట్ ద్వారా వినియోగదారులకు సేవలు అందించాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం రాత్రి పెద్దపల్లి పట్టణంలో ఎయిర్టెల్ ఎక్స్ స్ట్రీమ్ ఫైబర్ నెట్వర్క్ ను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు గ్రామ గ్రామాన ఫైబర్ నెట్వర్క్ సేవలందించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఇంటిలో నెట్ ద్వారా వివిధ కార్యక్రమాలు మరియు ఆన్లైన్ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందని స్పష్టం చేశారు. వినియోదారులకు ఎక్కువ సేవలు అందించి తక్కువ ధరకు కనెక్షన్లు ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఫైబర్ నెట్ నిర్వాహకులు పిల్లి శేఖర్ మాట్లాడుతూ వినియోగదారులకు తక్కువ ధరలో అనగా 2500 రూటర్ తోపాటు కనెక్షన్ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. హై స్పీడ్ లో ఈ నెట్వర్క్ పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అట్లూరి లక్ష్మణ్ కుమార్, తోపాటు ఫణిందర్, వెంకటేష్ ,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి ఆవరణంలో ధరల పట్టికను ప్రదర్శించాలి.

### –నిబంధనలు మీరితే చర్యలు తీసుకుంటాం... జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మురళిధర్.



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 23,**
ఆసుపత్రి ఆవరణములో ధరల పట్టికలు ప్రదర్శించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మురళిధర్ సూచించారు.శనివారం జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రైవేట్ హాస్పిటల్లను తనిఖీ చేశారు.ఈ సందర్భం గా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ప్రతి హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు ఆసుపత్రి ఆవరణలో ధరల పట్టికను ప్రదర్శించాలని, ఫైర్ సేఫ్టీ మెజర్స్ కు సంభందించిన పరికరాలను అమర్చుకోవాలని జిల్లాలో క్రమం తప్పకుండ తనికీలు చేపట్టడం జరుగుతుందని, ఎవరైనా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం గా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యలయం లో నమోధు చేయించుకోవాలని ఏమైనా పొరపాట్లు తనికీల లో గుర్తిస్తే చర్యలు తీసుకుంటుమని తెలిపారు. తనికీలో డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలి

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)**
నవంబరు 23: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన మధ్యాహ్న బోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పొదల లవకుమార్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను పాటించకుండ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై సత్వర చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజనంకు సం బంధించి మెస్ బిల్లులు పెంచడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని. లేని యెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రంను ఎంఇవో రఘునందన్ రెడ్డికి అందజేశారు.కార్యక్రమంలో ఎస్ఎస్ఐఐ నాయకులు అక్షిత్, రమేష్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులపై పోలీసుల దాడి

## మద్యం సీజ్.. ఒకరిపై కేసు నమోదు



**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 23(అక్షరం న్యూస్):**


హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామంలో ముల్కనూర్ పోలీసులు శనివారం బెల్టు షాపులపై దాడి చేసి మద్యాన్ని పట్టుకొని, సీజ్ చేశారు. గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా బెల్ట్ షాపులలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు ముల్కనూర్ పోలీసులు బెల్టు షాపులపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో గ్రామానికి చెందిన ఒకరిపై కేసు నమోదు చేసి, రూ.3400 విలువ గల మద్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై సాయిబాబు తెలిపారు. ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమతులు లేకుండా బెల్ట్ షాపులు నిర్వహిస్తూ అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ముల్కనూర్ ఎస్సై సాయిబాబు హెచ్చరించారు.

# 38 వ వార్డు లో లబ్ధిదారుకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

## -పంపిణీ చేసిన కాంగ్రెస్ వార్డ్ ఇంచార్జ్ పిట్టల శ్రీకాంత్

**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ నవంబర్ 23 (అక్షరం న్యూస్):**

సిరిసిల్ల పట్టణం 38వ వార్డులో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్ధిధారైనా నరబోయిన నవీన్ కుమార్ కు 60 వేల రూపాయల చెక్కును 38వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పిట్టల శ్రీకాంత్ అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ లో ప్రజాపాలన అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డికి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ 38 వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పిట్టల శ్రీకాంత్, ఈగ రాజు, మెర్గు సుధాకర్, కొండి శంకర్, బైరి బాను, నూనె తులసి దాస్, కుమ్మర వేణి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# మట్టి టిప్పర్ బోల్తా.. తప్పిన ముప్పు



**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 23(అక్షరం న్యూస్):**

మట్టిలోడుతో వెళ్తున్న టిప్పర్ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటన మండలంలోని రాంనగర్ గ్రామ సమీపంలో శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. హుస్నాబాద్ నుంచి హనుమకొండ వైపు మట్టిలోడుతో వెళ్తున్న డి బి ఎల్ కంపెనీకి చెందిన టిప్పర్ రాంనగర్ గ్రామ సమీపంలో అదుపుతప్పి బోల్తా పడింది. డ్రైవర్ అతివేగంగా టిప్పర్ ను నడపడం వల్లే ప్రమాదం చోటుచేసుకుందని స్థానికులు చెబుతున్నారు. కాగా డిబిఎల్ కంపెనీకి చెందిన టిప్పర్లు అతివేగంతో మట్టిని తరలిస్తున్నారని, వాటిపై అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం పట్టివేత





రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -23(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలం నామపూర్ గ్రామ శివారులో వద్ద అక్రమంగా ఆటోలో తరలిస్తున్న 5 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని, అదే విధంగాఅవునూర్ గ్రామానికి చెందిన అనరాశి రాజేష్ అనే వ్యక్తి 7 క్వింటాళ్ల బియ్యాన్ని వేరు వేరు ఆటోలలోతరలిస్తూన్న బియ్యం ను, వారిరువురిని పట్టుకున్నట్లు ఎస్ ఐ తెలిపారు. వారి వద్ద నుండి . ఆటోలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు ఎస్ ఐ గణేష్ ఒక ప్రకటన లో తెలిపారు . తెలంగాణ ప్రభుత్వం పేదలకు పంచాల్సిన ఉచిత పీడీఎస్? బియ్యాన్ని అక్రమార్కులు పక్కదోవ పట్టిస్తున్నారని.. అక్రమ వ్యాపారాలు చేపడితే.. కఠినంగా శిక్షిస్తామని వారు హెచ్చరించారు.

# రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కరపత్రం ఆవిష్కరణ

**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 23(అక్షరం న్యూస్):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కరపత్రాన్ని శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ మాట్లాడుతూ ఈనెల 26 న భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని హుస్నాబాద్ లో తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంబేద్కర్ పేరు పై విజ్ఞాన కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ విగ్రహాలు ధ్వంసం చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యపరిచే విధంగా కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం, రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు, రాష్ట్ర కార్యదర్శులు తొందూరి ఎల్లన్న, కండె సుధాకర్, సీనియర్ నాయకులు ద్యాగల సారయ్య, చెప్యాల ప్రభాకర్, ఎదులాపురం తిరుపతి, సాతూరి రాజమౌళి, మేక రమేష్, రేణికుంట్ల బిక్షపతి, మాట్ల వెంకటస్వామి, ఎల్తూరి ప్రేమ్ రాజ్, బొల్లంపల్లి రాజు, కొమ్ముల రవీందర్, తాళ్లపల్లి మధుకర్, తాడూరి చిరంజీవి, వేముల జగదీష్, నల్లగొండ మురళి, ఎర్ర కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



# అజీర్ పండ్లు ఎక్కువగా తింటున్నారా? అయితే చాలా ప్రమాదం..!



అంజీర్‌లో ఉండే ఆక్సిలేట్ శరీరంలో కాల్షియంను సంగ్రహించడం వల్ల కాల్షియం కొరత ఏర్పడే అవకాశం ఉంటుంది. అంజీర్ తినడం వల్ల శరీరంలో సల్ఫైట్ పెరుగుతుంది.దాంతో మైగ్రెయిన్ ఎటాక్ రావచ్చు. అయితే, ఇది అంజీర్ అతిగా తినడం వల్లే వస్తుందని చెబుతున్నారు. అంజీర్‌తో కలిగే ఈ దుష్పరిణామాలు వాటిని అతిగా తిన్నప్పుడే ఉంటాయి.ఏదైనా ఎలర్జీ సమస్యలతో బాధపడేవాళ్లు అంజీర్ తినకూడదు. అంజీర్ తినడం వల్ల వాటి గింజలు పేగులలో చిక్కుకుంటాయి. ఇవి లివర్‌ను దెబ్బతీసే ప్రమాదం కూడా లేకపోలేదు అంటున్నారు నిపుణులు. అంజీర్ అతిగా తినడం వల్ల పళ్లలో కీటాణువులు రావచ్చు. అందుకే మితంగా తీసుకోవడం అలవాటు చేసుకోవాలంటున్నారు నిపుణులు.అంజీర్‌లో షుగర్ కంటెంట్ ఉంటుంది. అందుకే అతిగా తింటే మధుమేహం వ్యాధిగ్రస్థులకు మంచిది కాదు. ఐరన్ పుష్కలంగా ఉండే అంజీర్ తినడం వల్ల ఆరోగ్యపరంగా ప్రయోజనాలతో పాటు నష్టాలు కూడా ఉన్నాయి.అంజీర్ అతిగా తింటే, వాటిలో పీచు పదార్థం కారణంగా గ్యాస్, ఉబ్బరం ఏర్పడుతుంది. సర్జరీ తర్వాత అంజీర్ తింటే, స్టమక్ బ్లీడింగ్ రిస్క్ పెరుగుతుంది. అంజీర్‌లో చక్కెర శాతం ఎక్కువగా ఉంటుంది. వీటిని ఎక్కువగా తింటే షుగర్ పేషెంట్ల ఆరోగ్యం దెబ్బతినవచ్చు.అలర్జీ సమస్యలు ఉన్నవారు అంజీర్ అస్సలు తినకూడదు. ఏదైనా సర్జరీ చేయించుకున్న వ్యక్తులు వీటిని తినే ముందు వైద్య నిపుణుల సలహా తీసుకోవడం మంచిది. కిడ్నీ సమస్యలు ఉన్నవారు కూడా ఇదే రూల్ ఫాలో అవ్వాలి. డయాబెటిస్ రోగులు అంజీర్‌ను లిమిటెడ్‌గా తినాలి.

# గుడ్లు ఆరోగ్యమే కాదు.. రుచికరం కూడా.. గుడ్లతో యూనిక్ రెసిపీస్..



కొందరు గుడ్లను తినేందుకు ఇష్టపడరు. కేలరీలకు భయపడుతుంటారు. ఒక గుడ్డులో 78 కేలరీలు.. అంటే సుమారు 6 గ్రాముల ప్రోటీన్ ఉంటాయి. ఇది కండర బలంగా తయారు కావడానకి ఉపయోగపడుతుంటాయి.తక్కువ సమయంలో తయారు చేయగల కొన్ని సూపర్ ఈజీ గుడ్డు వంటకాలు ఎలా చేసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం..క్లాసిక్ గిలకొట్టిన గుడ్లు: క్లాసిక్ గిలకొట్టిన గుడ్డు చేయడానికి, మీకు 1 పెద్ద గుడ్డు, 1/2 గుడ్డు తెలుపు, 1 స్పూన్ అదనపు పచ్చి ఆలివ్ నూనె, 4 వెల్లుల్లి లవంగాలు, 2 పచ్చి మిరపకాయలు, ఉప్పు, మిరియాలు అవసరం. పాన్ వేడి చేసి, నూనె వేసి, అందులో కొన్ని వెల్లుల్లి , పచ్చి మిరపకాయలు వేసి.. గుడ్డు పగలగొట్టి, గుడ్డులోని తెల్లసొనతోపాటు ఉప్పు, మిరియాలు జోడించండి. దీన్ని బాగా ఉడికించి ఆనందించండి. ఈ వంటకం 170 కేలరీలను కలిగి ఉంటుంది.గిలకొట్టిన గుడ్లు: ఈ గుడ్డు వంటకాన్ని సులభంగా తయారు చేయవచ్చు, కేవలం ఒక ఉడికించిన గుడ్డు తీసుకోండి. ఒక గిన్నెలో పచ్చసొనను వేరు చేసి, తరిగిన క్యాప్సికమ్, పచ్చిమిర్చి, ఉల్లిపాయ, వెల్లుల్లి పొడి, ఉప్పు, రెడ్ క్యాప్సికమ్ జోడించండి. క్రీమీ టచ్ ఇవ్వడానికి, 1 టేబుల్ స్పూన్ తక్కువ ఫ్యాట్ ఫ్రెష్ క్రీమ్ జోడించండి, బాగా కొట్టండి. గుడ్డులోని తెల్లసొనను పూరించండి, పచ్చి కొత్తిమీర , రెడ్ క్యాప్సికమ్ వేసి ఆస్వాదించండి.టమోటా గుడ్లు: ఈ శీఘ్ర వంటకం చేయడానికి, ఒక పాన్ తీసుకొని దానిపై తక్కువ కొవ్వు ఉన్న వెన్నని పూయండి, తరిగిన టమోటాలు వేసి, ఫ్లిప్ చేసి 2 నిమిషాలు అధిక మంట మీద ఉడికించాలి. టమోటాలు ఉడికిన తర్వాత, కొట్టిన గుడ్డును టమోటాలు , కూరగాయలపై పోయాలి, ఉప్పు, మిరియాలు చల్లుకోండి. ఒక మూతతో కప్పి, ఒక నిమిషం ఉడికించి, మీకు ఇష్టమైన పానీయంతో ఆస్వాదించండి. మీరు దానిని కొన్ని పనీర్ ముక్కలతో కూడా టాప్ చేయవచ్చు. ఎగ్ వైట్స్ చాట్: 3 గుడ్డు తెల్లసొన, 1/2 కప్పు ఉడికించిన చిక్‌పీస్, కొన్ని ఉల్లిపాయలు, కొన్ని టమోటాలు, 1 టేబుల్ స్పూన్ తడిసిన పెరుగు.. 1 టేబుల్ స్పూన్ గ్రీన్ చట్నీతో ఒక సాధారణ దేశీ చాట్ సిద్ధం చేయండి. గుడ్డులోని తెల్లసొన, కూరగాయలు, చిక్‌పీస్‌ని వేసుకోండి. పెరుగు, గ్రీన్ చట్నీ జోడించండి. కొత్తిమీర తరుగుతో అలంకరించి సర్వ్ చేసి ఆనందించండి.

# గోరింట పండింది!



'మందారంలా పూస్తే మంచి మొగుడొస్తాడు... గన్నేరులా పూస్తే కలవాడొస్తాడు...' అంటూ అరచేతి మీద పండిన గోరింట రంగును పొగుడుతూ పాటలందు కుంటారు అమ్మాయిలందరూ.ఆ పాటలోని మాటల్లో నిజమెంతున్నా- అరచేతిలో పూసిన ఎర్రటి గోరింటాకు మాత్రం అతివల్ని అందంగా మెరిపిస్తుంది, ఆనందంతో మురిపిస్తుంది. పండుగైనా, వేడుకొచ్చినా, ఆషాఢమైనా... కచ్చితంగా అమ్మాయిల అరచేతుల్లో గోరింటాకు పండాల్సిందే. ఇంకా దాని విశేషాలెన్నో...

బోసి నవ్వుల బుజ్జాయి చిట్టి చేతిలోకి గోరింటాకు పెట్టి ఎర్ర జాబిలిని తెప్పిస్తే, పట్టుపావడాతో ముస్తాబైన అమ్మాయి అరచేతుల నిండా వంపులు తిరిగిన పూల తీగల మెహందీ డిజైన్ వేస్తే, కాబోయే పెళ్లికూతురు ముస్తాబులో సిందూరంలా పండిన పెళ్లి పల్లకీ హెన్నాను భాగం చేస్తే... చూడ్డానికి రెండు కళ్లూ చాలవు. అంతగా అందంలో భాగమైంది కాబట్టే- పిల్లల నుంచి పెద్దల వరకూ గోరింటాకు మీద అంతలా మనసు పారేసుకుంటారు. ప్రతి అలంకరణలోనూ మెహందీనీ జతచేసుకుంటారు. ఈ ఇష్టాన్ని రెట్టింపు చేయడానికే సరికొత్త మెహందీలూ, హెన్నా పరికరాలూ, గోరింటాకు ఉత్పత్తులూ వచ్చేశాయి. ఇంత డిమాండు ఉన్న ఈ గోరింటాకు ఎక్కడి నుంచి ఎక్కువగా వస్తోందీ... ఇప్పుడే ఎందుకు పెట్టుకోవాలి... చూద్దాం రండి!హెయిర్ డైల్లోని రసాయనాలు- జుట్టుకీ, చర్మానికీ హాని చేస్తాయంటూ చాలామంది సహజ హెయిర్‌ప్యాకుల్ని వేసుకుంటారు. అందుకు గోరింటాకు పొడిని తయారుచేసుకుని ఇనుప పాత్రలో టీ లేదా కాఫీ డికాక్షన్ లాంటివి కలిపి ఆ ప్యాక్‌ని సిద్ధం చేసుకోవాలి. ఆ తతంగమేమీ లేకుండా కావాల్సినప్పుడు క్షణాల్లో హెన్నా ప్యాక్ వేసుకునేలా 'హెన్నా పేస్ట్' వచ్చింది. కావాలంటే ఉసిరి, మందార, మెంతి... ఇలా ఇతర పొడులతో కలిపి పెట్టుకోవడానికి హెన్నా పొడరూ అందుబాటులో ఉంది. వీటితోపాటూ వేడినీళ్లు పోస్తే పేస్టులా తయారయ్యే 'నేచురల్ హెన్నా హెయిర్ డై క్యూబ్స్' కూడా ఉన్నాయి. అంతేకాదు, గోరింటాకులోని ఔషధగుణాలతో వెంట్రుకలు- మెరుపూ, మృదుత్వాన్నీ సంతరించుకుంటాయంటూ మార్కెట్లోకి రకరకాల 'హెన్నా హెయిర్ ఆయిల్స్, షాంపూలూ, సబ్బులూ' వచ్చాయి. సహజసిద్ధమైన ఈ గోరింటాకు ఉత్పత్తుల్లో మన అవసరాన్ని బట్టి ఎంచుకోవచ్చు. ఒకసారి అమ్మను అడిగి చూడండి... ఒకప్పుడు గోరింటాకు పెట్టుకోవడానికి ఎంత శ్రమ పడేవారో. ఆకు కోసుకు వచ్చి, రోట్లో రుబ్బి చేతులకు పెట్టేవారు. అలా పెట్టాక అది ఎర్రగా పండాలంటే కొన్ని గంటలు కదలకుండా కూర్చుని ఓపిగ్గా ఎదురు చూడక తప్పేది కాదు. అయితే కాలంతోపాటే గోరింటాకు మారుతూ వచ్చింది. క్షణాల్లో చేతుల మీద సరికొత్త డిజైన్లను తీసుకొచ్చే 'కోన్'లా తయారైంది. అంతేనా ఆ డిజైన్లలోని వైవిధ్యాన్ని రంగుల్లో చూపించడానికి 'కలర్ హెన్నా కోన్స్'లానూ వచ్చేసింది. 'మెహందీ ఎప్పుడూ ఎర్రగానే పండాలా వేసిన డిజైన్లకు తగ్గట్టు ఆకులు పచ్చగా, పువ్వులు రంగుల్లో పండితే బాగుంటుంది కదా' అని ఏ అమ్మాయి గట్టిగా కోరుకుందో కానీ- ఆకుపచ్చ, గులాబీ, నీలం... ఇలా రంగు రంగుల్లో ఈ కలర్ కోన్లు అందుబాటులోకి వచ్చాయి. ఇంకా అమ్మాయి అరచేతులకు అదనపు మెరుపులు తెచ్చే గోటి రంగుల్లోనూ ప్రత్యేక ఆకర్షణగా మెరిసిపోతూ గోరింటాకు- 'నెయిల్ హెన్నా'లా మారింది. చేతిలో మెహందీ డిజైన్లు పెట్టుకున్నట్టే గోళ్లకూ ఈ నెయిల్ హెన్నాను అద్దితే చాలు. ఎరుపు, ముదురు ఎరుపు, మెరూన్ రంగుల్లో చేతి గోళ్లు ఆకట్టుకుంటాయి. రసాయనాలు లేకుండా గోరింటాకు రంగులో కనిపించడమే వీటి ప్రత్యేకత.

## విద్యార్థులకు స్కూలు బ్యాగుల పంపిణీ




కామారెడ్డి జిల్లా/కామారెడ్డి-ఎల్లారెడ్డి/నవంబర్ 23 అక్షరం న్యూస్:ఇండియన్ డె వలప్మెంట్ ఫౌండేషన్ ఎన్జీవోసంస్థ ఆధ్వ ర్యంలో శనివారం పాఠశాల విద్యార్థులకు బ్యాగులనుపంపిణీ చేశారురాజంపేట మం డలంలోని తలమడ్ల ప్రాథమిక పాఠశాల ఏంపిపిఎస్ విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ లతో పాటు 8 నోట్ బుక్స్ డ్రాయింగ్ బుక్ జామెటరీ బాక్సులర్ పెన్సిల్స్ స్లీట్ 6పె న్నులతో కలిపి ఒక సంవత్సరమునకు సరి పడ మెటీరియల్ ను అందజేశారు విద్యా ర్థులకు స్టడీమెటీరియల్ అందించిన ఇండి యన్ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఎన్జీవోసంస్థ ప్రతినిధులకుపాఠశాలకుచెందిన ఉపాధ్యా యులు కృతజ్ఞతలు తెలిపారుఈకార్యక్ర మంలొ ఐడిఎఫ్ ప్రతినిధులుసంజయ్ రమ రాజేష్ నాగరాజ్ ఎంఈఓపూర్ణచంధర్ కాం ప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడుఈశ్వర్ సిబ్బం ది రమేష్ కుమార్ కవిత గంగమోహన్ దు ర్గా ప్రసాద్ రజిత తదితరులు పాల్గొన్నారు

## స్మార్ట్ కార్డు ద్వారానే ప్రభుత్వ పథకాలకు అర్హుల ఎంపిక..

- ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో గ్రామ కమిటీ నిర్ణయమే ఫైనల్..
- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం,
- సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- ఖమ్మం రూరల్ మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన..



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 23 (అక్షరంన్యూస్)

ఖమ్మం రూరల్ : అన్ని ప్రభుత్వ పథకాలకు అర్హులను ఇక నుంచి స్మార్ట్ కార్డు ద్వారా ఎంపిక చేస్తామని, అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని, ఇండ్ల ఎంపికలో గ్రామ కమిటీల నిర్ణయమే ఫైనల్ అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలంలో శనివారం మంత్రి పర్యటించారు. ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులతో చేపట్టిన పలు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తెల్దారుపల్లి గ్రామంలో 30 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్లు, మద్దులపల్లి గ్రామంలో 45 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్లు, స్మశాన వాటిక పనులకు, గుర్రాలపాడు గ్రామంలో 70 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... గత సంవత్సరం ఇదే సమయంలో ఎన్నికల ప్రచారంలో ఉన్నామని, మనం చూస్తుండగానే ఒక సంవత్సరం గడిచిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో మంచి స్థాయిలో తను ఉండటానికి కారణం ఈ ప్రాంత ప్రజలు అని అన్నారు.ప్రతి కుటుంబానికి స్మార్ట్ కార్డు అందిస్తామని, దీని ద్వారానే పేదలకు రేషన్, అర్హులకు వృద్ధాప్య పెన్షన్, ఆరోగ్యశ్రీ, గృహ జ్యోతి , 500 రూపాయల గ్యాస్ సిలిండర్, మొదలగు పథకాలు అమలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఇ ఆర్ అండ్ బి హేమలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వ్యవసాయ శాఖ ఏడి సరిత, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ' మహా ' హ్యాట్రిక్ - కందుల సంధ్యారాణి

మహారాష్ట్ర అతీతమైన గెలుపు సంబరాలు గోదావరిఖని చౌరస్తా లో బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్న బీజేపీ శ్రేణులు. ఈ కార్యక్రమానికి కందుల సంధ్యారాణి పాల్గొని కేక్ కట్ చేసి, నాయకులకు, కార్యకర్తలకు స్వీట్లు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ మహారాష్ట్ర ని ఆనుకొని ఉన్న తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల దీన, దివాలా స్థితిని చూసి మహారాష్ట్ర ప్రజలు అక్కడ ఉచిత పథకాల గారడీ మాటలను నేలకేసి కొట్టారు. కాంగ్రెస్ రాష్ట్రాలు అధికారం కోసం చెప్పిన అబద్ధాలు 6 నెలల్లోనే తేటతెల్లం అయ్యి అరిగోస పడుతున్న విధానం మహారాష్ట్ర ప్రజలకు కనువిప్పు కలిగాయి. మహారాష్ట్ర, జార?ండ్ రాష్ట్రాలు కలిసి కనీసం 8 శాతం సీట్లు కూడా కాంగ్రెస్ రాబట్టుకోలేకపోయింది. దేశం అంతా ఆ పార్టీ గడ్డు కాలంలో ఉంటే హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల దిగజారిన స్థితి కాంగ్రెస్ ను శేష స్థితికి తీసుకువచ్చాయి. ఇప్పటికే రామగుండం లో విధ్వంసం మే తప్ప అభివృద్ధి కానరాక జనాలలో వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి. ఎన్నికల ముందు చెప్పిన మాటల కోటలు ఎన్నికల తర్వాత ఏ ఒక్కటి నిలబెట్టుకోలేకపోయారు. అందుకే ప్రజలు ఓట్లు వేసేటప్పుడే ఒకటికి రెండు సార్లు భవిష్యత్ ని ఆలోచించుకుంటే ఇలాంటి ఇబ్బందులు ఉండవని గమనిస్తారని ఆశిస్తున్నాను అని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మేర్గు హన్మంతు గౌడ్,పిడుగు క్రిష్ణ మరియు మండల అధ్యక్షులు జనగామ భూమన్న,కోడూరి రమేష్,మిట్టపల్లి సతీష్,

కోమల మహేష్,క్యాతం వెంకట రమణ,సుమంత్ పటేల్, తడగొండ నర్సయ్య,అందె రాజ్ కుమార్ చారి,మచ్చ విశ్వాస్,బండారి శ్యాం,శివ కుమార్,మామిడి వీరేషం,బుంగ మహేష్,వెంకటేష్,ప్రవీణ్,బియ్యాల మహెందర్,వీరబోయిన శ్రీనివాస్,కుర్ర రాజెందర్,కన్నూరి భాస్కర్,పద్మ,అపర్న తదితరులు పాల్గోన్నారు....

### మహారాష్ట్రలో ఘన విజయం పట్ల తాండ్ర వినోద్ రావు హర్షం ..



ఖమ్మం/తల్లాడ నవంబర్ 23 (అక్షరంన్యూస్)

కీలకమైన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని మహా యుతి కూటమి కాంగ్రెస్ జట్టును మట్టికరిపించి ఘన విజయం సాధించడం పట్ల ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు హర్షం వ్యక్తం చేసారు. మోడీ జీ, అమిత్ షా జీ, నడ్డాజీ నేతృత్వంలో బీజేపీ పట్ల ప్రజలకున్న అమితమైన విశ్వాసానికి ఈ ఎన్నికల ఫలితాలు దర్పణం పడతాయని ఆయన వ్యాఖ్యానించారు. హిందూ సమాజంపై విషం చిమ్మే శక్తుల కెప్టెన్ గా రాహుల్ గాంధీ చేసిన అసత్య ప్రచారాన్ని ప్రజలు

ఓటు తో తిప్పి కొట్టారని ఆయన వ్యాఖ్యానించారు. తెలుగు ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఇన్ఫ్లుఎన్సర్స్ తో టచ్ లో ఉన్న వినోద్ రావు మహారాష్ట్ర ఫలితాలు వెలువడగానే బంధు మిత్రులు, కుటుంబ సభ్యులు, కార్యకర్తలతో కలిసి మిఠాయిలు పంచి సంబరాలు జరిపారు. ఇది దేశంలో బీజేపీ ప్రభంజనానికి, మోడీ జీ అద్భుత పాలనకు నిలువెత్తు నిదర్శనం. గత ఎన్నికల్లో సువర్ణావకాశం చేజార్చుకున్న ఖమ్మం ఓటర్లు సైతం జరిగిన తప్పునకు చింతిస్తున్నారు. తెలంగాణలో కమల వికాసానికి మహారాష్ట్ర ప్రజల తీర్పు రూఢి చేస్తోంది, అని వినోద్ రావు అన్నారు.

మహారాష్ట్ర లో ప్రచారం చేసి విజయానికి దోహదపడిన తెలంగాణ బీజేపీ నేతలు, మంత్రులకు ఆయన అభినందనలు తెలిపారు.

## బీజేపీ ' మహా ' హ్యాట్రిక్ - కందుల సంధ్యారాణి



జ్యోతి నగర్ నవంబర్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

మహారాష్ట్ర అతీతమైన గెలుపు సంబరాలు గోదావరిఖని చౌరస్తా లో బాణసంచా కాల్చి బిజెపి శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. ఈ కార్యక్రమానికి కందుల సంధ్యారాణి పాల్గొని కేక్ కట్ చేసి, నాయకులకు, కార్యకర్తలకు స్వీట్లు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ మహారాష్ట్ర ని ఆనుకొని ఉన్న తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల దీన, దివాలా స్థితిని చూసి మహారాష్ట్ర ప్రజలు అక్కడ ఉచిత పథకాల గారడీ మాటలను నేలకేసి కొట్టారు. కాంగ్రెస్ రాష్ట్రాలు అధికారం కోసం చెప్పిన అబద్ధాలు 6 నెలల్లోనే తేటతెల్లం అయ్యి అరిగోస పడుతున్న విధానం మహారాష్ట్ర ప్రజలకు కనువిప్పు కలిగాయి. మహారాష్ట్ర, జార?ండ్ రాష్ట్రాలు కలిసి కనీసం 8 శాతం సీట్లు కూడా కాంగ్రెస్ రాబట్టుకోలేకపోయింది. దేశం అంతా ఆ పార్టీ గడ్డు కాలంలో ఉంటే హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల దిగజారిన స్థితి కాంగ్రెస్ ను శేష స్థితికి తీసుకువచ్చాయి. ఇప్పటికే రామగుండం లో విధ్వంసం మే తప్ప అభివృద్ధి కానరాక జనాలలో వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి. ఎన్నికల ముందు చెప్పిన మాటల కోటలు ఎన్నికల తర్వాత ఏ ఒక్కటి నిలబెట్టుకోలేకపోయారు. అందుకే ప్రజలు ఓట్లు వేసేటప్పుడే ఒకటికి రెండు సార్లు భవిష్యత్ ని ఆలోచించుకుంటే ఇలాంటి ఇబ్బందులు ఉండవని గమనిస్తారని ఆశిస్తున్నాను అని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మేర్గు హన్మంతు గౌడ్,పిడుగు క్రిష్ణ మరియు మండల అధ్యక్షులు జనగామ భూమన్న,కోడూరి రమేష్,మిట్టపల్లి సతీష్,

కోమల మహేష్,క్యాతం వెంకట రమణ,సుమంత్ పటేల్, తడగొండ నర్సయ్య,అందె రాజ్ కుమార్ చారి,మచ్చ విశ్వాస్,బండారి శ్యాం,శివ కుమార్,మామిడి వీరేషం,బుంగ మహేష్,వెంకటేష్,ప్రవీణ్,బియ్యాల మహెందర్,వీరబోయిన శ్రీనివాస్,కుర్ర రాజెందర్,కన్నూరి భాస్కర్,పద్మ,అపర్న తదితరులు పాల్గోన్నారు....

## కార్తీక మాసం ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు..!



సీతారామ సేవా సమితి ఆధ్వర్యంలో ఉసిరి చెట్టు కింద కార్తీక భోజనాలు

జ్యోతి నగర్ నవంబర్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పవిత్ర కార్తీక మాసంలో మహిళలు ఉసిరి చెట్టుకు పూజలను చేయడం మూలంగా మంచి జరుగుతుందని సీతారామ సేవా సమితి సభ్యులు గొలివాడ చంద్రకళ తెలిపారు.పవిత్ర కార్తీక మాసం సందర్భంగా సీతారామ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీ లోని ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు చేసి, నైవేద్యాలను సమర్పించి, ఉసిరి చెట్టు కింద కార్తీక బోజనాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీక మాసంలో ఉసిరి చెట్టుకు పూజలు చేయడం మూలంగా శుభం కలుగుతుందని అన్నారు. కార్తీక పూజలు నిర్వహించి ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని కోరుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీతారామ సేవా సమితి సభ్యులు గోలివాడ చంద్రకళ, కంది సుజాత, బిల్లా శ్రీదేవి,మంద రమాదేవి, మెడగొని స్వప్న, గాదం సరితలక్ష్మి, జనగామ రాజేశ్వరి, పిట్టల చంద్రకళ, భోగే లత, గుండ కవిత, కంపెల సుశీల, బెల్లంకొండ శ్రీలత, కొత్తకొండ రత్నమాల, కాంతాల రమ, గార్లపాటి విజయ, మేడి తిరుపతి, కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

## ఉత్తమ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా కొత్తా అవార్డును అందజేసిన... డిజిపి జితేందర్ ప్రశంసపత్రంతో అభినందనలు



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 23 (అక్షరంన్యూస్)

ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది కొత్తా వెంకటేశ్వరరావు ఉత్తమ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పిపి) గా ఎంపికయ్యారు.

ఈ మేరకు శనివారం హైదరాబాదులోని డిజిపి కార్యాలయంలో డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్(డిఓపి) వై జయంతి, నార్కోటిక్ డైరెక్టర్ సందీప్ శాండిలియా,

లా అండ్ ఆర్డర్ ఐజి మహేష్ భగవత్ లతో కలిసి డిజిపి జితేందర్ కొత్తా వెంకటేశ్వరరావుకు ప్రశంస పత్రం, అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా కొత్తాను వారు అభినందించారు. ఉత్తమ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా డిజిపి చేతుల మీదుగా అవార్డును ప్రశంసా పత్రాలను అందుకున్న కొత్తా వెంకటేశ్వరరావును పలువురు ప్రముఖులు అభినందించారు. 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామమోహన్ రావు, మాజీ జిపి కృష్ణారావు, న్యాయవాదులు గోవర్ధన్, చంద్రలీల మోహన్, దిలీప్ చౌదరి, జేఏసీ చైర్మన్ తిరుమలరావు, సీనియర్ జర్నలిస్టు, కవి కట్టెకోల చిన నరసయ్య తదితరులు కొత్తాను అభినందించారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్న మంత్రి పొంగులేటి...






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం /23 నవంబర్/ అక్షరం న్యూస్: భద్రాచలం సీతారామచంద్రస్వామి వారిని తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఆలయంలోకి ఆహ్వానించి మంత్రికి వరిపట్టం పెట్టి స్వామి వారి యొక్క క్షేత్ర విశిష్టతను మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి పొంగులేటి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రామాలయంలో ఉన్నటువంటి శ్రీ లక్ష్మీ తాయారు అమ్మ వారి కోవెలలో మంత్రి పొంగులేటికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐఏఎస్, ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు , అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ. భద్రాచలం రామాలయ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని దీనిలో భాగంగా ఇప్పటికే 70 కోట్ల రూపాయలను రామాలయం మాడవీదుల అభివృద్ధి కొరకు విడుదల చేయడం జరిగిందని ఈ మాడవీధుల అభివృద్ధికి సుమారు రెండు ఎకరాలకు పైగా భూమి కావాలని ఇప్పటికే అధికారులు దానికి సంబంధించినటువంటి ల్యాండ్ కూడా ప్రజల వద్ద నుండి ప్రజలకు వ్యాల్యూ చేసి భూమిని గుర్తించడం జరిగిందని త్వరలోనే రామాలయం అభివృద్ధి జరగడం ఖాయమని ఆయన అన్నారు. అనంతరం ఆలయ అధికారులతో కలిసి రామాలయ మాడవీధుల అభివృద్ధి పనుల వివరాలు గురించి అడిగి తెలుసుకున్నారు.అంతేకాకుండా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులం ఉన్నామని ముగ్గురం కలిసి భద్రాచలం రామాలయం అభివృద్ధిలో ముందుంటామని ఆయన అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రి తుమ్మల కూడా రామాలయం అభివృద్ధికి వెనకడుగు వేయరని పేర్కొన్నారు. భద్రాచలం రామాలయం మీద ప్రేమ ఉంది కనుక భద్రాచలంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించడం జరిగిందని మరొకసారి ఆయన గుర్తు చేశారు.

## జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు నందు న్యాయమూర్తి వివిధ ఆఫీసర్స్ తో కోఆర్డి నేటింగ్ మీటింగ్



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ నవంబర్ 23 /అక్షరం న్యూస్ : జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు నందు న్యాయమూర్తి వీ శివ నాయక్ పోలీస్ ఆఫీసర్స్ ఎక్సైజ్ ఆఫీసర్స్ ఫారెస్ట్ ఆఫీసర్ మరియు కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ తో కోఆర్డి నేటింగ్ మీటింగ్ చాలా కాలం నుండి పెండింగ్లో ఉన్న కేసులను త్వరితంగా అయ్యేలా చూడాలని సుమన్స్ వారెంట్స్ ఉన్న స్టేజీలను త్వరగా పూర్తిచేయాలని దీనికి మీ వంతు సహకారం కావాలని దీనివలన ప్రజలకు మేలు చేసిన వారిని అవుతామని సూచించారు అలాగే వచ్చేనెల 14 డిసెంబర్ 2024న నేషనల్ లోకల్ ఉంటుందని దీనికి రాజీ పడదగిన కేసులు పెట్టి కేసులు బ్యాంకు కేసులు మనోహర్త్ కేసులు బిఎస్ఎన్ఎల్ కేసులు పోస్టల్ డిపార్ట్మెంట్ కేసులు పరిష్కరించుకోవచ్చని తెలియజేసినారు ఈ కార్యక్రమానికి మనందరం పరస్పర సహకారంగా ఉండాలని సూచించారు ఈ లోక దళితులు ఎక్కువ కేసులు పరిష్కరించడానికి సహకరించాలని కోరారు ఈ క్రైమ్ మీటింగ్ నందు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్ పట్టణ సీఐ సంజీవ్ రావు దుమ్ముగూడెం సిఐ బూర్గంపాడు ఎస్ఐ రాజేష్ ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ ప్రొవిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ రహీమున్నీసా బేగం భద్రాచలం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రంజిత పాల్గొన్నారు

## క్యాన్సర్ బాధితురాలుకు 10,000 రూపాయలు అందజేసిన వసుధ ఫౌండేషన్



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 23/ అక్షరం న్యూస్ : పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీకి చెందిన క్యాన్సర్ బాధితురాలు జి. అనుషకు వసుధ ఫౌండేషన్ రూ 10,000 ఆర్థిక సహాయం అందజేసింది. శనివారం రూ. పదివేల విలువైన చెక్కును వసుధ ఫౌండేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు, సభ్యులు పీవీ సత్యనారాయణ అందజేశారు. క్యాన్సర్ బాధితురాలు అనూష వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించాలని వసుధ ఫౌండేషన్ ఆశ్రయించగా ఈ విషయాన్ని వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతిన వెంకటరామరాజు దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి రూ.10,000 మంజూరు చేశారు. తనకు ఆర్థిక సహాయం అందజేసిన వసుధ ఫౌండేషన్ కు అనూష వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించాల్సిన బాధ్యత అధికారులదే.

**రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**భద్రాచలంలో జిల్లా స్థాయి అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించిన రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి...**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 23 /అక్షరం న్యూస్ : జిల్లా అధికారులు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ పథకాలు అమలయ్యే విధంగా కృషిచేసి ముఖ్యంగా పేద ప్రజానికానికి ఎటువంటి సమస్యలు రాకుండా ప్రజలకు సర్వీస్ చేస్తే సామాన్య ప్రజలు అన్ని విధాల లబ్ధి పొందుతారని తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం నాడు భద్రాచలంలోని కేకే ఫంక్షన్ హాల్ లో భద్రాచలం నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని వివిధ శాఖల శాఖల అధికారులతో శాఖల ఏజెన్సీ మండలాలలోని సమస్యల గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రభుత్వం ఆలోచనను ఆచరణలో పెట్టి గిరిజన కుటుంబాలకు, గిరిజన రైతులకు, గిరిజన గ్రామాలలోని మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక శ్రద్ధతో పనిచేసి బీద ప్రజానీకానికి చెందవలసిన అన్ని పథకాలు అందే విధంగా చొరవ చూపాలని అన్నారు. గిరిజన గ్రామాలలో బీటీ రోడ్ల విషయం గానీ, చెక్ డ్యాములు, కరెంట్ స్తంభాలు, గిరిజన రైతులకు త్రీఫేస్ లైను మరియు మిషన్ భగీరథ, ఆర్డబ్ల్యూఎస్ ద్వారా సరఫరా చేసే మంచినీటి విషయంలో కానీ, ఆరోగ్య శాఖ ద్వారా బీద ప్రజానీకానికి అందించే సేవలు విషయంలో గానీ ఎటువంటి లోటుపాట్లు కలగకూడదని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా నిర్మాణం చేపట్టే బిటి రోడ్లు నియోజకవర్గంలో త్వరగా పూర్తయ్యేలా చూడాలని, ప్రోగ్రెస్ లో ఉన్నవి వెంటనే పనులు ప్రారంభించాలని, భద్రాచలంలో డంపింగ్ యార్డ్ నిర్మాణం పూర్తి అయినందున వాటికి సంబంధించిన మిషనరీ అమర్చి 15 రోజులలో ప్రారంభించాలని, అలాగే మారుమూల గిరిజన గ్రామాలలో ఐటిడిఏ ఇంజనీరింగ్ ద్వారా చేపట్టిన రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని, ఫారెస్ట్ వారి అనుమతులు ఏమైనా ఉంటే జిల్లా కలెక్టర్ పిఓ ద్వారా సంబంధిత ఫారెస్ట్ అధికారులను సంప్రదించి ఫారెస్ట్ క్లియరెన్స్ తీసుకొని ఒక వారంలో పనులు అయ్యేలా చూడాలని, అలాగే గిరిజన గ్రామాలలో గిరిజన విద్యార్థిని, విద్యార్థుల కోసం నడపబడుతున్న జిపిఎస్ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, జిపి బిల్డింగ్స్, కమ్యూనిటీ హాల్స్, బీటీ రోడ్స్ పనులు ప్రారంభించి పూర్తయ్యేలా చూడాలని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ లక్ష్మి పథకం కింద 200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంటు ఇవ్వాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా త్రీఫేస్ లైను తప్పనిసరిగా ఏర్పాట్లు చేసి నిరంతరంగా విద్యుత్తు ప్రసరించేలా చూడాలని, ఫారెస్ట్ వారి అబ్జెక్షన్తో ఆగిన త్రీఫేస్ లైను వారిని సంప్రదించి క్లియరెన్స్ తెచ్చుకొని కరెంట్ పోల్స్ అమర్చాలని, లో వోల్టేజి సమస్య ఉన్న గ్రామాలలో అవసరమైతే అదనపు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని లేనియెడల కెపాసిటర్ అమర్చి విద్యుత్ సరఫరా అయ్యేలా చూడాలని అన్నారు. భద్రాచలం నియోజకవర్గం లో భద్రాచలం పర్ణశాల ఆర్డబ్ల్యూఎస్ మరియు మిషన్ భగీరథ ద్వారా సరిగా నీరు సరఫరా జరగడం లేదని తన దృష్టికి వచ్చిందని వెంటనే గిరిజన ప్రజలకు మంచినీటి సమస్య లేకుండా చూడాలని, ఏమైనా పనులు పెండింగ్లో ఉంటే జనవరి వరకు కంప్లీట్ చేసి ఎండాకాలం కూడా ఇబ్బందులు కలగ కుండా బీద ప్రజానీకానికి నిరంతరం మంచినీటి సరఫరా కావాలన్నారు. ఇరిగేషన్ శాఖ ద్వారా గిరిజన రైతుల పంట పొలాలకు తప్పనిసరిగా సరిపడ నీరు అందించాలని, కెనాల్ చెక్ డ్యాములు మరమ్మత్తులో ఉన్నవి పూర్తి చేయాలని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖలో పనిచేయుచున్న ఆశ్రమ పాఠశాలలో జిపిఎస్ పాఠశాలల్లో టీచర్ల కొరత లేకుండా సర్దుబాటు చేయాలని, తక్కువ పిల్లలు ఉన్న చోట ఎక్కువ టీచర్లు ఉంటే వారిని వేరే దగ్గర సర్దుబాటు చేయాలని, గిరిజన పిల్లలు మాత్రం చదువు పరంగా ఎటువంటి ఇబ్బందులు పడకూడదని ఆయన అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా గిరిజన గ్రామాలలో అన్ని పీహెచ్సీలలో సిబ్బంది గిరిజనులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని డయాలసిస్ పేషెంట్లకు ప్రత్యేకంగా భద్రాచలంలోనే వైద్యం అందించాలని, ప్రయాణ భారం పడకుండా చెర్ల లో డయాలసిస్ సెంటర్ వెంటనే ప్రారంభించి వైద్య సేవలు అందించాలని అన్నారు. ధాన్యం కొలుగోలు విషయంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా వ్యవసాయ శాఖ వారికి ఇచ్చిన టార్గెట్ ప్రకారము ధాన్యం కొనుగోలు చేయాలని, అలాగే అర్హులైన ప్రతి గిరిజన రైతులకు తప్పనిసరిగా రైతు భౌనాస్ అందించాలని, ఎవరైనా రైతులు మరణిస్తే వారికి ప్రమాద బీమా పథకం కింద ఐదు లక్షల రూపాయలు అందించే విధంగా చూడాలని, పత్తి కొనుగోలు విషయంలో కూడా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వద్దు గాని పత్తి గాని తరుగు తేమ అని శాఖలు చూపి ఇష్టం వచ్చినట్టుగా కోత విధించవద్దని అన్ని సమపాళ్లల్లో పరిశీలించి కొనుగోలు చేసి వారికి సకాలంలో డబ్బులు అందించాలని అన్నారు. సంబంధిత మెడికల్ ఆఫీసర్లు ఎవరైనా రైతు చనిపోతే వెంటనే వారికి డెత్ సర్టిఫికెట్ అందించాలని ఎవరైనా అశ్రద్ధ చేస్తున్నట్లు తన దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

అనంతరం మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ మాట్లాడుతూ

మల్టీ జోన్ పరిధిలోని గిరిజన గ్రామాలలో ముఖ్యంగా ఐటిడిఏ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆశ్రమ పాఠశాలలో టీచర్ల కొరత ఎక్కువగా ఉందని, విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అన్నిచోట్ల టీచర్లను సర్దుబాటు చేయాలని, చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సహాయం కోసం వచ్చే గిరిజనులకు సరైన వసతులు లేవని ముఖ్యంగా బెడ్లు లేవని, చర్ల వెంకటాపూర్ దుమ్ముగూడెంలలో తప్పనిసరిగా గిరిజన విద్యార్థుల సౌకర్యార్థం డిగ్రీ కళాశాలలు నెలకొల్పాలని, కాస్మోటిక్ చార్జీలు పెరిగినందున ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీల కొరకు తప్పనిసరిగా వేడి నీరు అందుబాటులో ఉంచాలని, ఆర్వో ప్లాంట్లు మరమత్తులో ఉన్నచోట త్వరగా రిపేరు చేయించి అందరికీ మంచినీరు అందేలా చూడాలని అన్నారు.

అనంతరం భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు మాట్లాడుతూ

అందరి అధికారుల సహకారముతో భద్రాచలం నియోజకవర్గం ఇందిరమ్మ రాజ్యం గా రూపుదిద్దుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, గృహ నిర్మాణ శాఖ మాత్యులు ఎంతో శ్రద్ధతో ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచడానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, ప్రభుత్వం వచ్చి సంవత్సరం కాలంలోనే పేద ప్రజానీకానికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపకానికి శ్రీకారం చుడుతున్నామని, గోదావరి వరదల వలన ముంపునకు గురి అయ్యే గ్రామాలను సురక్షితంగా ఉంచడానికి నూతనంగా కరకట్ట నిర్మాణం చేపట్టి 40 శాతం వరకు పూర్తి చేయడం జరిగిందని, భద్రాచలం గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని వాటిని కూడా త్వరగా పూర్తి చేస్తామని, గిరిజన గ్రామాలలోని సిసి రోడ్లు రైతులకు సాగునీరు కరెంటు మరియు కెనాల్స్ మిషన్ భగీరథ నీరు అందరికీ అందించడానికి అధికారుల సహాయ సహకారాలు తప్పనిసరిగా ఉండాలని అన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ

నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో మంత్రి సమక్షంలో వివిధ శాఖల అధికారులు ముఖ్యంగా పంచాయతీరాజ్, ఇరిగేషన్, వైద్య ఆరోగ్యశాఖ, కరెంటు, వ్యవసాయ శాఖ, విద్యాశాఖ, మిషన్ భగీరథ, ఐటీడీఏ ఇంజనీరింగ్ శాఖ సంబంధించిన పెండింగ్ పనులు ఏమైనా ఉంటే వెంటనే పూర్తి చేయాలని, పేద ప్రజానీకానికి వైద్యం పరంగా, విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం, హాస్టల్స్, కళాశాలలో మౌలిక వసతులు, ప్యాడి, కాటన్ ప్రోగ్రెస్ పెరగాలని, అధికారులు సమన్వయంతో పనిచేసి శాఖలకు సంబంధించిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, ఏ ఎస్ పి రోహిత్ రాజ్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, ఐ టి డి ఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, మల్టీ జోన్ వివిధ శాఖల జిల్లా అధికారులు అనధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన జిల్లా సబ్ జూనియర్ల ఛాంపియన్ పోటీలు...



భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 23 (అక్షరంన్యూస్)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ పట్టణం, శ్రీనివాస్ కాలనీ మినీ స్టేడియం నందు భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ వారి అధ్వర్యంలో జిల్లా

సబ్ జానియర్ అథ్లెటిక్స్ చంపియన్షిప్ పోటి ల ను కాంగ్రెస్ నాయకుల రాష్ట్రమార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాస రావు ఒలింపిక్ జండా ఊపి క్రీడాపోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి క్రీడల్లో నైపుణ్యత చూపించాలని క్రీడల పట్ల ఆసక్తి ఉంటే ఆ విద్యార్థులకు మానసిక ఉల్లాసం ఉత్సాహం ఎంతో గా ఉంటుందని మన ప్రాంతంలో ఇంత మంచి క్రీడా ప్రాంగణం ఉండడం

కూడా ఎంతో సంతోషకరమని తెలిపారు. అనంతరం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షులు నియమితులైన డాక్టర్ గంగిరెడ్డి యుగంధర్ రెడ్డిని శాలువా తో సన్మానించడం జరిగినది. విజేతలకు డివై %డ%ఎస్ ఓ పరంధామ రెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ రెడ్డి మరియు మున్సిపల్ కమిషనర్ సుజాత ల చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఒలంపిక్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వై వెంకటేశ్వర్లు, సెక్రెటరీ ఆర్ రాజేంద్రప్రసాద్ , చైర్మన్ కే మహేందర్, పాల్వంచ బ్రాండ్ అంబాసిడర్ సింధు తపస్వి ,ఆథ్లెటిక్ కోచ్ లు నాగేందర్ ,మల్లిఖార్జున్ ,గిరి,ఇందు ,కృష్ణ పోటీలను నిర్వహించగా ,జిల్లా అథ్లెటిక్స్ సెక్రటరి కె.మహిధర్ మాట్లడుతూ ఈ పోటీలనుంచే 25 మండి అథ్లెట్ లను ఎంపికచేసి డిసెంబరు 1 న మంచిర్యాల లో జరగబోవు రాష్ట్ర సబ్ జానియర్ చంపియన్షిప్ కు పంపుతామని తెలిపారు .

## తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు ఆలస్యానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే కారణం

**మరోయుద్ధానికిమాదిగజాతినిసిద్ధం చేస్తాం**

**ఎంఆర్ పిఎస్ నాయకుడు : మంథని సామెల్ మాదిగ**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ నవంబర్ 23/అక్షరంన్యూస్: కామారెడ్డి జిల్లాఎంఆర్పిఎస్ ఎంఎస్పి ల ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చే శారు ఈ సమావేశానికి జిల్లా ముఖ్య నా యకులు మంథని సామెల్ మాదిగ హాజర య్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేసే హ క్కుఅధికారంరాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని గత ఆగష్టు1న భారత అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఇప్పటి వ రకు తెలంగాణలోఅమలుకాకపోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డేకారణమని అ న్నారుఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణఅమలు చేయడంలో తెలంగాణనుదేశంలోనే మొట్ట మొదటి స్థానంలో నిలబెడతానని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన వెంటనే నిండు శాసన సభలో ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు అమలు చేయ కుండా కమిటీలు కమీషన్ ల పేరుతో కాల యాపన చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశా రుమరోవైపు మాదిగలుముప్పై ఏండ్లుగా ఎన్నో ఉద్యమాలుత్యాగాలుచేసివర్గీకరణ సాధించుకున్న తర్వాత కూడా రాష్ట్రంలో అమలుచేయకుండా1162 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి మాదిగ జాతికి తీరని ద్రోహం చేసిన మొదటి ముఖ్యమంత్రి రే వంత్ రెడ్డి అనిగుర్తు చేశారు ఎలాంటి మా యమాటలు చెప్పకుండా ఆచరణలో చిత్త శుద్ధి ప్రదర్శించి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలులోకితీసుకువచ్చినమొదటి రాష్ట్రం గా హర్యానాను నిలబెట్టిన ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీ నిబద్ధత కలిగిన నాయ కుడని ఆయనకు మాదిగజాతి పక్షాన కృత జ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు సీనియర్ నాయకులు బట్ట వెంక టరాములుమాదిగ,కంతి పద్మారావు మాది గసట్టిగారి లక్ష్మిమాదిగ బాలరాజు మాదిగ లావణ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర డీజీపీ గారి చేతుల మీదుగా రివార్డులను అందుకున్న జిల్లా అధికారులు



గంజాయి అక్రమ రవాణా కేసుల్లో నేరస్తులకు శిక్ష పడేవిధంగా కృషి చేసిన అధికారులను ప్రశంసించిన రాష్ట్ర డీజిపి డా. జితేందర్ ఐపిఎస్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం/ 23 నవంబర్/ అక్షరం న్యూస్: భద్రాచలం పోలీస్ స్టేషన్లో గంజాయి అక్రమ రవాణా కేసుల్లోని నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన సీఐ నాగరాజు రెడ్డి,ఎస్సై శ్రీకాంత్ మరియు కోర్టు డ్యూటీ ఆఫీసర్ సుధీర్ లకు ఈ రోజు రాష్ట్ర డీజిపి డా.జితేందర్ ఐపిఎస్ తమ కార్యాలయంలో రివార్డులను అందజేశారు. ఈ సందర్భంగా డిజిపి గారి చేతుల మీదుగా అరువార్డులను అందుకున్న అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఒక ప్రకటనలో వెల్లడించారు. 2023 సంవత్సరంలో ప్రభుత్వం నిషేధిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడిన నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేవిధంగా కృషి చేసిన అప్పటి ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి,ఎస్సై శ్రీకాంత్ మరియు కోర్టు డ్యూటీ ఆఫీసర్ సుదీర్ లు ఈరోజు డీజీపీ కార్యాలయంలో రివార్డులను అందుకున్నారు. %జతీ.చీశీ%. 169/2023, భద్రాచలం %ూూ% లో 480 కిలోల నిషేధిత గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడిన ఇద్దరు ముద్దాయిలకు పది సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు ఒక్కొక్కరికి లక్ష రూపాయల జరిమానా మరియు %జతీ.చీశీ%. 198/2023, భద్రాచలం %ూూ%లో 484 కిలోల నిషేధిత గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడిన ఇద్దరు ముద్దాయిలకు 12 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు జరిమానా పడేవిధంగా కోర్టు వారికి సాక్షాధారాలను సమర్పించి సమర్ధవంతంగా పనిచేసినందుకు గాను వీరి ప్రతిభను గుర్తించి ఇట్టి రివార్డులను అందజేయడం జరిగింది. వీరి ముగ్గురితో పాటు నేరస్తులకు శిక్ష పడేవిధంగా కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ విజయకుమార్ గారిని కూడా జిల్లా ఎస్పీ గారు ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.

## అర్హులైన పేదలకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి



గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన గృహ నిర్మాణ శాఖ మంత్రి

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 23 /అక్షరం న్యూస్ : ఎవరి సిఫార్స్ లేకుండా అర్హులైన గిరిజన లబ్ధిదారులకు మాత్రమే టు బిహెచ్కె ఇండ్లు అందించాలని సంబంధిత లబ్ధిదారులను అధికారులు గుర్తించాలని తెలంగాణ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ, రెవెన్యూ గృహ నిర్మాణ, శాఖమత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం నాడు భద్రాచలంలోని ఏఎంసీ కాలనీలో నిర్మాణం పూర్తయి ఖాళీగా ఉన్న ఇందిరమ్మ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆయన పరిశీలించారు. 250 ఇండ్లు పూర్తి అయిన చిన్న చిన్న మరమత్తుల కారణంగా ఖాళీగా ఉంచడంతో అవి పాడైపోవడానికి ఆస్కారం ఉంటుందని 12 కోట్ల 62 లక్షలతో నిర్మాణం చేపట్టిన ఇండ్లు తప్పనిసరిగా పేదవారైనా గిరిజన లబ్ధిదారులను గుర్తించి అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఏజెన్సీ ఏరియా పరిధిలోని టెండర్స్ పూర్తి అయినవి, సగం వరకు నిర్మాణం చేపట్టి మిగిలిపోయినవి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉంటే జిల్లా కలెక్టర్ మరియు పిఓ ద్వారా అనుమతులు తీసుకొని కరెంటు సమస్యలు గానీ మైనర్ రిపేర్లు ఏమన్నా ఉంటే పనులు ప్రారంభించాలని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయిన వెంటనే సంబంధిత కాంట్రాక్టర్లకు గతంలో చూపిన రేట్ల ప్రకారమే పైకము అందించడం జరుగుతుందని ఆ దిశగా సంబంధిత ఈ ఈ లు ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి డిసెంబర్ నాటికి లబ్ధిదారులందరికీ అందజేయాలని ఆయన అన్నారు.

## ప్రియాంక గాంధీ విజయం పట్ల కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ హర్షం..



ఖమ్మం/వైరా నవంబర్ 23 (అక్షరంన్యూస్)

కేరళలో వయనాడ్ లోక్ సభ ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీ ఘనవిజయం సాధించడం పట్ల ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. వయనాడ్ ప్రజల తీర్పు అమోఘం అన్నారు. మొదటి సారి ప్రత్యక్ష రాజకీయాల్లో ఆరెగంట్రం చేసిన ప్రియాంక గాంధీ అత్యధిక మెజరిటీతో ఘన విజయం సాధించడం పట్ల అక్కడి ప్రజలు గాంధీ కుటుంబం పట్ల, నెహ్రూ వారసత్వం పట్ల ఎంత విధేయత చూపుతున్నారో మరో మారు నిరూపితం అయిందన్నారు. వయనాడ్లో రాహుల్ గాంధీ రికార్డును ప్రియాంక గాంధీ బ్రేక్ చేసి ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు. విద్యా వంతులైన కేరళ ప్రజలు కాంగ్రెస్ కు అండగా ఉండటం వారిపట్ల గౌరవాన్ని, నమ్మకాన్ని సూచిస్తుందన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు గాంధీ కుటుంబంతోనే సాధ్యం అని కేరళ ప్రజలు విశ్వసిస్తున్నారని తెలిపారు. ప్రియాంక గాంధీకి అత్యధిక మెజారిటీ ఇచ్చి గెలిపించిన వయనాడ్ ప్రజలకు ఖమ్మం జిల్లా ప్రజల తరఫున కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



నల్గొండ /అడవిదేవులపల్లి/ నవంబర్ 23 /అక్షరం టౌన్ న్యూస్ :

అడవిదేవులపల్లి మండల కేంద్రానికి చెందిన నరాల నర్సమ్మ గారు అనారోగ్యంతో శనివారం తెల్లవారుజామున మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్ వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కి అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది వారి వెంట మండల కాంగ్రెస్ నాయకులు బండి నాగేశ్వరరావు. బండి నరసింహారావు. లీగల్ సెల్ కన్వీనర్ కంచుకోమ్ముల శ్రీనివాస్ అశోక్ నాయక్. మర్రి రమేష్. పేర్ల గంగరాజు గడ్డం సైదయ్య . పొన్నపూల నాగశేషు. మర్రి శ్రీను. మరియు కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ ఉన్నారు

# అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్న కోసూరి శ్రీనివాసరావు, గుమ్మ రోశయ్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు



ఖమ్మం/వైరా నవంబర్ 23 (అక్షరంన్యూస్)

కొనిజర్ల మండలం తనికెళ్ళ అమ్మపాలెం గ్రామాలలో గడల నరేంద్ర స్వామి, జడ మల్లేష్ శనివారం అయ్యప్ప మాలధారణ ధరించిన స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు,వైరా మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు గుమ్మ రోశయ్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రాయల పుల్లయ్య,కొర్ర రమేష్,చల్లా నరసింహారావు,బండి లక్ష్మీనారాయణ,షేక్ గౌస్ పాషా,నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్న మంత్రి పొంగులేటి..



ఖమ్మం/తల్లాడ నవంబర్ 23 (అక్షరంన్యూస్)

భద్రాచలం : భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారిని తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఆలయంలోకి ఆహ్వానించి మంత్రికి వరిపట్టం పెట్టి స్వామి వారి యొక్క క్షేత్ర విశిష్టతను మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి పొంగులేటి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రామాలయంలో ఉన్నటువంటి శ్రీ లక్ష్మీ తాయారు అమ్మ వారి కోవెలలో మంత్రి పొంగులేటికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐఏఎస్, ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు , అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ.... భద్రాచలం రామాలయ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని దీనిలో భాగంగా ఇప్పటికే 70 కోట్ల రూపాయలను రామాలయం మాడవీదుల అభివృద్ధి కొరకు విడుదల చేయడం జరిగిందని ఈ మాడవీధుల అభివృద్ధికి సుమారు రెండు ఎకరాలకు పైగా భూమి కావాలని ఇప్పటికే అధికారులు దానికి సంబంధించినటువంటి ల్యాండ్ కూడా ప్రజల వద్ద నుండి ప్రజలకు వ్యాల్యూ చేసి భూమిని గుర్తించడం జరిగిందని త్వరలోనే రామాలయం అభివృద్ధి జరగడం ఖాయమని ఆయన అన్నారు. అనంతరం ఆలయ అధికారులతో కలిసి రామాలయ మాడవీధుల అభివృద్ధి పనుల వివరాలు గురించి అడిగి తెలుసుకున్నారు.

అంతేకాకుండా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులం ఉన్నామని ముగ్గురం కలిసి భద్రాచలం రామాలయం అభివృద్ధిలో ముందుంటామని ఆయన అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రి తుమ్మల కూడా రామాలయం అభివృద్ధికి వెనకడుగు వేయరని పేర్కొన్నారు. భద్రాచలం రామాలయం మీద ప్రేమ ఉంది కనుక భద్రాచలంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించడం జరిగిందని మరొకసారి ఆయన గుర్తు చేశారు.

# వేద పాఠశాలలో రుద్రాభిషేకం స్త్రీలకు శ్రీమంతం..



ఖమ్మం/ వైరా నవంబర్ 23 (అక్షరంన్యూస్)

వైరాలోని శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రం సమీపంలో ఉన్న శ్రీ సత్యసాయి వేద పాఠశాల నందు భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి 99 వ జన్మ దినోత్సవ వేడుకలు సందర్భంగా స్వామి శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో మహాన్యాస పూర్వక రుద్ర అభిషేకం, గోసేవ భజన, హారతి, తీర్థ ప్రసాదం ,కేక్ కటింగ్ మరియు 5 గురు గర్భిణీ మహిళలకు శ్రీమంతం కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం ఐదు గురు నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమం లో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు కన్యదారి హనుమాయమ్మ సత్య సాయి సేవ సమితి కన్వీనర్ జిల్లా కార్యవర్గ సభ్యులు, సమితి, భజన మండలి కన్వీనర్లు, కార్యవర్గ సభ్యులు, మహిళా సభ్యులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలి...

**యామాల గోపాలరావు ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు**



ఖమ్మం/వైరా నవంబర్ 23 (అక్షరంన్యూస్)

వైరా మండలం దాచాపురం టూ వైరా అడ్డా ఆటో కార్మికుల ఏఐటీయూసీ సమావేశం సిపిఐ పార్టీ కార్యాలయంలో అడ్డా యూనియన్ ఎఐటియుసి సమావేశం యూనియన్ అధ్యక్షులు గంగదేవుల అధ్యక్షతన జరిగినది, ఈ సమావేశంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు సిపిఐ మండల కార్యదర్శి యమాల గోపాలరావు పాల్గొని మాట్లాడుతూ ఆటో కార్మికులు గ్యాస్ ధరల వల్ల కిరాయిలు లేక అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆటో కార్మికులకి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రభుత్వం ప్రకటించిన మేనిఫెస్టోలో విధంగా ప్రతి ఆటో కార్మికునికి నెలకి 12 వేల రూపాయల చొప్పున నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలవబెట్టుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గారపాటి అశోక్, మిట్టపల్లి రాఘవరావు, ఇనపనూరు ముత్తయ్య, తడికమళ్ళ అంజయ్య, ఇనపనూరి వెంకటేశ్వర్లు, తే లపుట్ల రాంబాబు,హనుమంత రెడ్డి, వెంకన్న, తిరపయ్య,

ఎస్కే షరీఫ్, పుల్లయ్య, గోపి, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవ సంబరాలు




నల్గొండ /అడవిదేవులపల్లి/ నవంబర్ 23 /అక్షరం టౌన్ న్యూస్:

ప్రజాపాలన ప్రజా విజయోత్సవం సందర్భంగా సాంస్కృతిక సారథి కళా బృందం చే అడవిదేవులపల్లి మండలం లోని ఉల్సాయిపాలెం, బాల్నేపల్లి మరియు అడవిదేవులపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమలి కార్యక్రమాల పై ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,గృహ జ్యోతి, గృహ లక్ష్మీ, రైతు భరోసా, రైతు ఋణమాఫీ యువత కు ఉద్యోగలి అవకాశాలు తదితర అంశాలపై ప్రజలకు విస్తృతంగా ప్రచారం కల్పించనైనదిఈ కార్యక్రమంలో తహశీల్దార్, సురేష్ బాబు ఎంపీడీవో మోసిన్ అహ్మద్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్ అడవిదేవులపల్లి పంచాయతీ కార్యదర్శి దుర్గయ్య కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిలశ్రీనివాస్ బండి నాగేశ్వరరావు ఒడి నరసింహారావు కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ కంచుకోముల శ్రీనివాస్ పెద్దింటి వెంకటేశ్వర్లు గడ్డం సైదయ్య ఆయా గ్రామ ప్రజా ప్రతినిధులు, , ప్రజలు హజరైనారు

# నేటి యాదవ బంధుమిత్రుల. వన సమారాధన కార్యక్రమంను జయప్రదం చేయండి ..

**అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్**



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 23 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో జరిగే యాదవ కురుమ బంధుమిత్రుల వనభోజన కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం నాడు కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో జరిగిన యాదవ సభ్యుల సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ యాదవ మనసు మారధన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు తమదిగా భావించి విజయవంతం చేయాలని, ప్రకృతిని ఆస్వాదించడమే ప్రధాన ఉద్దేశంగా అన్ని కులాల భోజనాల కార్యక్రమం కార్తీక మాసంలో జరుగుతుందని, పురాణాల ప్రకారం అనాదిగా శ్రీకృష్ణుని ఆదేశానుసారం యాదవులు మొట్టమొదట వనభోజన కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, దానిలో భాగంగా ఖమ్మం నగరంలోని చెరుకూరి మామిడి తోటలో ఈనెల 24న జరిగే యాదవ వన సమారాధన కార్యక్రమం వర్గాలు, పార్టీలకు అతీతంగా భారీ ఎత్తున జరుగుతుందని తెలిపారు. , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కురుమ,అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఐలబోయిన రమేష్ యాదవ్,గొర్ల యశ్వంత్ యాదవ్, కొమురెల్లి మల్లన్న దేవస్థానం మాజీ చైర్మన్ సంపత్ కురుమ మరియు యాదవ సంఘం జాతీయ రాష్ట్ర జిల్లా నాయకులు మరియు జిల్లాలోని యాదవ కులానికి కురుమ కులానికి సంబంధించిన ప్రజా ప్రతినిధులు, వ్యాపారులు డాక్టర్లు న్యాయవాదులు, తదితరులు భారీ ఎత్తున పాల్గొంటారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మేకల మల్లికార్జున యాదవ్, చింతల వెంకయ్య యాదవ్, అరిపిన్ని అశోక్ యాదవ్, అర్వలాల కృష్ణ, కేత బోయిన రాంబాబు అర్వసత్యం, అల్లిక బక్కయ్య, అరవ బాబు అరవ గంగయ్య,మరియు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జిల్లాలో ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి పర్యటన...



ఖమ్మం/తల్లాడ నవంబర్ 23 (అక్షరంన్యూస్,)

ఖమ్మం : ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి జిల్లాలో ఆదివారం పర్యటించనున్నారు. తొలుత ఉదయం 10:30 నుంచి 11:30 గంటల వరకు నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. ప్రజలను, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను కలుసుకుంటారు. తర్వాత మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటిగంట వరకు నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లో నిర్వహిస్తున్న.. ఆర్యవైశ్య, కుమ్మర, బంజారాల వన సమారాధన వేడుకల్లో పాల్గొంటారు. అనంతరం మధిరలో జరిగే రెడ్డివారి సంఘం వనభోజనాల కార్యక్రమానికి హాజరవుతారు. ఈ మేరకు ఎంపీ క్యాంపు కార్యాలయం నుంచి శనివారం సాయంత్రం ఓ ప్రకటన చేశారు .

# ప్రాంగణ నియామకాలలో యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక..



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 23 (అక్షరంన్యూస్)

హైదరాబాద్కు చెందిన ప్రముఖ సంస్థ 10,000

కోడర్కు తమ కళాశాల నుండి 16 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ఛైర్మన్ జి. కృష్ణ తెలిపారు. శనివారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ప్లేస్మెంట్స్ కు ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణ, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఉద్యోగం సాధించాలంటే ముందుగా పట్టుదల కలిగి ఉండాలని పట్టుదల లేనిదే గమ్యం చేరలేమని వారు తెలిపారు. సాధించిన ఉద్యోగాన్ని నిలబెట్టుకొనేలా కృషి చేయాలని వారు విద్యార్థులకు సూచించారు.ప్రముఖ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సంస్థ 10,000 కోడర్స్ ఎంపికైన విద్యార్థులకు వారి వారి అర్హతను కమ్యూనికేషన్ స్కిల్స్ను బట్టి సంస్థను ఎంపిక చేస్తారని, 10,000 కోడరు 50 కు పైగా సంస్థలతో అవగాహనా ఒప్పందం కలిగి ఉందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా" జి. ధాత్రి తెలిపారు. ఎంపిక కాబడిన విద్యార్థులకు వారి వారి సంస్థను అనుసరించి 3 నుంచి 5 లక్షల వార్షిక ఆదాయం అందుతుందని వారు తెలిపారు. వీరితో పాటు మరి కొంత మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు, వారికి కొంత కాలం ఉచితంగా శిక్షణను అందించి ఉద్యోగ నియామకాలు చేపడతారని వారు తెలిపారు.

కోడింగ్, గ్రూప్ డిస్కషన్ మరియు ఆప్టిట్యూడ్ పరీక్షలు నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేసినట్లు, విద్యార్థులలోని లోటు పాట్లను తెలుపుతూ అసెస్మెంట్ రిపోర్ట్ అందించినట్లు తద్వారా విద్యార్థులు తమ అర్హతలను తెలుసుకోగలరని కళాశాల ప్రిన్సిపల్ డా" జి. రాజ్ కుమార్ తెలిపారు. ఎంపిక కాబడిన విద్యార్థులను వారు అభినందించి శుభాకాంక్షలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 10,000 కోడర్స్ కోఫౌండర్ రాకేష్, జనరల్ మేనేజర్ బి. సురేష్, హెచ్.ఆర్. అండ్ కమ్యూనికేషన్ ట్రైనర్ సాయి సాహితీ మరియు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, గుండాల ప్రవీణ్ కుమార్,

డా" జె. రవీంద్రబాబు, డా" యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో మేము సైతం



ఓదెల /పెద్దపల్లి నవంబర్ 23(అక్షరం న్యూస్)

ఓదెల జిల్లా పరిషత్ పాఠశాల 2004 2005 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు. పాఠశాలలోనే కాదు ఆపదలో కూడా ఆర్థిక సాయం చేసి ఆదుకున్న విద్యార్థులు స్థానిక వివరాల్లోకి వెళితే ఓదెల జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి. చదివిన తోటి విద్యార్తురాలైన పాలు దాసరి సౌజన్య భర్త కుమార్ సుమారు 6 సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మరణించగా ఆమె ఆర్థికపరిస్థితి బాగోలేనందున సౌజన్య తోటి చదువుకున్న పూర్వ విద్యార్థులు 2004 -05 పదవ తరగతి బ్యాచ్ సంబంధించిన విద్యార్థులు 50 వేల రూపాయలను ఆమె కూతురు పెరుమీద పోస్టు ఆఫీసు నందు ఫిక్స్ డిపాజిట్ చేసి సౌజన్యకు అందజేశారు ఈ సందర్భంగా సౌజన్య మాట్లాడుతూ మా పరిస్థితిని అర్థం చేసుకొని మా తోటి విద్యార్థినీ విద్యార్థులు 50 వేల ఆర్థిక సహాయం చేసి నాకు ధైర్యం కల్పించిన నాకు బాసటగా నిలిచిన పూర్వ విద్యార్థులకు పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు

## పరకాల నియోజకవర్గం లో మహారాష్ట్ర విజయోత్సవ సంబరాలు



హన్మకొండ జిల్లా /పరకాల టౌన్ /అక్షరం న్యూస్: మహారాష్ట్ర విజయం మోడీ ఛరిష్మాకు నిదర్శనం పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే బీజేపీ రాష్ట్ర నాయకులు డా.పగడాల కాళీ ప్రసాద్ రావు అన్నాడు. పరకాల నియోజకవర్గంలో మహారాష్ట్ర విజయోత్సవ సంబరం ప్రపంచవ్యాప్తంగా ఎంతో గుర్తింపు తెచ్చుకున్న మోడీ నాయకత్వంలోనే దేశ క్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందనే నమ్మకంతోనే మహారాష్ట్రలో విజయానికి నిదర్శనమాని అన్నాడు. మహారాష్ట్ర లో బిజెపి విజయడంక మోగించడంతో కాళీ ప్రసాద్ రావు బిజెపి నాయకులతో కలిసి టపాసులు పేల్చి, స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ ప్రధాని మోడీ కి ఉన్న పాపులారిటీ ఏమాత్రం తగ్గలేదన్నాడు. మోడీజీ పాలనలోనే భారత్ అంతర్జాతీయంగా మరింత బలోపేతం అవుతుందని నమ్ముతున్నారని చెప్పాడు. ప్రజల తీర్పుకు వ్యతిరేకంగా ప్రభుత్వాన్ని స్థాపించడంతో షిండే వర్గం వ్యతిరేకించి భారతీయ జనతా పార్టీతో ప్రభుత్వాన్ని స్థాపించింది అన్నాడు. ప్రజలు ఇదే సరైన నిర్ణయం అని బిజెపి కూటమి ప్రభుత్వాన్ని భారీ విజయంతో గెలిపించారని, కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు భారతీయ జనతా పార్టీ వైపు ఉన్నారని మహారాష్ట్ర ఫలితాలు రుజువు చేశాయన్నాడు. పేదరికం, అవినీతి, ఉగ్రవాదం వంటి పీడల నుంచి విముక్తి పొందిన నవభారత నిర్మాణం కోసం యజ్ఞం చేస్తున్న భరతమాత ముద్దుబిడ్డ మోడీజీ అని కొనియాడాడు. కాంగ్రెస్ నాయకులు ఎన్ని కుట్రలు చేసినా... బండలు మోపిన ప్రజలు మోసపోలేదన్నాడు. బిజెపికి పట్టం మహారాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల, నాయకులు, ప్రజా ప్రతినిధులు బిజెపి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రియాంక గాంధీ విజయం పట్ల మంత్రి తుమ్మల హర్షం..



ఖమ్మం/తల్లాడ నవంబర్ 23( అక్షరంన్యూస్)

కేరళలో వయనాడ్ లోక్ సభ ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీ ఘనవిజయం సాధించడం పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. వయనాడ్ ప్రజల తీర్పు అమోఘం అన్నారు. మొదటి సారి ప్రత్యక్ష రాజకీయాల్లో ఆరెగంట్రం చేసిన ప్రియాంక గాంధీ అత్యధిక మెజరిటీతో ఘన విజయం సాధించడం పట్ల అక్కడి ప్రజలు గాంధీ కుటుంబం పట్ల, నెహ్రూ వారసత్వం పట్ల ఎంత విధేయత చూపుతున్నారో మరో మారు నిరూపితం అయిందన్నారు. వయనాడ్లో రాహుల్ గాంధీ రికార్డును ప్రియాంక గాంధీ బ్రేక్ చేసి ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు. విద్యా వంతులైన కేరళ ప్రజలు కాంగ్రెస్ కు అండగా ఉండటం వారిపట్ల గౌరవాన్ని, నమ్మకాన్ని సూచిస్తుందన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కు గాంధీ కుటుంబంతోనే సాధ్యం అని కేరళ ప్రజలు విశ్వసిస్తున్నారని తెలిపారు. ప్రియాంకా గాంధీ కి అత్యధిక మెజారిటీ ఇచ్చి గెలిపించిన వయనాడ్ ప్రజలకు తెలంగాణ ప్రజల తరఫున మంత్రి తుమ్మల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపును హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు..



టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు..

ఖమ్మం/తల్లాడ నవంబర్ 23 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జార?ండ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపును హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి మాజీ మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, రాంపూడి రోశయ్య, మిట్టపల్లి నాగి, బోళ్ల గంగారావు , కన్నెగంటి నాగేశ్వరరావు, బీడీకే రత్నం ,పనితి సైదులు, కొల్లి రమేష్, ధర్నా శేఖర్, ఎస్.కె అన్వర్, బండారు నాగరాజు, పోటు మధు, శీలం చంద్రశేఖర్ రెడ్డి, వాడపల్లి రామారావు, బత్తుల శ్రీను, మల్లు రామకృష్ణ,ఇమ్మడి రామారావు,కనుగంటి హుస్సేన్,అడుసు మల్లి గణేష్, వన్నా పరుపు ఏడుకొండలు, ప్రసాదు చింతనిపు ప్రసాద్, తెల్లూరి వీరయ్య, ఉయ్యూరు నాగేశ్వరరావు, పెదపోలు లక్ష్మయ్య, నారపోగు రవి,వేల్పుల భరత్, బండారు తిరుపతిరావు, నరవనేని అశోక్,మూడుముంతల సైదులు, వేముల కుమార్, బత్తుల హనుమంతరావు, ముత్యాల కోటేశ్వరరావు, తోటకూర నాగరాజు,చిలక సైదులు మూడుముంతల ఉదయ్, మూడముంతల అనిల్,తోటకూర వీరబాబు, ఎస్.కె ఖాసీం మోదుగు శ్రీహరి మోదుగు వెంకటి, కాకాటి ఏసు, కారుమంచి ప్రభాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఉసిరి చెట్టు క్రింద దీపారాధన ..



### వనభోజనాలు విశిష్టత

ఖమ్మం/తల్లాడ నవంబర్ 23 (అక్షరంన్యూస్,)

కార్తీకమాసం వచ్చిందంటే చాలు వనభోజనాల కోసం ఉసిరిచెట్టు ఎక్కడవుందా అని జనులు అన్వేషిస్తుంటారు. ఈ మాసంలో ఎంతో పవిత్రమైనదిగా పూజించే ఉసిరి చెట్టు కింద ఒక్క పూటైన భోజనం చేయాలన్నదిహైందవ సంప్రదాయం. అందుబాటులోచెట్టు లేకపోతే దాని కొమ్మయినావెంటతీసుకువెళ్ళికార్తీకమాసం వచ్చిందంటే చాలు వనభోజనాల కోసం ఉసిరిచెట్టు ఎక్కడవుందా అని జనులు అన్వేషిస్తుంటారు. ఈ మాసంలో ఎంతో పవిత్రమైనదిగా పూజించే ఉసిరి చెట్టు కింద ఒక్క పూటైన భోజనం చేయాలన్నది హైందవ సంప్రదాయం. అందుబాటులో చెట్టు లేకపోతే దాని కొమ్మయినా వెంట తీసుకువెళ్ళి మరీ భోజనం చేస్తుంటారు. ఎందుకంటే కార్తీకమాసంలో శ్రీ మహావిష్ణువు, లక్ష్మీ దేవి ఇద్దరూ కొలువై ఉంటారన్నది విష్ణుపురాణ కథనం. ఉసిరిని భూమాతగాను కొలుస్తారు. దేవదానవ సంగ్రామంలో కొన్ని అమృత బిందువులు పొరపాటున భూమ్మీద పడటంతో పుట్టిందే ఉసిరి అన్నది ఓ కథనం. ఏది సకల మానవాళిని రక్షిస్తుందనీ విశ్వసిస్తారు. వృద్ధాప్యాన్ని దరిచేరనివ్వని ఔషధ మొక్కలలో ఉసిరికి ఉసిరే సాటి అని చెపుతుంది చరకసంహిత. అందుకేప్రతి వ్యక్తీ తన జీవితకాలంలో ఐదు ఉసిరి చెట్లునాటాలనిచెబుతుంటారు.సూత మహర్షి మునులందరితో కూడి నైమిశారణ్యంలో కార్తీక పౌర్ణమి నాడు ఉసిరి చెట్టు క్రింద వనభోజనాలను చేసినట్లు కార్తీక పురాణంలో వర్ణించబడినది. ఉసిరి చెట్టు అనేక ఔషధ గుణాలను కల్గిన వృక్షం మరియు దామోదరునికి (శ్రీహరికి) అత్యంత ప్రీతిపాత్రమైన వృక్షం అందుకే వనభోజనాలకు ఉసిరి చెట్టు నీడ శ్రేష్టం వనభోజనాల ప్రారంభానికి ముందు, ఉసిరి చెట్టు మొదట్లో విష్ణుమూర్తి పటాన్ని లేదా విగ్రహాన్ని ఉంచిపూజించి ఆ తరువాత ఆనందంగా పెద్దలుపిల్లలు బంధువులుమిత్రులతోకలసి వనభోజనాలు చేస్తారు

శ్రీకృష్ణ భగవానుడు తన సోదరుడు బలరాముడి తోను మరియు తోటి గోప బాలకులతో కలసి ఉసిరి మొదలైన మహా వృక్షాల నీడన యమునా నదీ తీరాన, బృందావనంలో అత్యంత ఆనందంగా వనభోజనాలను చేసాడని భాగవతంలో వర్ణించబడినది. ఉసిరిచెట్టు క్రింద శ్రీమహావిష్ణువును ఉసిరికాయలతో దీపారాధన చేసేవారిని చూడటానికి యమునికి కూడ శక్తి చాలదట. ఉసిరి చెట్లు ఉన్నతోటలో వనభోజనాలు చేస్తే ఎలాంటి మహాపాతకాలుసైతంతొలగిపోయి.ధాత్రి అంటే ఉసిరిక. ఉసిరిక లక్ష్మీదేవికి ఆవాసమై ఎంతో ఇష్టమైనది. కార్తీకమాసంలో ఈ ఉసిరిక వృక్షం కింది భోజనం చేయడం ఎంతో అదృష్టాన్నిస్తుంది. ఉసిరి వృక్షం మొదట్లో ధాత్రీదేవిని చెప్పారు దామోదర స్వామిని పూజించి మధుర పదార్థాలను నివేదించాలిబంధుమిత్రులతో కలిసి ఉసిరిక చెట్టు ఉన్న వనంలో భోజనాలు చేయడం వనభోజనాలుగా ప్రసిద్ధి. ఉసిరి చెట్టుమీద ఈ కార్తీక మాసంలో నారాయణుడుంటాడనీ అందుకనే ఆ చెట్టుని ధాత్రీ నారాయణుడుగా భావించిపూజ చెయ్యాలనీ చెప్పారుశాస్త్రాల్లోచెప్పారు.ఉసిరి చెట్టుకి ఎనిమిది వైపులా దీపాలు పెట్టి ఎనిమిది ప్రదక్షిణలు చెయ్యాలని, ఈ ఉసిరి పత్రితో విష్ణువుకి పూజ చెయ్యాలని పెద్దలు అంటుంటారు.ఈ కాలంలోనే ఉసిరి కాయలు బాగా వస్తాయి. ఉసిరి మన ఆరోగ్యానికి సంజీవినిలాంటిది. రోజూ ఉసిరి ఏదో ఒక రూపంలో మనం తినాలి. ఇందులో షడ్రుచులలోని చేదు తప్ప మిగతా ఐదు రుచులు వున్నాయి. ఇది మన జీర్ణశక్తిని కాపాడుతుంది. మన శరీర ఉష్ణోగ్రత తగ్గిస్తుంది. శరీరంలో సమతుల్యం తీసుకువస్తుంది. ఈ చెట్టుగాలి కూడా చాలా మంచిది. అందుకే ఈ నెలలో ఈ చెట్టు దగ్గర దీపాలుపూజలుప్రదక్షిణలు వన భోజనాలు అంటూ ఎక్కువసేపు ఈ చెట్టుదగ్గర గడపాలని చెప్పారు.

# ఇంకా ఎంతకాలం కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం..

**కార్మికులు ఈ ప్రశ్నకు సమాధానం చెప్పాలి.. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ టి జ్యోతి పిలుపు!**




సిపిఎం పెద్దపల్లి జిల్లా మూడో మహాసభల సందర్భంగా శనివారం సాయంత్రం గేట్ నెంబరు రెండు నుండి అన్నపూర్ణ కాలనీ, మేడిపల్లి సెంటర్కు భారీ ప్రజా ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో బహిరంగ సభ నిర్వహించారు. ఈ బహిరంగ సభలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ టి జ్యోతి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వారు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, రాజ్యాంగానికి ప్రమాదం చేకూరుస్తూ ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ అనేకమంది మేధావులు కమ్యూనిస్టు నాయకులను విలేకరులను యూఏపిఏ వంటి నిరంకుశ చట్టాలను అమలు చేసి జైల్లో నిర్బంధిస్తున్నారు. మోడీ ప్రభుత్వ హయాంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుంది. గత ఏడాదిగా మణిపూర్లో మహిళలు, ఊచకోత, జాతుల మధ్య మరణ హోమం గురవుతున్నా పట్టించుకోని నరేంద్ర మోడీ బేటి బచావో నినాదం ఇస్తున్నారు. నిత్యవసర సరుకుల ధరలు పెంచి మధ్యతరగతి పేద ప్రజానీకాన్ని నడ్డి విరుస్తున్నది. ఒకే దేశం ఒకే ఎన్నిక పేరుతో జమిలీ ఎన్నికల నువ్వు నిర్వహించడం ప్రజాస్వామ్యానికి రాజ్యాంగానికి ప్రమాదం చేకూర్చి నిరంకుశాత్వాన్ని ఈ దేశంలో రుద్దాలని ప్రయత్నిస్తున్నది.విభిన్న జాతులు, మతాలు ప్రాంతాలు ఉన్న ఈ దేశంలో భిన్నత్వం లో ఏకత్వాన్ని పాటించాలని తప్ప ఏకపక్షంగా రుద్దితే సిపిఎం పార్టీ ఊరుకోదు అని హెచ్చరిస్తుంది. కార్మికులను బలిపశువును చేస్తున్న నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి, కార్మిక హక్కులు లేకుండా కనీస వేతనాలు కూడా అమలు కాకుండా ప్రయత్నం చేస్తుంది, దాన్ని తీవ్రంగా సిపిఎం పార్టీ వ్యతిరేకిస్తుంది. మతం పేరుతో మైనార్టీల పైన దాడులు చేస్తూ ప్రజలను విభజించి తన పదవిని కాపాడుకుంటుంది.

తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీ ల పేరుతో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పై ఉన్న వ్యతిరేకతను సొమ్ము తీసుకొని అధికారంలోకి వచ్చింది. అని కానీ ఆరు గ్యారెంటీలలో ఉచిత బస్సు ప్రయాణం తప్ప మిగతా ఏ గ్యారెంటీలు ఎవరికి అందుతున్నాయో తెలియని పరిస్థితి. 200 యూనిట్ల విద్యుత్ ఫ్రీ ఎందరికి వస్తుందో తెలువది 500 కే గ్యాస్ సిలిండర్ అనేది నామమాత్రంగా ప్రజలకు చేరుతా ఉన్నది రైతుబంధు అమలుకే నోచుకోలేదు. రైతులకు రుణమాఫీని ఎవరికి అందుకుందో తెలియని పరిస్థితి. ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని పేద ప్రజలకు అండగా సిపిఎం పార్టీ పోరాటాలు చేస్తుందని వారు పిలుపునిచ్చారు మన పెద్దపల్లి జిల్లాలో పేద ప్రజలు ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకున్న వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలి. 10 లక్షల రూపాయలు ఇల నిర్మాణానికి ఇవ్వాలని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలలో పై సమస్యల పైన పోరాటాలకి సిద్ధం చేయడానికి ప్రణాళికలను చర్చించడం జరుగుతుందని అనేక తీర్మానాలు చేస్తామని వారు తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ భూపాల్ గారు మరియు ఆశన్న తోపాటు సిపిఎం పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ వై యాకయ్య సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఏ ముత్యంరావు ప్రసంగించారు. బహిరంగ సభకి కామ్రేడ్ ఎం రామాచారి అధ్యక్షత వహించారు. దానికి ముందు ఆహ్వాన సంఘం అధ్యక్షులు కామ్రేడ్ నాంసాని శంకర్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి జ్యోతి రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ మరియు ఆశన్న సిపిఎం పార్టీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి వై యాకయ్య, సిపిఎం జిల్లా నాయకులు ఏ ముత్యంరావు ఈ మహేశ్వరి, వేల్పుల కుమారస్వామి, డి కొమరయ్య, ఎస్ రవీందర్, ఎన్ బిక్షపతి, ఆల్ ఇండియా లాయర్ సీనియర్ నాయకురాలు కామ్రేడ్ శైలజ, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టి రాజారెడ్డి, గణేష్, గిట్ల లక్ష్మారెడ్డి, పి నాగలక్ష్మి, కాదాసి మల్లేష్, తుంగపిండి మల్లేష్, అశోక్, ఎం సారయ్య, సిపిఎం పార్టీ మంచిర్యాల జిల్లా కార్యదర్శి సంఖ్య రవి గారాలను వేదికమై పైకి ఆహ్వానించారు. ఇంకా సిపిఎం నాయకులు డి రాఘవరెడ్డి టి రవీందర్ ఎండి యాకు నెరవేట్ల నరసయ్య వడ్లకొండ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును ఆకస్మికంగా తనిఖీ ...

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి.బి.కళావతి భాయ్ .

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 23 (అక్షరంన్యూస్)

తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి.కళావతి భాయ్ గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా వైద్యాధికారిణి ల్యాబ్ స్టోర్ మరియు ఇంజక్షన్ గదిని తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్ లను అదేవిధంగా క్లినికల్ రిజిస్టర్ లను పరిశీలించారు .



సిబ్బంది అందరూ సకాలంలో విధులకు హాజరై ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ ఎప్పటికప్పుడు తమ యొక్క రిజిస్టర్లను పూర్తిచేసుకుని, రిపోర్టులను జిల్లా అధికారులకు పంపాలని డాక్టర్ రత్న మనోహర్ కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సీతారాం మరియు జిల్లా వ్యాధి నిరోధక టీకాధికారి డాక్టర్ బి చంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609